www.vishvambhara.com

V3 NEWS

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

ఆదివారం
12-01-2025

సంపుటి : 01 | సంచిక : 251 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




డా॥ కాచం సత్యనారాయణ
CMD

## కాంగ్రెస్ డీఎన్ఏలోనే విద్వేషం

**రాజకీయంగా ఎదుర్కోలేక దాడులు**

- రాహుల్ గాంధీ వల్లించే మొహబ్బత్ కి దుకాన్ బూటకం
- కాంగ్రెస్ ది విద్వేషం, హింసను ప్రేరేపించే దుకాణం
- వారి విష సంస్కృతికి ఇదొక నిదర్శనం
- కాంగ్రెస్ గూండాలను తక్షణమే అరెస్టు చేయాలి
- భౌతిక దాడులతో గులాబీ సైనికులను భయపెట్టలేరు
- యాదాద్రి - భువనగిరి బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై దాడిని ఖండించిన ఎమ్మెల్సీ కవిత



**విశ్వంభర, హైదరాబాద్:** యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఖండిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏ లోనే ద్వేషం, హింస, విధ్వంసం ఉందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ప్రోద్బలంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారని విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ నాయకులు ఇలాంటి హింసాత్మక చర్యలకు పాల్పడడం దుర్మార్గమని స్పష్టం చేశారు. భౌతిక దాడులతో గులాబీ సైనికులను

మిగతా2లో...

## టెట్ పరీక్షలో గందరగోళం

- సర్వర్ డౌన్ కారణంగా నిలిచిపోయిన 150 మంది అభ్యర్థుల పరీక్ష
- పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థుల ఆందోళన
- స్పందించిన విద్యాశాఖ అధికారులు..
- సాంకేతిక సమస్యను పరిష్కరించడంతో కొనసాగిన పరీక్ష



2



## కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదు

**బీరు ధరను 33.1 శాతం పెంచాలని యూబీఎల్ ఒత్తిడిపై ఘాటుగా స్పందించిన సీఎం రేవంత్**

- ఇతర రాష్ట్రాల్లో బీర్ల ధరలను పరిశీలించాలని అధికారులకు సూచన
- విశ్రాంత జడ్జి కమిటీ నివేదిక మేరకు మాత్రమే ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాలి
- మద్యం సరఫరా కంపెనీల ఎంపికలో పారదర్శకత పాటించాలి
- కొత్త కంపెనీలను రాష్ట్రంలోకి అనుమతించే విషయంలో నిబంధనలు పాటించాలి
- దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ ఇవ్వాలి
- నెల రోజుల సమయం ఇచ్చి బ్రాండ్ల పేరుతో దరఖాస్తులు తీసుకోవాలి
- సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

**విశ్వంభర, హైదరాబాద్:**

మద్యం సరఫరా కంపెనీల ఎంపికలో పారదర్శక విధానం పాటించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎక్సైజ్ శాఖపై నిర్వహించిన సమీక్షలో అధికారులకు సీఎం కీలక సూచనలు చేశారు. కొత్త బ్రాండ్ల సరఫరాకు సులభతర వాణిజ్య విధానం అనుసరించాలన్నారు. కొత్త కంపెనీలను రాష్ట్రంలోకి అనుమతించే విషయంలో నిబంధనలు పాటించాలన్నారు. కొత్త కంపెనీల నుంచి దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ ఇవ్వాలని, నెల రోజుల సమయం ఇచ్చి బ్రాండ్ల పేరుతో దరఖాస్తులు తీసుకోవాలన్నారు. బీరు ధరను 33.1 శాతం పెంచాలని యూబీఎల్ ఒత్తిడి చేసిందని

మిగతా2లో...



ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి

## శంకుస్థాపన

**ఆ దిశగా చర్యలు చేపట్టండి**

- భవిష్యత్ అవసరాలకనుగుణంగా డిజైన్లు ఉండాలి
- అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2

ఆ టన్నెల్ ప్రారంభం కోసం

## ఆసక్తిగా ఎదురుచూస్తున్నా


- అందుబాటులోకి వస్తే కలిగే ప్రయోజనాలను చక్కగా వివరించారు
- టన్నెల్ సంబంధిత ఫొటోలు, వీడియోలు ఎంతో బాగున్నాయి
- ప్రధాని మోదీ కితాబు



2

## మోడీజీ.. రూపాయి పతనంపై మీ సమాధానమేంటి?

- పతనంలో రూపాయి రికార్డులు సృష్టిస్తోంది
- రోజు రోజుకూ దాని విలువ పడిపోతోంది
- దేశ ప్రజలకు మీరే సమాధానం చెప్పాలి
- ప్రియాంక గాంధీ



2


## రూ.6,700 కోట్లు పెండింగ్ బిల్లులు విడుదల

- బకాయిలు చెల్లించేందుకు సీఎం చంద్రబాబు ఆమోదం
- ఆర్థిక శాఖపై జరిగిన సమీక్షలో సీఎం ఈ నిర్ణయం
- సంక్రాంతి కానుకగా బకాయిలు చెల్లిస్తున్నాం
- వివిధ వర్గాలకు చెల్లించాల్సిన రూ.6,700 కోట్లు విడుదలకు సీఎం చంద్రబాబు ఆమోదం
- మీడియాతో మంత్రి పయ్యావుల కేశవ్

**విశ్వంభర, అమరావతి:** సంక్రాంతి కానుకగా పెండింగ్ బిల్లులు, బకాయిలు చెల్లించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ మేరకు ఆర్థిక శాఖపై జరిగిన సమీక్షలో సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆర్థిక శాఖ స్థితిగతులు, పెండింగ్ బిల్లుల విడుదలపై ఆర్థిక శాఖ అధికారులతో సీఎం చర్చించారు. విద్యార్థులు, ఉద్యోగులు, పోలీసు శాఖకు

మిగతా2లో...





2

కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో పడి..

## ఐదుగురు యువకులు మృతి

- ఈతకు వెళ్లిన ఏడుగురు యువకులు
- ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోగా.. ఇద్దరు సురక్షితం

## బంగ్లా సరిహద్దులో స్మగ్లింగ్‌యత్నం

- 15-20 మంది సాయుధులు భారత్‌లోకి చొరబడే ప్రయత్నం
- భగ్నం చేసిన బీఎస్ఎఫ్ జవాన్లు
- అవుట్‌పోస్టుల్లో భద్రత మరింత కట్టుదిట్టం చేసిన బీఎస్ఎఫ్



**మాల్దా:** బంగ్లాదేశ్‌కు చెందిన సాయుధ మూకల స్మగ్లింగ్ యత్నాలను భారత్ సైన్యం భగ్నం చేసింది. శనివారం తెల్లవారు జామున 2.10 సమయంలో దాదాపు 15-20 మంది సాయుధులు భారత్‌లోకి చొరబడే ప్రయత్నం చేశారు. పసిగట్టిన సరిహద్దు భద్రతా సిబ్బంది వారిని పలుమార్లు హెచ్చరించినా వినిపించుకోకుండా

మిగతా2లో...


మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి





### నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫామ్ ధర ₹ 104 | రిటైల్ ₹ 126 |
| స్కిన్ ₹ 183 | స్కిన్ లెస్ ₹ 208 |

### అంతేగా!





## 'గేమ్ ఛేంజర్' టికెట్ ధరల పెంపు ఉత్తర్వులు ఉపసంహరణ

- ఇక నుంచి తెల్లవారుజామున స్పెషల్ షోలకు అనుమతి లేదు
- స్పష్టం చేసిన తెలంగాణ ప్రభుత్వం
- ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఈనిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వులు జారీ

2



## వీడు సామాన్యుడు కాదు..

- బతుకు దెరువు కోసం వచ్చి కోట్లకు అధిపతి..
- క్రిమినల్ వెబ్ సిరీస్ తరహాలో సాగిన దందా..!

**విశ్వంభర, సంగారెడ్డి:** బ్రతుకుతెరువు కోసం ఇతర రాష్ట్రం నుంచి వలస వచ్చిన ఒక సాధారణ ఎలక్ట్రిషన్ నాలుగు సంవత్సరాలలో కోట్లకి అధిపతి అయ్యాడు. యూట్యూబ్ పుణ్యమా అని ఏకంగా ఒక కంపెనీని ప్రారంభించి తన సామ్రాజ్యాన్ని విస్తరించాడు.అతడు వీడియోలు

మిగతా2లో...

## నిషేధిత అల్ప్రాజోలం డ్రగ్ తయారీ ముఠా అరెస్టు

రూ. 60 కోట్ల విలువ గల ఆల్ప్రాజోలం, ఆల్ప్రాజోలేతర ఆస్తులు గుర్తింపు

పోలీసుల అదుపులో నిందితులు

జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



2

## ఆ టన్నెల్ ప్రారంభం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా

**ఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో 'జడ్ మోడ్' టన్నెల్ నిర్మాణం పూర్తయింది. దీని ప్రయోజనాలను వివరిస్తూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పెట్టిన పోస్టుపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. టన్నెల్ నిర్మాణంపై హర్షం వ్యక్తం చేసిన ప్రధాని.. ప్రారంభోత్సవానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ''టన్నెల్ ప్రారంభోత్సవానికి సోన్‌మార్గ్ వచ్చేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. టన్నెల్ అందుబాటులోకి వస్తే పర్యాటకం, స్థానిక ఆర్థిక రంగాలకు కలిగే ప్రయోజనాలను చక్కగా వివరించారు. టన్నెల్ సంబంధిత ఫొటోలు, వీడియోలు ఎంతో బాగున్నాయి'' అంటూ ప్రధాని కితాబిచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో దాదాపు రూ.2,700 కోట్లతో 'జడ్ మోడ్' టన్నెల్ ప్రాజెక్టును చేపట్టారు. కొండచరియలు, మంచు కారణంగా రాకపోకలకు సమస్యగా మారడంతో.. 12 కిలోమీటర్ల రహదారిని సొరంగ మార్గంలో నిర్మించారు. ఇది సముద్రమట్టానికి 8,650 అడుగుల ఎత్తులో ఉంది. శ్రీనగర్- సోన్‌మార్గ్‌ల మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. ఈ టన్నెల్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సీఎం ఒమర్ అబ్దుల్లా 'ఎక్స్' (ట్విటర్)లో షేర్ చేశారు. ''సోన్‌మార్గ్ టన్నెల్ పర్యటకులకు ఆహ్లాదాన్ని ఇస్తుంది. అంతేకాకుండా శ్రీనగర్ నుంచి కార్గిల్/ లేహ్‌కు మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది'' అంటూ ఈ ప్రాజెక్టు ప్రయోజనాలను వివరించారు. జనవరి 13న ఈ టన్నెల్ ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీ విచ్చేయనున్నారు.

## మోడీజీ.. రూపాయి పతనంపై మీ సమాధానమేంటి?

**డిల్లీ:** అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ భారీగా తగ్గిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనిపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలన్నారు. శుక్రవారం రూపాయి విలువ ఒక్కసారిగా 16 పైసలు క్షీణించి చరిత్రలోనే తొలిసారిగా 86.04కి చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. ''చరిత్రలోనే తొలిసారిగా రూపాయి మారకం విలువ కనిష్ఠ స్థాయికి చేరుకుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో డాలరుతో రూపాయి మారకం విలువ 58-59 గా ఉండేది. అప్పట్లో నరేంద్ర మోదీ రూపాయి విలువను ప్రభుత్వ ప్రతిష్ఠతో ముడిపెట్టేవారు. డబ్బు విలువ ఏ దేశంలోనూ ఇంతగా పడిపోదని, అంతా తనకే తెలుసని చెప్పేవారు. మరి ఇప్పుడేమైంది. ఆయనే ప్రధానిగా ఉన్నారు. పతనంలో రూపాయి రికార్డులు సృష్టిస్తోంది. రోజు రోజుకూ దాని విలువ పడిపోతోంది. అందువల్ల దేశ ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలి'' అని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

## టెట్ పరీక్షలో గందరగోళం..

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో నిర్వహిస్తోన్న టెట్ పరీక్షలో గందరగోళం నెలకొంది. శంషాబాద్‌లోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన టెట్ పరీక్షా కేంద్రంలో గందరగోళం చోటు చేసుకుంది. రెండో సెషన్‌లో మధ్యాహ్నం 2గంటలకు మొత్తం 750 మంది పరీక్ష రాయాల్సి ఉండగా.. 467 మంది హాజరయ్యారు. సర్వర్ డౌన్ కారణంగా 150 మంది అభ్యర్థులకు టెట్ పరీక్ష నిలిచిపోయింది. దీంతో పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థుల కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అభ్యర్థులకు మద్దతుగా వారి కుటుంబ సభ్యులు శంషాబాద్- షాబాద్ రహదారిపై బైఠాయించారు. స్పందించిన విద్యాశాఖ అధికారులు సాంకేతిక సమస్యను పరిష్కరించి.. 150 మంది విద్యార్థులకు తిరిగి పరీక్ష కొనసాగించారు.


## 'గేమ్ ఛేంజర్' టికెట్ ధరల పెంపు ఉత్తర్వులు ఉపసంహరణ

**విశ్వంభర, హైదరాబాద్:** 'గేమ్ ఛేంజర్' టికెట్ ధరల పెంపు ఉత్తర్వులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంది. టికెట్ ధరల పెంపు విషయంలో ఈ సినిమాకు ఇచ్చిన వెసులుబాటును ఉపసంహరించుకుంటున్నట్టు ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు 'గేమ్ ఛేంజర్' టికెట్ ధరలు, అదనపు షోలకు ఇచ్చిన అనుమతిని ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. తెలంగాణలో ఇక నుంచి తెల్లవారుజామున స్పెషల్ షోలకు అనుమతి లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా సినిమాల స్పెషల్ షోలకు అనుమతి ఇవ్వబోమని ఉత్తర్వుల్లో పేర్కొంది. రామ్ చరణ్ హీరోగా దర్శకుడు శంకర్ తెరకెక్కించిన చిత్రం 'గేమ్ ఛేంజర్'. చిత్ర బృందం విజ్ఞప్తి మేరకు సినిమా టికెట్ ధరల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సినిమా విడుదల రోజు (శుక్రవారం) ఉదయం 4 గంటల నుంచి 6 షోలకు పర్మిషన్ ఇచ్చింది. రిలీజ్ రోజు సింగిల్ స్క్రీన్స్‌లో అదనంగా రూ.100, మల్టీప్లెక్సుల్లో రూ.150 పెంచుకునేందుకు, జనవరి 11 నుంచి 19 వరకు 5 షోలకు సింగిల్ స్క్రీన్స్‌లో రూ.50, మల్టీప్లెక్సుల్లో రూ.100 పెంచుకునేందుకు వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఈ ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుంది.

## కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో పడి..

### ఐదుగురు యువకులు మృతి

**విశ్వంభర, సిద్దిపేట:** సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మర్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. నగరానికి చెందిన ఏడుగురు యువకులు శనివారం కొండపోచమ్మ సాగర్‌కు ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. మృతులు హైదరాబాద్‌కు చెందిన ధనుష్ (20), లోహిత్ (17), దినేశ్వర్ (17), జతిన్ (17), శ్రీనివాస్ (17)గా గుర్తించారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



# నిషేధిత అల్ఫాజోలం డ్రగ్ తయారీ ముఠా అరెస్టు

**విశ్వంభర, సంగారెడ్డి:** భారీ ఎత్తున అల్ఫాజోలం డ్రగ్ తయారీ చేస్తున్న ముఠాను అరెస్టు చేసి పలువురిని రిమాండ్‌కు తరలించినట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. శనివారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నిందితుల నుండి లభించిన డ్రగ్స్, కూడబెట్టిన ఆస్తుల విలువ సుమారు రూ.60 కోట్లు ఉంటుందని చెప్పారు. ఎస్పీ మాట్లాడుతూ..గత నెల డిసెంబర్ 31న గుమ్మడిదల పోలీసు స్టేషన్ లో నమోదైన కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుని కోసం దర్యాప్తు ప్రారంభించిన గుమ్మడిదల, సీసీయస్ పోలీసుల పరిశోధనలో పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామానికి చెందిన సుధీర్ గౌడ్ అనే వ్యక్తి ప్రధాన నేరస్తునిగా గుర్తించినట్లు తెలిపారు. శుక్రవారం నాడు సుధీర్ గౌడ్ తన ఫోర్డ్ కారులో ముత్తంగి నుండి మెదక్ వెళ్తున్నట్లుగా గుర్తించి, అతని వాహనాన్ని మంబాపూర్ గేటు వద్ద పట్టుకుని విచారించగా సుధీర్ గౌడ్ పై కేసులో తన నేరాన్ని అంగీకరించి, ప్రస్తుతం కూడా అల్ఫాజోలంను అమ్మడానికి మెదక్ వెళుతున్నట్లు చెప్పినట్లు తెలిపారు. మెదక్ పట్టణం పిట్లంబేస్‌కు చెందిన సుధీర్‌గౌడ్ బతుకుదెరువు కోసం ముత్తంగి గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నాడని, డబ్బు మీద అత్యాశతో సుధీర్‌గౌడ్ భార్య శ్రీవాణి, తమ్ముడు ప్రభుగౌడ్‌లు కమీషన్‌కు కల్లులో కలిపే నిషేధిత అల్ఫాజోలం మత్తు మందును అమ్మడానికి 2017లో కానుకుంట గ్రామానికి చెందిన విశాల్‌గౌడ్ అనే వ్యక్తితో పరిచయం పెంచుకున్నట్లు తెలిపారు. అతని నుండి అల్ప్రాజోలం తీసుకొని అమ్మేవారు. 2020 లో గుమ్మడిదలకు చెందిన సాయిగౌడ్ అనే వ్యక్తిని పరిచయం




చేసుకుని అతని నుండి అల్ప్రాజోలం కొని అమ్మేవాళ్ళని తెలిపారు. ఆ తరువాత విశాల్ గౌడ్ ముత్తంగికి చెందిన బీశ్వేశ్వర్ సింగ్ ను పరిచయం చేయగా, అప్పటి నుండి వీరందరూ కలిసి ఈ నిషేదిత అల్ప్రాజోలం వ్యాపారం చేస్తూ.. కమిషన్ ద్వారా వచ్చే డబ్బులు సరిపోక, అట్టి వ్యాపారంలో అధిక లాభాలను చూసి, సొంతంగా వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని బీశ్వేశ్వర్ సింగ్ కు అల్ప్రాజోలంను తయారు చేసే పద్ధతి తెలుసని సొంతంగా అల్ప్రాజోలంను తయారు చేసి అధిక డబ్బులు సంపాదించవచ్చని 2023లో హైదరాబాద్ శివారులోని అబ్దుల్లాపూర్ మేట్ మండలం బాచారం గ్రామ శివారులోని సర్వే నెంబర్ 39 గల లక్ష్మణ్‌గౌడ్‌కు చెందిన సాయి ప్రియ కెమికల్స్ కంపెనీని కొనాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ముత్తంగికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన రాజేశ్వర్ శర్మను బీశ్వేశ్వర్ సింగ్ పరిచయం చేయగా ముగ్గురు కలసి 2023 మే నెలలో లక్ష్మణ్ గౌడ్ కంపనీని కొనుగోలు చేసి, ఆ కంపెనీలో నిషేదిత అల్ప్రాజోలంను తయారు చేసే మిషనరీని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. సుధీర్ గౌడ్ డ్రైవరు బోడ శశి కుమార్ సహాయంతో అల్ప్రాజోలం తయారీకి కావాల్సిన ముడి పదార్ధాలను కొనుగోలు చేసి, ఒక బ్యాచ్ -50 కిలోల చొప్పున, నెలకు 1-2 బ్యాచ్ ల అల్ప్రాజోలంను తయారు చేసి కేజి 4 లక్షల చొప్పున హైద్రాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలలో అమ్మి అధిక డబ్బును సంపాదించేవారని వివరించారు. ఈ ముఠాను చాకచక్యంగా పట్టుకొని వారి వద్ద సుమారు రూ.60 కోట్ల విలువైన ఆల్ఫాజోలం మత్తు మందుతో పాటు ఆల్ఫాజోలేతర ఆస్తులను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులైన గిర్మగౌని సుధీర్, బిశ్వేశ్వర్‌సింగ్, రాజేశ్వర్‌శర్మ, గిర్మగౌని శ్రీవాణి, బోడ శశికుమార్‌లను రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. వీరినుండి 740 గ్రాముల ఆల్ఫాజోలం, 3 కార్లు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోగా వీరివద్ద రూ.60 కోట్ల విలువ గల ఆస్తులు గుర్తించినట్లు తెలిపారు. గిర్మగౌని ప్రభుగౌడ్, వట్‌పల్లి సంగమేశ్వర్‌గౌడ్, విశాల్‌గౌడ్, సాయిగౌడ్, శ్రీకాంత్, మంగ శ్రీనివాస్‌గౌడ్, తొగిట రాజశేఖర్, సుధాకర్ అనే నిందితులు పరారీలో ఉన్నట్లు చెప్పారు. కలాలి అశోక్‌గౌడ్, లింగన్నగారి నారాయణమూర్తి గౌడ్, డాలరి సాయిలును జుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

**మత్తుకు బానిస కావొద్దు: జిల్లా ఎస్పీ రూపేష్**

ఆల్ప్రాజోలం కలిపిన కల్లు స్లో పాయిజన్ వంటిదని, అనేక మంది యువకులు, విద్యార్థులు డ్రగ్స్, గంజాయిలాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడి, వివిధ రకాల నేరాలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. ఈ డ్రగ్ మహమ్మారి మత్తులో అనేక మంది విద్యార్థులు తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, వారిని నమ్మిన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాపోయారు. యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడవద్దని కోరారు. ఏదైనా అనుమానిత, రహస్య కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లైతే వెంటనే జిల్లా పోలీసులకు ఎస్-నాబ్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు డీయస్పి రవీందర్ రెడ్డి, సిసియస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, జిన్నారం ఇన్స్పెక్టర్ నయీముద్దీన్, గుమ్మడిదల ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి, సిసియస్ ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# వీడు సామాన్యుడు కాదు

మొదటిపేజీ తరువాయి

చేసి.. వ్యూవర్‌షిప్‌తో కోటీశ్వరుడయ్యాడనుకునేరు. అలా అనుకుంటారంటే మీరు పప్పులో కాలేసినట్టే! అసలు ఏం జరిగింది.. అతడు ఆ డబ్బు ఎలా సంపాదించాడు.. ఎలాంటి కంపెనీని ప్రారంభించాడు.. క్రిమినల్ వెబ్ సిరీస్ తరహాలో సాగిన దందాని ఒక్కసారి చూద్దాం.. సంగారెడ్డి జిల్లాలో పారిశ్రామిక వాడగా పేరుపొందిన ముత్తంగి గ్రామంలో ఉంటున్న సుధీర్ గౌడ్ అనే వ్యక్తి ప్రధాన నేరస్తుడిగా గుర్తించారు పోలీసులు. మెదక్ ప్రాంతానికి చెందిన సుధీర్ గౌడ్ జీవనోపాధి కోసం బీరంగూడలో నివాసం ఉంటున్నాడు. డబ్బు సంపాదన మీద దురాశతో 2014 సుధీర్ గౌడ్ అతని భార్య శ్రీవాణి, అతని తమ్ముడు ప్రభు గౌడ్ ముగ్గురు కలిసి కొత్త వ్యాపారానికి తెరలేపారు.కల్లులో కలిపే నిషేదిత అల్ప్రాజోలం మత్తు మందును అమ్మే అనుభవంతో 2017 లో కానుకుంటకు చెందిన విశాల్ గౌడ్ అనే వ్యక్తిని పరిచయం చేసుకున్నారు. అతని నుండి అల్ప్రాజోలం తీసుకొని కల్లు దుకాణాలకు సరఫరా చేయడం మొదలుపెట్టారు. 2020లో గుమ్మడిదలకు చెందిన సాయి గౌడ్ అనే వ్యక్తిని పరిచయం చేసుకుని అతని నుండి అల్ప్రాజోలం కొని అమ్మేవాళ్లు సాగించారు.ఆ తరువాత విశాల్ గౌడ్ ముత్తంగికి చెందిన బీశ్వేశ్వర్ సింగ్ ను పరిచయం చేయగా, అప్పటి నుండి వీరందరూ కలిసి ఈ నిషేదిత అల్ప్రాజోలం వ్యాపారం చేస్తూ.. కమిషన్ ద్వారా వచ్చే డబ్బులు సరిపోగా,ఆ వ్యాపారంలో అధిక లాభాలను చూసి, సొంతంగా వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నారు. బీశ్వేశ్వర్ సింగ్ కు అల్ప్రాజోలంను తయారు చేసే పద్ధతి తెలుసని సొంతంగా అల్ప్రాజోలంను తయారు చేసి అధిక డబ్బులు సంపాదించవచ్చనే ఆలోచనతో.. 2023లో హైదరాబాద్ శివారులోని అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాచారం గ్రామ శివారులోని సర్వే నెంబర్ 39 గల లక్ష్మణ్ గౌడ్‌కు చెందిన సాయి ప్రియ కెమికల్స్ కంపెనీని కొనాలని నిర్ణయించుకున్నారు.దీని కోసం ముత్తంగికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన రాజేశ్వర్ శర్మను, బీశ్వేశ్వర్ సింగ్ పరిచయం చేయగా ముగ్గురు కలసి 2023 మే నెలలో లక్ష్మణ్ గౌడ్ కంపెనిని కొనుగోలు చేశారు. కంపెనీలో నిషేదిత అల్ప్రాజోలంను తయారు చేసే మిషనరిని ఏర్పాటు చేసుకొని, సుధీర్ డ్రైవర్ బోడ శశి కుమార్ సహాయంతో అల్ప్రాజోలం తయారికి కావాల్సిన ముడిపదార్ధాలను సరఫరా చేశారు. దీంతో మత్తు మందు ఉత్పత్తి ప్రారంభించారు. ఒక్కో బ్యాచ్ -50 కిలోల చొప్పున, నెలకు 1-2 బ్యాచ్ ల అల్ప్రాజోలంను తయారు చేసి కేజి 4 లక్షల రూపాయల చొప్పున హైద్రాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలలో అమ్మి సొమ్ము చేసుకున్నారు. లండన్ లో పీజీ చేసిన శశి కుమార్ అనే వ్యక్తి ఈ ఆల్ఫ్రజం తయారీకి సంబంధించిన సాంకేతిక సహాయాన్ని చేయడంతో వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిపోయింది.ఈ నేపథ్యంలోనే జనవరి 10వ తేదీ సాయంత్రం తయారు చేసిన అల్ప్రాజోలం మెదక్ వైపు అమ్మడానికి తీసుకుని వెళుతుండగా, పక్కా సమాచారంతో సుధీర్ గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేసి విచారణ జరపడంతో అసలు విషయం బయటకు వచ్చింది. దీంతో మొత్తం 8 మందిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. వీరిని పోలీసులు వారిదైన శైలిలో విచారణ చేయగా, విస్తుపోయే విషయాలు బయటకు వచ్చాయి. ఈ దందాతో వీరు మొత్తం 60 కోట్ల రూపాయల ఆస్తులు కూడా బెట్టినట్లు తేలింది. వీళ్ల దందా మొత్తం చూస్తే ఓ క్రిమినల్ వెబ్ సిరీస్ తరహాలో సాగింది. ప్రధాన నిందితుడు సుధీర్ గౌడ్ బిజినెస్ చేసే స్టైల్ వేరే లెవల్..! అతని పేరు కూడా ఎవరికి తెలియకుండా కోడ్ భాషలోనే బిజినెస్ చేశాడు. ఇక సంగారెడ్డి జిల్లాలోని పలుచోట్ల దాదాపు 60 కోట్ల రూపాయలతో భూములు, విల్లాలు ఇండ్లను కొనుగోలు చేసినట్టుగా పోలీసుల విచారణలో తేలింది. వాటిని సీజ్ చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## కాంగ్రెస్ డీఎన్ఏలోనే విద్వేషం

మొదటిపేజీ తరువాయి

భయపెట్టలేరని తేల్చిచెప్పారు. ఈ దాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. రాహుల్ గాంధీ వల్లించే మొహబ్బత్ కి దుకాన్ ఒక బూటకమని తేటతెల్లమైందని, అది విద్వేషం, హింసను ప్రేరేపించే దుకాణమని ధ్వజమెత్తారు. ఇలాంటి హింసా రాజకీయాలను తెలంగాణ తిరస్కరిస్తుందని, హింసకు, విధ్వంసకర చర్యలకు తెలంగాణలో తావు లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తన యువజన విభాగాన్ని గూండాల విభాగంగా తీర్చిదిద్దుతోందని మండిపడ్డారు. యాదాద్రి భువనగిరిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ జరిపిన దాడి వారి అసలు రంగును బట్టబయలు చేసిందని, కాంగ్రెస్ విష సంస్కృతికి ఇదొక నిదర్శనమని చెప్పారు. ఇలాంటి సిగ్గుమాలిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెబుతారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల జోలికి వస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. దీనిపై సీఎం ఘాటుగా స్పందించారు. కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదని తేల్చి చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో బీర్ల ధరలను పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారు. విశ్రాంత జడ్జి నేతృత్వంలోని కమిటీ నివేదిక మేరకు మాత్రమే ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ఏడాదిగా ఎక్సైజ్ శాఖకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామని.. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు క్రమంగా చెల్లించాలన్నారు.

# రూ.6,700 కోట్లు పెండింగ్ బిల్లులు విడుదల

మొదటిపేజీ తరువాయి

సంబంధించిన పెండింగ్ బిల్లులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. చిన్నస్థాయి పనులు చేసి పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఇవ్వడంపై సీఎం ప్రధానంగా చర్చించారు. సమీక్ష అనంతరం పలు పెండింగ్ బిల్లులు, బకాయిలు చెల్లించేందుకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. సమీక్ష అనంతరం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ.. సంక్రాంతి కానుకగా బకాయిలు చెల్లిస్తున్నామన్నారు. వివిధ వర్గాలకు చెల్లించాల్సిన రూ.6,700 కోట్లు విడుదలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. విద్యార్థులు, పోలీసు శాఖ, ప్రభుత్వ ఉద్యోగులు, చిన్న కాంట్రాక్టర్లు, వివిధ వర్గాలకు సంబంధించిన బిల్లులను చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో కేవలం ఉద్యోగులకే రూ.1,300 కోట్లు ఇస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకెళ్తున్నామని ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్ అన్నారు.



**వివిధ శాఖలకు నిధుల విడుదల ఇలా..**

- ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలు - రూ. 519 కోట్లు
- పోలీసుల సరెండర్ లీవ్స్ బకాయిలు - రూ.214 కోట్లు
- సీపీఎస్ బకాయిలు - రూ.300 కోట్లు
- టీడీఎస్ పెండింగ్ బిల్లులు - రూ.265 కోట్లు
- విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు - రూ.788 కోట్లు
- చిన్న కాంట్రాక్టర్లకు - రూ.586 కోట్లు. రూ.10 లక్షల లోపు బిల్లులున్న 26 వేల మంది కాంట్రాక్టర్లకు చేకూరనున్న లబ్ధి.
- అమరావతి కౌలు రైతులకు - రూ.241 కోట్లు
- 6 వేల మంది చిన్న వ్యాపారులకు - రూ.100 కోట్లు
- ఎన్టీఆర్ వైద్యసేవకు - రూ.500 కోట్లు
- విద్యుత్ శాఖకు - రూ.500కోట్లు

## ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన



**విశ్వంభర, హైదరాబాద్ :** ఈనెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు సీఎం. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# బంగ్లా సరిహద్దులో స్మగ్లింగ్‌యత్నం

మొదటిపేజీ తరువాయి

సరిహద్దు వైపు దూసుకొచ్చారు. జవాన్ల కళ్లు బైర్లు కమ్మేలా అత్యంత శక్తివంతమైన కాంతిని ప్రసరించే హై బీమ్ ఫ్లాష్‌లైట్లను వినియోగించారు. అంతలోనే జవాన్లపై మారణాయుధాలతో దాడికి దిగారు. తొలుత వారిని భయపెట్టేందుకు జవాన్లు రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. అయినా వెనక్కి తగ్గకపోవడంతో ఆత్మరక్షణ కోసం బీఎస్ఎఫ్ సిబ్బంది కూడా ప్రతిదాడి చేశారు. దీంతో వారంతా తోకముడుచుకొని తిరిగి బంగ్లాదేశ్‌వైపు పారిపోయారు. అనంతరం ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా.. 572 సీసాల ఔషధాలు,హైబీమ్ ఫ్లాష్‌లైట్లు, ఆయుధాలు లభ్యమయ్యాయి. ఈ మేరకు బీఎస్ఎఫ్ ఉన్నతాధికారులు ప్రకటన విడుదల చేశారు. మరోవైపు ముర్షీదాబాద్, మాల్దా జిల్లాల పరిధిలోని బంగ్లాదేశ్ సరిహద్దు గుండా అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించేందుకు బంగ్లాదేశీయులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ సిబ్బంది భగ్నం చేశారు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ప్రవేశించేందుకు అవకాశమున్నందున నందన్‌పుర్, ఫార్జిపరా, హరినాథ్‌పుర్, చురియంత్‌పుర్ అవుట్‌పోస్టుల్లో భద్రతను బీఎస్ఎఫ్ మరింత కట్టుదిట్టం చేసింది.



# వడ్డెర్ల ఐకాన్ వడ్డే ఓబన్న 218వ జయంతి ఉత్సవాలు

స్వాతంత్ర సమరయోధుడు గెరిల్లా యుద్ధ వీరుడు వడ్డెర్ల ఐకాన్ వడ్డెర్ల ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న 218వ జయంతి ఉత్సవాలు తేదీ 11 జనవరి 2025 న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ వడ్డే ఓబన్న జయంతి ఉత్సవ కమిటీ ఛైర్మన్ జేరిపేటి జైపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ జయంతి ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బి మహేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ పుటల్లో ఎక్కాలంటే త్యాగం చేయాలి. బ్రిటిష్ వారితో పోరాడిన వడ్డే ఓబన్న గొప్ప వీరుడని వారి త్యాగాలను మరవలేమని గుర్తు చేశారు. కులాల వారీగా వేరువేరుగా ఉన్న మనందరం ఒకటే అన్నారు. ఓబన్న జీవితాన్ని ఆధారంగా చేసుకుని వడ్డెర్లు హక్కుల కోసం పోరాడాలని, ప్రజలు సొత్తును ప్రజలే అనుభవించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కులాల వారీగా జనాభా కోసం సర్వే చేయించడం జరిగిందని గుర్తు చేశారు 50 శాతం రిజర్వేషన్ గురించి



పోరాడుతామని తెలియజేశారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ శ్రీ జి నిరంజన్ పాల్గొని మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు చెందిన వడ్డెర కులానికి చెందిన వడ్డే ఓబన్న దేశ స్వాతంత్ర కోసం పోరాడిన వీరు చాలా గొప్పదని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం కులగనన చేపట్టిందని వడ్డెర్లకు తగిన న్యాయం చేస్తుందని హామీ ఇవ్వడం జరిగింది. సభాధ్యక్షులు జెరిపేటి జైపాల్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న లాంటి పోరాట వీరుడు మా వడ్డెర కులంలో పుట్టడం వడ్డెర జాతికి గర్వకారణం అని అంటూ రాష్ట్రంలో 20 లక్షల జనాభా కలిగి ఉన్న వడ్డెర్లకు గతంలో ఉన్న జీఓ లు రాయితీలను కొనసాగించి వడ్డెర్లకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి నివేదన చేశారు. మరో ప్రత్యేక అతిథిగా వచ్చిన మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి పాల్గొని మాట్లాడుతూ బీసీలను ఎంబీసీలను గుర్తించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలియజేశారు. మాజీ పీసీసీ అధ్యక్షులు వి హనుమంతరావు పాల్గొని మాట్లాడుతూ వడ్డెర్ల ఐకాన్ ఓబన్న అని పొగిడారు. మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఓబుదెళ్ల కత్వాల్ వడ్డెర్ల ఆత్మ గౌరవ భవన సముదాయ ట్రస్ట్ ఛైర్మన్ జెరిపేటి సత్యనారాయణ రాజు పాల్గొని మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చెందిన వడ్డే ఓబన్న జీవితం వడ్డెర్లకు స్ఫూర్తిదాయకమని అన్నారు. వడ్డెర సంఘం తెలంగాణ గన్నుదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఎత్తిరి అంతయ్య పాల్గొని మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహించడం వడ్డెర్లకు సంతోషదాయకమని అని అన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల వెంకటేష్, జాతీయ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, అఖిలభారత వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల లక్ష్మణ్, వేముల తిరుమల దేవి, చెల్లంగుల కృష్ణయ్య, గుంజా శ్రీను, గుంజా రేణుక, ఎత్తిరి మారయ్య, శివరాత్రి ఐలమల్లు, పల్లపు సమ్మయ్య పాల్గొన్నారు.

# దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింది

- ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు
- పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ.. అరాచకాలకు చిరునామాగా మారింది
- బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని ఖండించిన కేటీఆర్



**విశ్వంభర, హైదరాబాద్:**

యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని ఆక్షేపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ.. అరాచకాలకు చిరునామాగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలతో పాటు వారి వెనకున్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.



# త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటిస్తాం

## మహేశ్ కుమార్ గౌడ్

**విశ్వంభర, హైదరాబాద్:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వెల్లడించారు. నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి పేరు చాలా మంది చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు.శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరి రిపోర్టు కేసీ వేణుగోపాల్ వద్ద ఉందన్నారు. పార్టీ నేతలందరూ వచ్చే 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని గట్టిగా హెచ్చరించారని చెప్పారు. ఈ నెలాఖరుకు పార్టీలో అన్ని కమిటీలు వేస్తామని, పనిచేసిన వారందరికీ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. పనిచేసిన నాయకులకే పదవులు వస్తాయన్నారు. కార్పొరేషన్ పదవుల భర్తీ ఈ నెలాఖరుకి పూర్తవుతుందని తెలిపారు.





# ఢిల్లీ రాజకీయాల్లో 'కాగ్' చిచ్చు


**ఢిల్లీ:** దేశరాజధానాలోని ఆమ్‌ఆద్మీ పార్టీ సర్కారుపై బీజేపీ విరుచుకుపడింది. ఢిల్లీ మద్యం పాలసీ కారణంగా ప్రభుత్వానికి రూ.2,026 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక లీకైన విషయంపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ ఈ నివేదిక ఆప్ నేతల అవినీతిని బట్టబయలు చేసిందని అన్నారు. ఆప్‌నేతల ఉద్దేశపూర్వక తప్పిదాలతో ఖజానాకు రూ.వేల కోట్ల నష్టం వాటిల్లిందని విమర్శించారు. ఢిల్లీ ప్రజలకు ఇంతటి ద్రోహం చేసిన ఆప్ నేతలకు శిక్ష పడే సమయం దగ్గరలోనే ఉందని.. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. మద్యం పాలసీపై కాగ్ లేవనెత్తిన ప్రశ్నలకు కేజ్రీవాల్ సమాధానం చెప్పాలని బీజేపీ నేత అనురాగ్ ఠాకుర్ డిమాండ్ చేశారు. లీకైన కాగ్ నివేదికపై కాంగ్రెస్ పార్టీ నేత సందీప్ దీక్షిత్ స్పందిస్తూ..కేజ్రీవాల్ అవినీతికి పాల్పడ్డారనే విషయం ఈ నివేదికతో స్పష్టమయ్యిందని అన్నారు."మద్యం పాలసీలో రూ.2వేల కోట్లకు పైగా కుంభకోణం జరిగిందని కాగ్ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తప్పు చేశాడని.. ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేశారని తేలింది. మద్యం పాలసీ పేరుతో 6 నెలల్లో రూ.2వేల కోట్లు ఖర్చు చేస్తే..ఆ పథకం ఇంకా అమలులో ఉంటే దిల్లీకి దాదాపు రూ.12వేల కోట్ల నష్టం వాటిల్లేది'' అని విమర్శించారు. వీరి ఆరోపణలు తిప్పి కొడుతూ.. కాగ్ నివేదికను ఇంకా సమర్పించలేదని భాజపా స్వయంగా అంగీకరించిందని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ అన్నారు. నివేదిక నిజమైతే అది ఎక్కడ ఉందో చూపించాలని భాజపా, కాంగ్రెస్ నేతలకు సవాలు విసిరారు. ఎన్నికలకు ముందు భాజపా తమపై అసంబద్ధమైన ఆరోపణలు చేస్తూ.. దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. ఢిల్లీ మద్యం పాలసీ పై కాగ్ రూపొందించిన నివేదిక లీకైనట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. మద్యంవిధానంపై నిపుణుల కమిటీ సిఫార్సులను నాటి డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా నేతృత్వంలోని మంత్రుల బృందం విస్మరించిందని తెలిపింది. అంతేకాకుండా, ఈ పాలసీపై కీలక నిర్ణయాలు తీసుకునే క్రమంలో మంత్రిమండలి, లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం కూడా తీసుకోలేదని వెల్లడించింది. లైసెన్సుల జారీ, నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు వెల్లడించింది.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు.. బీజేపీ రెండో జాబితా విడుదల

**ఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కు సంబంధించి బీజేపీ రెండో జాబితాను విడుదల చేసింది. మొత్తం 29 మంది పేర్లను ప్రకటించింది. పార్టీ ఢిల్లీ ఉపాధ్యక్షుడు కపిల్ మిశ్రాను కరావల్ నగర్ నుంచి బరిలోకి దించింది. అదేవిధంగా ఢిల్లీ మాజీ సీఎం మదన్‌లాల్ ఖురానా తనయుడు హరీశ్ ఖురానాకు మోతీ నగర్ టికెట్ ఇచ్చింది. ఇటీవల ఆప్ నుంచి బీజేపీలో చేరిన ప్రియాంక గౌతమ్.. కొండ్లీ నుంచి పోటీపడనున్నారు. దేశ రాజధానిలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. తాజా జాబితాతో కలిపి బీజేపీ ఇప్పటివరకు 58 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది.

**కేజ్రీవాల్.. షరతులు గుర్తుపెట్టుకో: బీజేపీ ఫైర్**

కపిల్ మిశ్రా గతంలో ఆప్ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిపదవి కూడా చేపట్టారు. అయితే కొన్ని రాజకీయ కారణాల వల్ల 2017లో అప్పటి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆయన్ను పార్టీ నుంచి తొలగించారు. అనంతరం 2019లో మిశ్రా భాజపాలో చేరారు. ఇదిలా ఉండగా.. ఢిల్లీ ప్రస్తుత అసెంబ్లీ గడువు ఫిబ్రవరితో ముగియనుంది. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం ఇటీవల షెడ్యూల్ ప్రకటించింది. ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనుండగా.. 8న ఓట్ల లెక్కింపు చేపట్టనుంది. ఇప్పటికే ఆమ్‌ఆద్మీ పార్టీ మొత్తం అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. కాంగ్రెస్ కూడా కొంతమంది పేర్లను విడుదల చేసింది.






# బస్సులు, రైళ్లు ఫుల్.. టోల్‌గేట్ల వద్ద బారులు తీరిన వాహనాలు

**విశ్వంభర, హైదరాబాద్:** సంక్రాంతి పండుగ సందర్భంగా నగరవాసులు సొంతూళ్లకు పయనమవడంతో నగరంలోని రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించడంతో శనివారం వాహనాల రద్దీ మరింత పెరిగింది. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ కొనసాగుతోంది. టికెట్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున ప్రయాణికులు బారులు తీరారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు రైళ్లలో కిక్కిరిసి వెళ్తున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి తెలంగాణలోని ఇతర ప్రాంతాలు, ఏపీకి వెళ్తున్న బస్సులతో ట్రాఫిక్ మరింత పెరిగింది. బస్టాప్‌ల వద్ద రద్దీగా ఉండడంతో కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. కేపీహెచ్‌బీ, అమీర్‌పేట, ఎల్బీనగర్, పనామా, వనస్థలిపురం వద్ద ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. వాహనాల రద్దీ ఎక్కువ కావడంతో పంతంగి, కొర్లపాడు టోల్ ప్లాజాల వద్ద వాహనాలు నిదానంగా కదులుతున్నాయి. రద్దీ దృష్ట్యా ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణికులు వెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాచకొండ పోలీసులు చెబుతున్నప్పటికీ వాహనాల రద్దీ మాత్రం తగ్గడం లేదు.


# రాష్ట్ర అభివృద్ధిని గవర్నర్ జీర్ణించుకోలేకపోతున్నారు

## : సీఎం స్టాలిన్

**చెన్నై:** డీఎంకే నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం, గవర్నర్ ఆర్ఎన్ రవికి మధ్య కొంతకాలంగా భేదాభిప్రాయాలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే మరోసారి గవర్నర్‌పై ముఖ్యమంత్రి ఎమ్‌కే. స్టాలిన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఆయన జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ''గవర్నర్ అసెంబ్లీకి వచ్చినా ప్రసంగించకుండానే మధ్యలో వెళ్లిపోయారు. ఆయన తీరు చిన్న పిల్లల చేష్టల మాదిరిగా ఉంది. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ బాధ్యతను నిర్వర్తించలేకపోయారు. తమిళనాడు అభివృద్ధి చూసి ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు'' అని సీఎం తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ఇటీవల రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల ప్రారంభోత్సవం సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించలేదని ఆరోపిస్తూ గవర్నర్ ఆర్ఎన్ రవి.. ప్రసంగం చేయకుండానే వెళ్లిపోయారు. ''రాజ్యాంగం, జాతీయ గీతానికి మరోసారి అవమానం జరిగింది. జాతీయ గీతాన్ని గౌరవించడం రాజ్యాంగం ప్రకారం మన ప్రాథమిక విధి. అసెంబ్లీలో చోటు చేసుకున్న పరిణామాలు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తున్నాయి'' అంటూ ఇటీవల 'ఎక్స్' (ట్విటర్)లో పోస్టు పెట్టారు. ఈ పరిణామంతో అధికార డీఎంకే ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య మరోసారి విభేదాలు ఏర్పడ్డాయి. రాష్ట్ర ప్రజలను, ప్రభుత్వాన్ని ఆయన ఎప్పుడూ అవమానిస్తున్నారని ఆరోపించిన సీఎం స్టాలిన్.. గవర్నర్ చర్యపై మరోసారి విమర్శలు చేశారు.


# ప్రధాని నరేంద్ర మోడీపై 'మహాకావ్యం'

**గంజాం:** ఒడిశాలోని గంజాం జిల్లాకు చెందిన సంస్కృత పండితుడు సోమనాథ్ దశ్ ప్రధాని నరేంద్ర మోడీపై మహాకావ్యాన్ని రచించారు. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మోదీ జీవన ప్రయాణం, ఎదుర్కొన్న సవాళ్లు, ఆయన రాసిన రచనలను వివరిస్తూ 12 అధ్యాయాలు.. 1200 శ్లోకాలతో 'నరేంద్ర ఆరోహణం' పేరిట ఈ మహాకావ్యాన్ని రాసినట్లు సోమనాథ్ పేర్కొన్నారు. ఈ గ్రంథ రచనకు ప్రతాపరుద్రీయం, కావ్యప్రకాశం వంటి ప్రాచీన, సంస్కృత ఇతిహాసాల శైలిని అనుసరించానన్నారు. దీనిని రాయడానికి నాలుగు ఏళ్లు పట్టిందని అన్నారు. ఇటీవల గుజరాత్‌లోని వెరావల్‌లో జరిగిన యువజనోత్సవంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు సోమనాథ్ పేర్కొన్నారు. ఈ కావ్యాన్ని హిందీ, ఆంగ్ల భాషల్లో అనువదించినట్లు తెలిపారు. సోమనాథ్ ఈ కావ్యం గురించి



మాట్లాడుతూ ప్రధాని మోదీ జీవన విధానం..రాజకీయ ప్రయాణం ఎల్లప్పుడూ చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. పుస్తక రచన కోసం వివిధ వార్తా పత్రికలు, పుస్తకాలు, ప్రధాని మోదీ 'మన్‌కీ బాత్' కార్యక్రమం మొదలైన వాటి నుంచి సమాచారం తీసుకున్నట్లు తెలిపారు.

# సైన్స్, తత్వ శాస్త్రాల మధ్య ప్రయాణం
# సత్య వీక్షణం




**సహజంగా స్కూల్ కి వెళ్లే ఒక సగటు విద్యార్థికి తన పరిసర ప్రాంతాల్లో ఉన్న అనేక విషయాలు తన పరిశీలనకు వచ్చినప్పుడు కొన్ని ఆశ్చర్యంగా ఉండొచ్చు, మరి కొన్ని అర్థం కాకుండా పోవచ్చు, ఇంకొన్ని తనలో ఉన్న జిజ్ఞాసను పెంచవచ్చు, ఆ జిజ్ఞాసను పెంచే మార్గానికి మొదటి మెట్టే ఈ పుస్తకం. మరో రకంగా రచయిత ఈ పుస్తకంలో నిశ్శబ్ద మరియు స్తబ్దుగా ఉన్న విద్యార్థుల మనసు కొలనులో ఓ గులకరాయిని వేసి ఆలోచనా తరంగాలను సృష్టించి వాటిని వెంబడించి సత్యాన్వేషణ కోసం పరుగులు తీయిస్తాడు.**

**ప్రకృతిలో నిగూఢంగా దాగిన సమాధానాలను ప్రశ్నల రూపంలో పలకరిస్తుంది. అందుకే ప్రకృతిలో భాగమైన మనిషి ప్రశ్నను సంధించగలుగుతాడు. ఆ ప్రశ్నలతో ప్రకృతిలో ఉన్న రహస్యాలను వెలిగి తీయబూనుతాడు. ఎందుకంటే మిగతా జీవజాలం కన్నా కూడా మనిషికి ఆలోచనా విచక్షణలు మెరుగ్గా ఉంటాయి.**

ప్రకృతి అంతా సత్యం, సత్యం అంతా కూడా ప్రకృతి. ప్రకృతిలో ఉన్న నిగూఢమైన సత్యాలను అన్వేషించే ప్రయాణమే శాస్త్రం లేదా సైన్స్ అవుతుంది. ఈ సైన్సు కు మొదటి మెట్టు పరిశీలన, తర్వాత ఆలోచన, అనుశీలన.

అయితే సైన్స్ సత్యాన్ని తెలియజేయటానికి ఎంత ఉపయుక్తమవుతుందో ఆ సత్యాన్ని చేరుకునే మార్గంలో పరిశీలనలు ఉంటాయి. తర్క వితర్కాలు, కార్య కారణాలు, ఉంటాయి అందులో భాగంగా ఆగమన నిగమన పద్ధతుల్ని ఉపయోగించాల్సి ఉంటుంది, తద్వారా ఏర్పడినటువంటి పరికల్పనలనైనా అంచనా వేసి అన్వయించి వికల్పనలను తొలగించుకుంటూ సైన్స్ సత్యం వరకు తీసుకెళ్తుంది. అయితే సత్యాన్ని అనుభవించాలి అన్నప్పుడు అది మనిషి తన తానుగా తన జ్ఞానేంద్రియాల ద్వారా వీటన్నిటినీ ముడి వేసే మనస్సు మరొక జ్ఞానేంద్రియంగా క్రియాత్మకమైన చర్య చేపట్టినప్పుడు సైన్స్ చూపించిన సత్యం అనుభవైకవేద్యము అవుతుంది. మన చుట్టూ ఉండే అనేక సూక్ష్మ దృగ్విషయాలను ఎలా పరిశీలించాలి? ఎలా అర్థం చేసుకోవాలి? వాటి యొక్క ఉపయోగం ఏంటి? అది మరియొక విషయంతో ఏ విధంగా భిన్నంగా ఉంటాయి? లేక ఏ విధమైనటువంటి సంబంధాలను కలిగి ఉంటాయి? దేనిని పరిశీలిస్తే తద్వారా ఏర్పడే అనుశీలనలు ఏ విధంగా ధృగ్గోచరమౌతాయి? అనే విషయాలను ఈ సత్య వీక్షణం అనే పుస్తకంలో రచయిత గన్డెల శ్రీనివాస్ గారు చాలా సులభతరంగా వివరించడానికి ప్రయత్నించారు.

ఈ పుస్తకంలో చాలా విషయాలు సైన్స్ నుండి తత్వశాస్త్రానికీ, తత్వశాస్త్రం నుండి సైన్స్ కు మన ఆలోచనలను ప్రయాణింప చేస్తుంది. నిజంగా తద్వారా తత్వశాస్త్ర విషయాలను తద్వారా సైన్స్ ను అర్థం చేసుకోవాలి అని అంటే ప్రత్యక్ష, అనుమాన,ఉపమాన, శబ్ద ప్రమాణాల ద్వారా జ్ఞానాన్ని పొందవచ్చు. ఇది ఇక్కడ ఈ పుస్తకంలో నాంది పలుకుతుంది.

సత్యం మారుతుందా? స్థిరమైనదా? అనే అంశంపై ఆసక్తికరమైన చర్చ చేశారు శ్రీనివాస్. పాలు మజ్జిగ గా మారే సందర్భాన్ని ఉదాహరణగా స్వీకరించి సత్యం అసంపూర్ణంగా లేదా పాక్షికంగా ఆవిష్కరించబడినా అసలైన సత్యం స్థానంలో నిరూపించబడని సాక్ష్యాల కొనసాగింపు వలన మిథ్యా సత్యం చాలాకాలం కొనసాగడం వల్ల ఇది మారుతున్నట్లు కనిపిస్తుందే కానీ ఏ సత్యం పూర్తిగా బహిర్గతపరిచినప్పుడు అది స్థిరమైనదిగా గోచరిస్తుంది అని సూత్రీకరిస్తూ స్థిరమైన సత్యాన్ని దర్శించే వరకు సత్యం చరశీలమైనదిగా గోచరిస్తుంది అని స్పష్టం చేశారు. సత్యం ఘన ద్రవ వాయు ఏదో ఒక స్థితిలో కనిపిస్తూ ఆ స్థితుల మధ్య ప్రయాణించటం ఏదో ఒక స్థితి రూపంలో స్థిరపడడం అనే సత్యవలయాన్ని చిత్రం ఆధారంగా చక్కగా నిరూపించారు.

సత్య వీక్షణం అనే పేరు ఈ పుస్తకానికి సార్థకమైనది. పుస్తకంలో చర్చించిన ప్రతి అంశంలోనూ రచయిత సత్యాన్ని దర్శింపజేశారు. సృష్టిలో కనిపించే ప్రతి వస్తువు సరళం నుంచి క్లిష్టత వైపు సాగినట్లుగా సత్య వీక్షణం మొత్తం భాగాల వైపుగా చూడడం వలన సరళం నుంచి సంక్లిష్ట వైపు ఉందని సారం బోధపడుతుంది.

సత్యశోధన జరుగుతున్నంత కాలం ఏర్పరచుకున్న సత్యాలు ఎప్పటికప్పుడు మారుతున్నాయనే భ్రమకు లోనవుతాం కానీ అప్పటికే వ్యవస్థీకృతమైన సత్యాన్ని మనదైన భాషలో మనదైన కోణంలో అదే నిజం అనుకుంటాం. పరిశోధనా క్రమంలో దానిలోని మరింత లోతైన అంశాలు మునుముందు తెలియవచ్చు. అంటే సత్య మూలం మాత్రం ఎప్పటికీ మారదు అని ఈ గ్రంథం ద్వారా రచయిత తెలియపరిచారు.

విశ్వ నిర్మాణం గురించి, మానవ దేహ నిర్మాణం గురించి విశేషమైన పరిశోధనలు జరిగాయి. జరుగుతున్నాయి. ఇవి రెండు దేనికి అవి ప్రత్యేకమైనవి కానీ రెండింటిని తులనాత్మకంగా పరిశీలించటం ఇప్పటివరకు సైన్స్ లో ఎక్కడ కనిపించలేదు. ఈ వినూత్నమైన పరిశీలన ఈ సత్య వీక్షణం గ్రంథంలో కనిపిస్తున్నది. రచయిత సూక్ష్మ పరిశీలనకు ఈ అంశం ఒక నిదర్శనం. ఎందుకంటే ఏ అంశాలు మానవ దేహాన్ని నడిపిస్తున్నాయో ఆ అంశాలు విశ్వాన్ని నడిపిస్తున్నాయి అంటారు. ఇది వినడానికి కాస్త విపరీతంగా కనిపించినా గానీ రచయిత రాసిన ఈ చిరు వ్యాసం చదివిన తర్వాత పాఠకుడు నిజమే అని ఒప్పుకోక తప్పదు. ఏ శాఖలతో మానవ దేహం నిర్మాణం అయిందో అవి శాఖలతో విశ్వం కూడా నిర్మితమైంది అంటారు. విశ్వములోని అంశాలు మానవ దేహంలోని అంశాలు ఒకే నియంత్రణలో పనిచేస్తాయి అంటారు. మానవ మెదడు ఎంత సంక్లిష్టంగా నిర్మించబడిందో విశ్వసృష్టి కూడా అలాగే అని తేల్చి చెప్పారు. విశ్వంలోని ఎనర్జీ మానవ దేహంలోని ఎనర్జీ మధ్య సంబంధాన్ని గురించి ఆలోచించినప్పుడు శివానికి మానవదేహానికి ఏదో అవినాభావ సంబంధం ఉన్నట్లుగా గోచరిస్తుంది అంటారు. దీనిపై మరింత పరిశోధన జరగవలసి ఉంది.

సృష్టి స్థితి లయ ఈ అంశాలను ఆధ్యాత్మిక మార్గంలో మాత్రమే చర్చిస్తాం. కానీ సైన్స్ లో కనిపించే సత్యతత్వంలోనూ ఇవి కనిపిస్తాయి అంటారు శ్రీనివాస్. నడిచేవి జంతువులు. నడిపించేవి మొక్కలు. నాశనం చేసేవి సూక్ష్మజీవులు. ఈ జీవన వలయం సృష్టి స్థితి లయలను స్ఫురింప చేస్తుందనడం వైవిధ్య భరితమైన ఆలోచనగా కనిపిస్తుంది.

ఈ సత్య వీక్షణం పుస్తకంలో రచయిత ప్రాథమిక తరగతుల విద్యార్థుల నుంచి ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థుల వరకు కూడా పరిశీలనాసక్తిని పెంచే విధంగా అనగా ప్రయోగశాల నుంచి పరిసరాల వరకు తరగతి గదుల నుండి తార్కిక విశ్లేషణల వరకు కొనసాగుతుంది.

ఈ పుస్తకం చాలా చిన్నదే అయినా కానీ ప్రాణం నుండీ పదార్థం వరకూ, అలాగే అత్యంత సూక్ష్మాణువు యొక్క రహస్యాల నుంచీ, అనంత విశాల విశ్వం వరకూ ఆలోచింపజేస్తుంది.



- ప్రొఫెసర్. సిహెచ్. వంశీధర్
తత్వశాస్త్ర విభాగాధిపతి,
ఉస్మానియా యూనివర్సిటీ

# అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్

కష్టజీవి కన్నీళ్ళే ఆయన కలానికి సిరా చుక్కలు..తను రాసిన కవితలు మర ఫిరంగులు..అక్షర తూటాలతో అగ్గి పుట్టించినా.. అతి తక్కువ పదాలతో ఆకాశమంత భావ వ్యక్తీకరణ చేసినా..అది తనకే చెల్లింది.సామాజిక రుగ్మతలపై ఆయన ప్రతి కవితా విప్లవ బాణాలు సంధించింది.ఆ సాహిత్య శేఖరుడే అలిశెట్టి ప్రభాకర్.సృజనాత్మకంగా, అతి తక్కువ పదాలతో ప్రజలకు అర్థం అయ్యేలా కవితలు రాయడం అలిశెట్టి ప్రత్యేకత. పేదరికం, బాధకు, కన్నీళ్లను తన కవితా వస్తువులుగా మలుచుకున్నారు. పాఠకుల్లో ఆలోచనా దృక్పథాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు కవిత్వాన్ని అస్త్రంగా సంధించారు. ఎర్ర పావురాలు, మంటల జెండాలు, చురకలు, రక్త లేఖ, సిటీ లైఫ్ వంటి కవితా సంకలనాలు అలిశెట్టి వెలువరించారు. చిత్రకారుడిగా, ఫోటోగ్రాఫర్ గా, కవిగా తనదైన ముద్ర వేసుకున్నారు. నేడు ఆయన జయంతి, వర్ధంతి సందర్భంగా విశ్వంభర ప్రత్యేక కథనం..

**అలిశెట్టి కవితల్లో మచ్చుకు కొన్ని:**

ఆకాశమంత ఆకలిలో అన్నం మెతుకంత చందమామ - కంటికీ ఆనదు కడుపూ నింపదు


మరణం నా చివరి చరణం కాదు

అత్యధికంగా అత్యద్భుతంగా అస్తి పంజరాలను చెక్కే ఉలి - ఆకలి

గడియారం పెట్టుకున్న ప్రతి వాడూ - పరిగెడుతున్న కాలాన్ని పట్టుకోలేడు..

అలిశెట్టి ఏ కవిత రాసినా అందులో నిజానిజాలు గోచరిస్తాయి. కవిత్వాన్నే శ్వాసగా, ఆశగా చేసుకుని ఆయన బతికారు. ప్రజలను ఆలోచనా దృక్పథంలో మార్పు తీసుకురాగలిగారు. కవిత్వానికే తన జీవితాన్ని అంకితం చేశారు. అతని అక్షరం మండుతున్న అగ్నికణం.. ఆయన కవిత్వం ఓ పాశుపతాస్త్రం. సామాన్యుని కష్టాలే ఆ కలం కవితా వస్తువులు.. కష్టజీవి కన్నీళ్లే ఆ పెన్నుకు ఇంకు చుక్కలు.. తెలంగాణ సాహితీ వనంలో పూసిన ఆ ఎర్రమందారమే అలిశెట్టి ప్రభాకర్.. సరళమైన పదాలు.. రక్తం ఉడికించే మాటలతో మర ఫిరంగుల్లాంటి కవితలు రాశారు అలిశెట్టి ప్రభాకర్.సాహసమనే నిప్పుల మీద కాలాన్ని ఫలంగా వండేందుకు నెత్తుటి ఊటేదో ఊపిరి తీసుకుంటుంది. కష్టాలనే సిరాగా నింపుకునే కలంగా మారి పీడితుడే అణ్వాస్త్రంగా, శత్రువే పాదధూళిగా కన్నీళ్లకు కర్తవ్యాన్ని నిర్దేశిస్తుంది. సమానత్వం కోసం దోపిడీ వట వృక్షాన్ని కూల్చేందుకు సైనికులతో కవాతు చేయిస్తుంది.. అక్షరాలతో అగ్గిపుట్టిస్తుంది.. దోపిడిదారుల గుండెల్లో విప్లవ కవిత్వాన్ని బాకులా దింపుతుంది. అందుకే ఆయుధాలుగా రూపాంతరం చెందుతోన్న ఆకలికి అలిశెట్టి ప్రభాకర్ కవిత్వమే నేపథ్యం.భారతదేశ విప్లవ చరిత్రకు మరిచిపోని అధ్యాయాన్ని ఇచ్చారు అలిశెట్టి ప్రభాకర్.

జగిత్యాలలో 1954 జనవరి 12 న అక్షర సూరీడు ఉదయించాడు. చినరాజం, లక్ష్మీ దంపతులకు అలిశెట్టి ప్రభాకర్ జన్మించారు.. కరీంనగర్‌లో ప్రాథమిక విద్య పూర్తిచేసిన ప్రభాకర్.. ఇంటర్



కోసం సిద్దిపేటలో ఉన్న అక్కా, బావ ఇంటికెళ్లారు.. అక్కడ మాట పట్టింపులు రావడంతో తిరిగి జగిత్యాలకు వచ్చారు.. అప్పటికే తండ్రి చనిపోవడంతో కుటుంబ భారాన్ని మోశాడు..

ఫొటోగ్రఫీపై ఉన్న ఇష్టంతో పూర్ణిమ స్టూడియో ప్రారంభించాడు ప్రభాకర్..పెన్సిల్ తో బొమ్మలు గీసే హాబీ, ప్రభాకర్ జీవితానికి సాహిత్యాన్ని పరిచయం చేసింది.. కొంతమంది మిత్రుల సూచనలతో కవితలకు సరిపోయే బొమ్మలు గీసి ఇచ్చిన ప్రభాకర్.. వాటి స్ఫూర్తితో కవిత్వం రాశాడు.. అలా 18 ఏళ్ల వయసులోనే బూర్జువా దోపిడీదారులపై కలాన్ని ఎక్కుపెట్టాడు.1975లో పరిష్కారం పేరుతో అలిశెట్టి రాసిన కవిత తొలిసారి ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురితమైంది.

ప్రభాకర్ గుండె లోతుల్లో అణిచివేయబడ్డ బడబాగ్ని 1978లో జగిత్యాల జైత్రయాత్రతో ఉప్పెనలా బయటకొచ్చింది. పెత్తందారి వ్యవస్థ మీద పేదోళ్లు జరుపుతున్న పోరుతో ప్రభాకర్ లోని అక్షర సూరీడు కొత్త దిక్కున ఉదయించాడు. అందుకే జైత్రయాత్రలో ప్రజల ఉరకలెత్తే ఉత్సాహాన్ని చూసి తనలోని ఆవేశాన్ని ఎర్రపావురాలుగా ఎగరేశాడు. ఆనాటి నుంచి ఏనాడూ వెనక్కి తిరిగి చూసుకోలేదు.. అల్పాక్షరాలతోనే అనల్పార్థాన్ని ఇచ్చే నానీలనే మినీ కవిత్వంతో తెలుగు సాహితీలోకంలో అలజడి సృష్టించాడు. అక్షరాలతోనే సమర శంఖం పూరిస్తున్న ప్రభాకర్ పై ప్రభుత్వాలు, పోలీసులు, భూస్వాములు కక్షకట్టారు. ఫలితంగా నిర్బంధం నీడలా వెంటాడింది.. అందుకే జగిత్యాల నుంచి కరీంనగర్ కు షిఫ్ట్ అయ్యాడు. బతకడం కోసం శిల్పి స్టూడియో ప్రారంభించాడు.1979లో ''మంటల జెండాలు'' సంకలనాన్ని వెలువరించాడు. అందులో వచ్చిన దోపిడీ చిహ్నం, దశ, పింజర లాంటి ఎన్నో కవితలకు ఇండియన్ ఇంక్‌తో అద్భుతమైన చిత్రాలు గీశాడు.ఓ వైపు ఫొటోలు తీస్తూనే.. ఇంకోవైపు కవితలు రాశాడు. మరోవైపు బొమ్మలు కూడా గీశాడు. తనలోని భావాలకు చిత్రరూపమిచ్చి వాటితోనే చిత్రకవితలు రాశాడు. ఆ ప్రక్రియ అప్పట్లో పెద్ద సంచలనం. 1981లో 'చురకలు' కవితా సంకలనాలను పీడితుల పక్షాన సంధించాడు. వ్యంగ్యం, పదును, విమర్శ, సామాజిక స్పృహ లాంటివన్నీ ఒకేసారి చురకల్లో కనిపిస్తాయి. ప్రజల కోసం, వారి బతుకులు బాగు చేయడానికి వారి బాధలు ప్రపంచానికి తెలియచేయడానికే కవిత్వమని నమ్మిన ప్రభాకర్ అందుకోసం అహర్నిశలు శ్రమించాడు.. ఆయన రాసిన రక్తరేఖ, సంక్షోభ గీతాలు కవితలు సామాన్యులనూ ఆకట్టుకున్నాయి. ప్రభాకర్ దృష్టిలో జీవితం, జీవించడం రెండూ వేర్వేరు. అలా సమాధిలా.. అంగుళం మేరకన్నా కదకుండా పడుకుంటే ఎలా? కొన్నాళ్లు పోతే.. నీ మీద నానా గడ్డి మొలిచి నీ ఉనికి నీకే తెలిసి చావదు అంటూ జీవితానికి, జీవించడానికి తేడా చెప్పాడు.

''తను శవమై.. ఒకరికి వశమై.. తనువు పుండై.. ఒకడికి పండై.. ఎప్పుడూ ఎడారై.. ఎందరికో ఒయాసిస్సై'' అంటూ సెక్స్ వర్కర్ల దుర్భర జీవితాన్ని ప్రపంచానికి చాటాడు ప్రభాకర్. నాలుగు వాక్యాల్లోనే ఆ అభాగ్యుల జీవన వేదనను కళ్లకు కట్టినట్టు ఒక్క అలిశెట్టి తప్ప ఇంకెవరు ఇప్పటికీ చెప్పలేకపోయారు.

అలిశెట్టికి రాజకీయాలన్నా. నాయకులన్నా మొదటి నుంచి తీవ్ర వ్యతిరేకత. అందుకే ''ఓ నక్క ప్రమాణం స్వీకారం చేసిందట. ఇంకెవర్నీ మోసగించనని.. ఒక పులి పశ్చాత్తాపం ప్రకటించిందంట.. తోటి జంతువుల్ని సంహరించనని.. ఈ కట్టుకథ విని.. గొర్రెలింకా పుర్రెలూపుతూనే ఉన్నాయ్'' అంటూ రాజకీయ నాయకుల తీరును కవితలతో ఏకిపారేశాడు.

మరణం నా చివరి చరణం కాదని ప్రకటించిన ప్రభాకర్.. కబళించే మృత్యువును ముందే గుర్తించాడు. తెర వెనక లీలగా మృత్యువు కదలాడినట్టు తెరలు తెరలుగా దగ్గొస్తుంది. తెగిన తీగెలు సవరించడానికన్నట్టు గబగబా పరిగెత్తుకొచ్చి నా భాగ్యం గ్లాసెడు నీళ్లందిస్తుందని పర్సనల్ పోయెం అనే కవితలో రాసుకున్నాడు. చివరి రోజుల్లో పేదరికంతో పోరాటం చేసిన ప్రభాకర్.. పైసల కోసం దారి తప్పలేదు. ఆయన రాసిన కవితల్ని సినిమాలకు అమ్ముకునే అవకాశమచ్చినా ఒప్పుకోలేదు.. సినిమాకవిగా మారి ఉంటే ఎంతో డబ్బు, పేరు సంపాదించేవాడు. కాని, సమాజంకోసమే రాస్తానన్న మాటలకు చివరి శ్వాసవరకు కట్టుబడి ఉన్నాడు. చివరకు ఆ అక్షర యోధుడిని క్షయ వ్యాధి కబళించింది. ఫలితంగా అనారోగ్యానికి చికిత్స చేయించుకోవడానికి కూడా డబ్బులు లేవు. అప్పుడు కూడా డబ్బు మనిషిలా నువ్వు జబ్బు మనిషిగా నేను - అందుకే నువ్వెప్పుడూ డాక్టరువి నేనెప్పుడూ పేషంటుని అని మినీ కవితలు రాస్తూ 1993 జనవరి 12న తుది శ్వాస విడిచారు. అలిశెట్టి జయంతి, వర్ధంతి ఒకే రోజు కావడం యాదృచ్ఛికం. భౌతికంగా అలిశెట్టి మన మధ్య లేకపోయినప్పటికీ కవితల రూపంలో ఆ అక్షర సూర్యుడు జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు.

- సందీప్ రావు అయిల్నేని


## తెలంగాణ బతుకు చిత్రాన్ని ఆవిష్కరించిన
# లొట్టపీసు పూలు

తెలంగాణ నేలలోని ప్రతి అణువణువులోనూ ఓ స్ఫూర్తి, పోరాట పటిమ, మేధస్సు మిళితమై అసంఖ్యాక శక్తి యుక్తులు దాగి ఉన్నాయి. ఇవన్నీ ఒకవైపు అయితే సాహిత్యానిది ఒక ప్రత్యేక స్థానం. నేటి సాహిత్య ప్రపంచంలో ఎందరో కవులు, రచయితలు తమ రచనల ద్వారా సమాజాన్ని జాగృతం చేసే ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని కథలు చదువుతున్నప్పుడు పాఠకుడు తనకు తెలియకుండానే కథలోని పాత్రలో లీనమై గొప్ప అనుభూతిని పొందుతాడు. కొన్ని కథలు చదువుతున్నపుడు రచయిత మన పక్కనే కూర్చుని కథ చెబుతున్నట్లుగా అనిపిస్తుంది. పాఠకులకు చదవాలని అనురక్తి కలిగించే కథలు ఉత్తమమైనవి. అలాంటి ఆసక్తికరమైన కథల్లో "శీలం భద్రయ్య" రాసిన "లొట్టపీసు పూలు" ప్రత్యేకంగా ప్రస్తావించదగ్గది. ఆయన వెలువరించిన కథ కథను పరిశీలించగా అందులో ఒక్కో కథను నడిపించిన తీరు వర్ణనాతీతం అనిపిస్తుంది. ఒక్కో కథ చదువుతున్నప్పుడు శీలం భద్రయ్య స్వయంగా కథ చెబుతున్నట్లుగా అనిపిస్తుంది. పాఠకులను మంత్రముగ్దులను చేసే ఛలోక్తులు కథలలో రాయడమంటే అది శీలం భద్రయ్యకే సాధ్యం అనే భావం ఏర్పడుతుంది.

ఈ కథల్లో తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను పాఠకుల హృదయాలను హత్తుకునే విధంగా వివరించారు. అట్టడుగు వర్గాలు, సామాన్యుల భాషను, కథా వస్తువులుగా ఎంచుకుని తెలంగాణ భాష ఖ్యాతిని విస్తృతం చేసే కృషి చేసారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దౌర్జన్యాలు, ప్రజల తిరుగుబాట్లు ఈ కథల్లో స్పష్టంగా కనిపిస్తాయి. తెలంగాణ అస్తిత్వాన్ని, సహజత్వాన్ని ఈ కథల్లో చిత్రించిన తీరు అభినందనీయం. కొన్ని కథలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలాన్ని మన కళ్ళ ముందు ఆవిష్కరిస్తాయి. ఆనాటి ప్రజల జీవన స్థితిగతులను రచయిత హృద్యంగా వివరించారు. ఈ పుస్తకంలోని పదిహేను కథలు అచ్చమైన తెలంగాణ భాష మాండలికంలో సామాన్య పాఠకులకు కథలపై ఆసక్తి కలిగించే విధంగా వ్రాయబడ్డాయి.

"ఇసపురుగు" కథను పరిశీలిస్తే ఆనాటి అణగారిన వర్గాల జీవన విధానాన్ని విశ్లేషిస్తూ, దొంగతనం నేరం మీద జైలు కి వెళ్లిన భర్తను విడిపించడానికి అప్పు కొరకు నారాయణ పటేల్ దొర దగ్గరికి వెళ్తే దొర అనే అహంకారంతో నిమ్నజాతి మహిళపై అకృత్యానికి పాల్పడిన సందర్భంలో నర్సమ్మ పెద్దయ్య చెప్పిన సలహాను పాటించి చాకచక్యంగా తప్పించుకున్న తీరును అద్భుతంగా విశ్లేషించిన తీరును గమనించవచ్చు. ఎందరో ఆడబిడ్డలను బలిమి చేసి, వాళ్ళ చావుకి కారణమైన దొర మరణంతో గ్రామ ప్రజలు సంతోషించిన తీరు పాఠకులకు కథల పట్ల ప్రత్యేక ఆకర్షణగా అనిపిస్తుంది.

"కేంపు చెరువు" కథను పరిశీలిస్తే తెలంగాణ పల్లెల్లో పంట చేతికొచ్చిన తరువాత కోతపెట్టుకొవడమనేది ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయంగా విశ్లేషిస్తూ, ఆడవాళ్ళు వడ్లు దంచే సమయంలో పాడుకునే పాట ఇప్పటి తరం వారికి తెలియజేయడం మరియు ఆ పాటను కథ రూపంలోకి తీసుకు రావడం శీలం భద్రయ్య పడిన తపన చెప్పకనే చెబుతుంది. మరో ప్రత్యేకత ఏమిటంటే.. రజాకార్ల కాలం నాటి భయంకర సంఘటనలు కళ్లముందు చూసినట్టుగా కథను రాయడం,అంతేకాకుండా రెక్కాడితే కానీ డొక్కాడని





నిరుపేదల భూములు జలాశయం (రిజర్వాయర్) నిర్మాణానికి తక్కువకు విక్రయించేందుకు గ్రామ ప్రజల నుంచి సంతకాలు తీసుకుని ఊరు వదిలి వెళ్లాలని దొర హుకుం జారీ చేయడం, ఆ తర్వాత ఊరి జనం చేసేదేమీలేక ఊరు విడిచి వెళ్తున్న విషయం తెలుసుకున్న శివుడు కోపోద్రిక్తుడై ఊరి జనానికి అసలు విషయం చెప్పి ఆయుధాలతో దొర పై యుద్ధానికి తెరలేపి దొర గడి పై దండయాత్ర చేసి దొరనే ఊరినుండి వెళ్లగొట్టిన తీరును ఎంతో ఓర్పుతో కథకు జీవం పోశారు శీలం భద్రయ్య. మూసీనది చరిత్రను ఈతరం వారికి తెలియజేసే క్రమంలో తన కథలను ప్రత్యేకమైన శైలితో, చమత్కారమైన సూక్తులతో కొత్త రూపును ఇచ్చారు రచయిత.

"బంచెర్రాయి" కథలో రజాకార్లు కాసోల్లగూడెం సమీపాన బంచెర్రాయి దగ్గర ఎలాంటి అకృత్యాలకు, దారుణాలకు పాల్పడ్డారో విపులంగా వివరించారు. రాజారెడ్డి బిడ్డ పెళ్లి సంబరాలలో రజాకార్లు గ్రామం మీద దాడి చేసి ఉద్యమకారులను, వారి కుటుంబ సభ్యులను, బంచెర్రాయి దగ్గర కొత్తగా పెళ్ళైన రాజారెడ్డి బిడ్డ లచ్చువమ్మను రాజిరెడ్డి కళ్ళ ఎదుటే రజాకారులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి అమాయకుల ప్రాణాలు తీసి బంచెర్రాయి వల్లకాడుగా మార్చిన తీరును పాఠకుల హృదయాలు కలుక్కుమనేలా శీలం భద్రయ్య ఎంతో చక్కగా రాశారు. అర్ధరాత్రి కాసోల్లగూడెంపై రజాకార్లు దాడి చేస్తున్నారని రాజిరెడ్డికి సమాచారం అందించడంతో రాజిరెడ్డి కండ్లు నిప్పులు కక్కినై. దుఃఖం కట్టలు తెంచుకుని ఊరి ప్రజలకు ధైర్యంతో పాటు కాక పుట్టించి జనం తిరుగుబాటుతో రాజిరెడ్డి కన్న బిడ్డను చంపిన చోటే రజాకార్లను చంపి పాతిపెట్టిన ఘటనను అద్భుతంగా వివరించారు. రజాకార్లపై పోరాటం చేసి, వారిని తరిమికొట్టిన కాసోల్లగూడెం పేరుని పాఠకులకు గుర్తుండేలా చేశారు. బంచెర్రాయి కథలో భద్రయ్య రాసిన కొన్ని చమత్కారమైన మాటలు ఈ కథకు కొత్త రూపాన్నిచ్చాయి. "పావురంగా సాదుకున్న బిడ్డ లచ్చువమ్మ అసువులు బాసినై. రాజిరెడ్డి నవ్వులూ బాసినై" అని రాశారు. పాఠకుడు ఈ కథ చదువుతున్నంత సేపు ఆ సంఘటన తమ కళ్లముందు జరుగుతున్నట్లు భావించేలా రాయడం రచయిత పరిణతికి అద్దం పడుతుంది. "కర్తవ్యం" కథలో, అప్పటి రోజుల్లో ఆదివారం రోజు పిల్లలు ఆటలాడుకునే తీరుని వివరిస్తూ, రాముడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని తెలిసి ఎంకమ్మ ఎక్కెక్కి ఏడుస్తూ ఎట్లైనా తల్లిదండ్రులు లేని పిల్లగాడిని బతికించుకోవాలని నాయనమ్మ పడ్డ కష్టాన్ని పొందుపరిచిన విధం పాఠకుల గుండెలు బరువెక్కించక మానదు. అంతేకాకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు హాస్పిటల్ ఖర్చులకు రాఘవయ్య సార్ చేసిన సహాయం తో బతికి, పై చదువులు చదివి, పెద్ద ఆఫీసర్ అవ్వడం, ఆ తరువాత రాముడు రాఘవయ్య సార్ ను కలవడానికి వచ్చినప్పుడు ఆ రోజే సార్ చనిపోవడం సార్ చేసిన త్యాగాలను తలుచుకుంటూ, సార్ రాసిన డైరీ తిరగేస్తుంటే రాముడికి ఆయన నడిచిన త్యాగపు గుర్తుల అడుగుజాడలు గోచరమవుతాయి. రాఘవయ్య కర్తవ్యాన్ని రాముడే కాదు మనమందరం సెల్యూట్ చేయాల్సిందే అనే విధంగా ఈ కథలో గురుశిష్యుల అనుబంధాన్ని చాలా బాగా విశ్లేషించారు.

"లొట్టపీసు పూలు" కథలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే "బతుకమ్మ పండుగ" ను తెలంగాణ ఆడపడుచులు పల్లెలలో సంబరంగా జరుపుకునే విధానాన్ని, వారి బంధాలు, అనుబంధాలను ప్రతిబింబించేలా చాలా బాగా విశ్లేషించారు. ఈ కథలో ఊరి పెద్దమనిషి ఎల్లయ్య పంతులు తడుకలు అల్లే శివుడు భార్య అడివమ్మ ఇద్దరిమధ్య పంచాయితిని పరిష్కరించి పండుగ పూట ఊరి చెరువులో శవమై తేలిండు. ఎల్లయ్య పంతులిని శివుడు చంపాడని ఊరి ప్రజలు ఎలా అనుమానించారో శీలం భద్రయ్య చాలా చమత్కారంగా వ్రాసారు "నరంలేని నాలుక ఎటైనా మల్దది" అని ఆసక్తికరమైన చమత్కారాలు ఉన్నాయి. బతుకమ్మ పేర్చడానికి పనికి రాని లొట్టపీసు పూలు ఎల్లయ్య పంతుల్ని ఎవ్వరు చంపినారో పట్టించాయి. అన్యం పుణ్యం ఎరుగని శివుడిని కాపాడినాయి. బతుకుదెరువు కోసం లొట్టపీసు చెట్లతో తడికలు అల్లుకునే శివుడు లొట్టపీసు చెట్లే గండం నుంచి గట్టెక్కిచ్చాయని దండంపెట్టుకుండు.

"వేగుచుక్క" కథలో తండ్రి దేశభక్తిని చూసి కొడుకు సైనికుడు అవ్వడం. మేజర్ కిరణ్ చేసిన సాహసాలను వివరిస్తూ శత్రువులను ఓడించిన తీరుని ఎంతో విపులంగా వివరించారు. తెలంగాణ బిడ్డ తెగువ తెలివి ముందు శత్రువులు నిలవలేకపోయారని ఈ కథలో మేజర్ కిరణ్ ధీరత్వం మరియు కిరణ్ తండ్రి వెంకట్రామిరెడ్డి పటేల్ చేసిన సేవలను అక్షర బద్ధం చేయగలిగారు. ఒక కథ పాఠకుడిని మెప్పించాలంటే రచయిత ఎంచుకున్న వస్తువు, ఆ కథ ఎత్తుగడ, రచన శైలి, అసాధారణమైన ముగింపు, చమత్కారమైన పద విన్యాసం ఉంటేనే పాఠకుడు ఆ కథను చివరిదాకా చదివి ఆనందించడంతో పాటు మధురానుభూతి చెందుతాడు. శీలం భద్రయ్య రాసిన 15 కథలలో ప్రతి కథా దేనికది ప్రత్యేకమే. శీలం భద్రయ్య "లొట్టపీసు పూలు". వాస్తవిక ఘటనలను కథా వస్తువుగా ఎంచుకుని పాఠకుల గుండెల్లో గుచ్చుకునేలా చెప్పించిన తీరును అభినందించడానికి మాటలు సరిపోవు.

వ్యాసకర్త
-కోట దామోదర్
మొబైల్: 9391480475



# జర్నలిస్ట్ ముకేశ్ చంద్రకర్ హత్యను ఖండించండి

- వాక్ స్వాతంత్ర్యపు స్వేచ్ఛను కాపాడలేని స్థితిలో ప్రభుత్వాలు
- ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ ల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలి
- టీపీఎఫ్ హైదరాబాద్ జిల్లా కో - కన్వీనర్ రాంబాబు




**విశ్వంభర, హైదరాబాద్:** ఫ్రీ లాన్సర్ జర్నలిస్ట్ ముకేశ్ చంద్రకర్ హత్య దోపిడీదారుల పనేనని, ఆయన హత్యకు కారకులైన వారిపై చర్యలు చేపట్టాలని నిరసిస్తూ శనివారం ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ప్రజా ఫ్రంట్ హైదరాబాద్ జిల్లా కో కన్వీనర్ కడమంచి రాంబాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ ముత్తన్న మాట్లాడుతూ ఛత్తిస్ ఘడ్ రాష్ట్రంలోని బస్తర్ జిల్లా ప్రాంతానికి చెందిన ముఖేష్ చంద్రకర్ 'బస్తర్ జంక్షన్' పేరుతో ఒక యూట్యూబ్ ఛానల్ ను నడిపిస్తూ ఫ్రీలాన్సర్ జర్నలిస్ట్ గా అక్కడి ప్రజలకు సేవలందిస్తూ ఆయా ప్రాంతంలో ఆదివాసులపై జరుగుతున్న దాడులను, ప్రభుత్వాలు, కాంట్రాక్టర్లు చేస్తున్న అవినీతి, అక్రమ దోపిడీనీ వెలికితీస్తున్న క్రమంలో కాంట్రాక్టర్లు అతనిపై కుట్రపన్ని ఈనెల ఒకటో తారీఖున ఆయనను అతి కిరాతకంగా చంపి అక్రమాలకు పాల్పడిన గుత్తేదారు తన యొక్క ఫామ్ హౌస్ లోని సెప్టిక్ ట్యాంక్ లో పడి వేయడం జరిగింది. ఇలా ప్రశ్నించిన వారిపై, వారి అక్రమాలను వెలికి తీసిన జర్నలిస్టులపై పాషవికంగా దాడులు చేసి హత్యకు గురి చేయడం చాలా ఆందోళనకార విషయమని ముకేశ్ చంద్రకర్ హత్యను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించి ఆయన హత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకొవాలని వారు డిమాండ్ చేయారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైతన్య మహిళా సంఘం తరపున హాజరైన శ్రీదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై తన గళం విప్పుతూ తన యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రభుత్వ అధికారులు, గుత్తేదారుల అవినీతిని బయటపెట్టిన ముఖేష్ చంద్రకర్ హత్యను ప్రజాస్వామిక వాదులుగా ఖండించాల్సిన అవసరం ఉందని ఇలాంటి చర్యలు ముందు ముందు జరగకుండా ప్రభుత్వాలు ఫ్రీ ల్యాన్సర్ జర్నలిస్టుల కోసం రక్షణ చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ ఆజాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభమైన మీడియా విలేకరులపై దాడులు చేయడం దుర్మార్గమని, ఇది వాక్ స్వాతంత్రపు చట్టానికి విరుద్ధమని, రోడ్డు అభివృద్ధి పనులలో జరుగుతున్న కోట్ల రూపాయల అవినీతిని బయటపెట్టిన ముకేశ్ చంద్రకర్ ను హత్య చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమే అని, ముఖేష్ చంద్ర కర్ హత్యకు నిరసనగా దేశవ్యాప్తంగా ఆందోళన చర్యలు చేపడతామని వారన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కామగొని శ్రవణ్ మాట్లాడుతూ దేశంలో పరిస్థితులను చూస్తుంటే ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూన్న వారి పక్షాన ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాడుతున్న జర్నలిస్టులను కాంట్రాక్టు గుండాలు అతికిరాతకంగా హత్య చేసిన సెప్టిక్ ట్యాంక్ లో పడివేసి గుర్తుపట్టలేనంతగా అతని మృతదేహాన్ని చిద్రం చేసినా కూడా అక్కడి ప్రభుత్వం కనీసం ఆయా దోపిడీ కాంట్రాక్టర్లపై చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటని, ఇది చాలా దుర్మార్గమైన చర్యగా ఖండిస్తూ జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ పై దాడి చేసిన ఆ అవినీతి గుండాలపై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీఎఫ్ జిల్లా కోకన్వీనర్ విజయ్ కృష్ణ, విద్యార్థి నాయకులు మర్రి మహేష్, యాదగిరిలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని, వాక్ స్వాతంత్రపు స్వేచ్ఛను కాపాడవలసిన అధికారులు, ప్రభుత్వ నాయకులు కాంట్రాక్టు దోపిడీదారులకు వత్తాసు పలుకుతూ ప్రశ్నించిన వారిపై దాడులకు దిగుతూ, హత్యలకు గురిచేస్తున్న ప్రభుత్వాలు స్పందించకపోవడం సిగ్గుచేటని వారన్నారు. అలాగే ఈ యొక్క కార్యక్రమంలో భువనేశ్వర్, అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి కల్యాణోత్సవంలో కుడా ఛైర్మన్ దంపతులు



**విశ్వంభర, వరంగల్:** ఉత్తర తెలంగాణలో సుప్రసిద్ధ కొత్తకొండ భద్రకాళీ సమేతా వీరభద్రస్వామి కల్యాణోత్సవానికి వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఉత్సవ మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కల్యాణ క్రతువు పూర్తయ్యేంతవరకు ఆలయంలోనే గడిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కిషన్ రావు, ఎంపీపీ అనిత, పీసీసీ సభ్యులు బొమ్మనపెల్లి అశోక్ రెడ్డి, సర్పంచ్ ప్రమీల, ఎంపీటీసీ రాజమణి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వల మోడల్ స్కూల్ నందు ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

– ప్రిన్సిపాల్ పరిమి నవీన్



**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల తెలంగాణ మోడల్ స్కూల్ నందు 6 నుండి 10 వ తరగతి వరకు ప్రవేశానికి దరఖాస్తులు ఈ నెల 6 వ తేది నుండి ఫిబ్రవరి 28 వరకు స్వీకరించబడతాయి. ఈ దరఖాస్తులు ఆన్లైన్ ద్వార మాత్రమే చేసుకోవాలి. ప్రవేశ పరీక్ష ద్వార 6 వ తరగతి లో 100 సీట్లు 7 నుండి 10 తరగతులలో ఖాళీ సీట్లు భర్తీ కానున్నాయి. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13 న 6 వ తరగతి వారికి ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 7 నుండి 10 వ తరగతి వారికి 2 గంటలనుండి 4 గంటల వరకు స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్లో నిర్వహించడం జరుగుతుంది. దీనితో అత్యాధునిక సైన్స్ ల్యాబ్ లు, కరాటే క్లాసులు విశాలమైన తరగతి గదులు, సౌకర్యవంతమైన టాయిలెట్స్, అహలాధాకరమైన గార్డెన్ వంటి అదనపు సౌకర్యాలతో, కార్పొరేట్ హంగులతో పాఠశాల నిర్వహణ జరుగుతుంది. ఇంగ్లిష్ మీడియంలో అనుభవం ఉన్న టీచర్స్ తో విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, ఏకరూప దుస్తులు, మధ్యాహ్నం భోజనం, వృత్తి విద్యా కోర్సులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి.

## విద్యార్థులు విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి




**విశ్వంభర, వరంగల్:** విద్యార్థులు విద్యకు అధిక ప్రాధాన్య ఇస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ప్రముఖ మోటివేటర్ కం సైకాలజిస్ట్ గంప నాగేశ్వరరావు అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధి 55వ డివిజన్ భీమారం లోని ఎంటీఆర్ గార్డెన్ లో శివాని బాలుర కళాశాలల ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ మోటివేటర్ సైకాలజిస్ట్ గంప నాగేశ్వరరావు, శివాని కళాశాలల సెక్రెటరీ కరెస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి, డైరెక్టర్లు వల్లాల చంద్రమోహన్, వి రాజ్ కుమార్, రమేష్, మురళీధర్, సంతోష్ రెడ్డి, సురేష్ లు హాజరై మొదటగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోటివేటర్ గంప నాగేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదివితే ఉన్నత ఫలితాలు సాధించవచ్చు అన్నారు. అనంతరం శివాని కళాశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో బాలుర విద్యార్థులు అన్ని రంగాలలో ఉన్నత అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఓడిపోతే గెలవడం నేర్చుకోవాలి, చెడిపోతే ఎలా బాగుండాలో నేర్చుకోవాలి, సమాజంలో గెలుపును ఎలా పట్టుకోవాలో తెలిసిన వాడికంటే ఓటమిని ఎలా తట్టుకోవాలో తెలిసిన వాడే గొప్పవాడని అన్నారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తిలో లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి



విశ్వంభర, ఇనుగుర్తి: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి నిర్వహించారు. సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్నతో పాటు పలువురు గ్రామపంచాయతీలోని ఎల్బీ శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శాస్త్రి దేశానికి ప్రధానిగా అవినీతి రహిత, నిస్వార్థ సేవలందించిన నాయకుడని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి సుధీర్, బేతమల్ల మనోజ్, బేతమల చంద్రయ్య, గండు నాగయ్య, పప్పుల వెంకన్న (టీచర్) మోటమారి యాకసాయిలు, పరుపాటి దేవేందర్, గండు రమేష్, నాగెల్లి సైదులు, పసునూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం శంకుస్థాపన



**విశ్వంభర, హుస్నాబాద్:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం లో మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. 10 వ వార్డు జీ ఆర్ రెడ్డి కాలని లో 50 లక్షలతో సీసీ రోడ్ల, మురికి కాలువల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశాడు. ముంపు గ్రామాల బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో సమస్యలన్నింటిని పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. కాలని రోడ్లు నిర్మాణానికి ప్రత్యేకంగా 10 లక్షలు ఇస్తున్నామని, కాలని లో త్వరలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆరోగ్యం, వ్యవసాయానికి మా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. మహిళల ఆర్థిక వృద్ధి సాధించడానికి కొన్ని ఇంట్లో కూర్చొని చేసే పనులు ఉన్నాయని. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్మన్ ఆకుల రజిత వెంకన్న, సింగిల్ విండో ఛైర్మన్ శివయ్య, కౌన్సిలర్లు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ ఛైర్మన్ చందు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




**విశ్వంభర, హైదరాబాద్:** బర్కత్ పుర లోని రెడ్డి ఉమెన్స్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ. బాల కిష్ట రెడ్డి, చైర్మన్, తెలంగాణ ఉన్నత విద్య మండలి, ప్రొ. శశికాంత్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ విచ్చేశారు. బలకిష్టా రెడ్డి వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందచేసారు. విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ, బాలకిష్టా రెడ్డి ఆడపిల్లలు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని, తమకు వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి అని నవ భారత నిర్మాణంలో తమదైన శైలిలో ఎన్నో అంశాల మీద వారి ఏకాగ్రత కేంద్రీకరించి బంగారు తెలంగాణను సాధించడానికి దోహద పడాలని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శశికాంత్ ఆడపిల్లలను కళాశాల వివిధ రకాలుగా తీర్చిదిద్దుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రెడ్డీ ఉమెన్స్ కళాశాల సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపల్ అచ్యుత దేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 24న దివ్యాంగుల చలో ఢిల్లీ కార్యక్రమం



**విశ్వంభర, హైదరాబాద్:** దివ్యాంగుల సమస్యల సాధనకై ఫిబ్రవరి 24న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దివ్యాంగుల సంఘం జాతీయ అధ్యక్షుడు వల్లభనేని ప్రసాద్ అన్నాడు. శనివారం నల్లకుంటలో దివ్యాంగుల సంస్థ రాష్ట్ర నాయకుడు కాటమోని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో సంఘం కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వల్లభనేని ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు దివ్యాంగులపై చిన్నచూపు చూపుతున్నారని దివ్యాంగుల సమస్యలను పట్టించుకోవడంలేదని చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని భారీ ఎత్తున చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలిరావాలని దివ్యాంగులకు పిలుపునిచ్చాడు. దివ్యాంగుల 41 సమస్యల సాధనకై ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపాడు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు భారతి పలువురు డీ.ఏస్.డీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం



**విశ్వంభర, తంగళ్ళపల్లి:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని స్థానిక మార్కండేయ గుడి వద్ద పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్ర పటాలకు పాలభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడో నెంబర్ జీవో ద్వారా రాష్ట్రంలో పద్మశాలీలకు నేతన్న భరోసా కింద మూడు పథకాలు తీసుకొచ్చి రాష్ట్రంలో పద్మశాలీలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి వారి అభివృద్ధికి ఎంత కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి మంత్రులకు పాలాభిషేకం చేయడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మొర రాజు, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపల్లి ఆనందం, తెలంగాణ పద్మశాలి ఐక్యవేదిక రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మహేష్, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు భీమని అశోక్, పద్మశాలి కార్యవర్గ సభ్యులు మేన శంకర్, గంగాధర్, కాంగ్రెస్ నాయకులు సుద్దాల శ్రీనివాస్, లక్ష్మీనరసి నారాయణ, గంగాధర్, కోడం శ్రీధర్, చేనేత మరమగ్గాల కార్మికులు మరియు అనుబంధ సంఘాల కార్మికులు, పద్మశాలీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

– లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు




**విశ్వంభర, హనుమకొండ:** హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు హాసన్పర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ 26 మంది లబ్ధిదారులకు శనివారం 26 లక్షల 3వేల 16 రూపాయల విలువగల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం నిలుస్తుందని తెలిపారు. ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. ఐనవోలు మండల పరిధిలో ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు వసూలు చేసినా, నా దృష్టికి తీసుకువస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాననీ, ఎవరికి ఒక రూపాయి కూడా ఇవ్వద్దని, అర్హులను ఎంపిక చేసి కచ్చితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం ద్వారా ఏడాదికి 12,000 రూపాయలు అందిస్తుంది. 10 ఏళ్లలో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు మన ప్రభుత్వం జనవరి 26 తర్వాత కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వచ్చే కొత్త సంవత్సరం నాటికి మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన తులం బంగారం గ్యారెంటీ కూడా అమలులోకి రావాలని కోరుకుంటున్నాను అన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఏఎంజీ వైస్ ఛైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రం నరసింహ రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, 65 డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తోకల లక్ష్మారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మంద రాజు, ఎల్ఐసీ వెంకన్న, మాజీ సర్పంచ్ మదన్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు జోరిక పూల, బత్తుల స్వాతి, మాజీ మండల యూత్ అధ్యక్షుడు సౌరంచరణ్, కనపర్తి కిరణ్, గొర్రె కిరణ్, భగత్, భూక్యా రాజు, పొన్నాల రఘు, వీసం సురేందర్ రెడ్డి, హాసనపర్తి మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో రోగనిర్ధారణ పరీక్షలు

డాక్టర్ గందే శ్రీలత, డాక్టర్ ఓం ప్రకాష్ వెల్లడి



**విశంభర, హనుమకొండ:** సిటీ హాయిగా పరికరాలతో అందరికీ అందుబాటులో రోగనిద్ధాం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆదర్శ డయాగ్నస్టిక్స్ ఇమేజింగ్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ ఓం ప్రకాష్ ప్రముఖ న్యాయవాది గందె శ్రీలతలు తెలిపారు. హనుమకొండ ములుగు రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదర్శ డయాగ్నోస్టిక్స్ ఇమేజింగ్ సెంటర్ ను ఓం ప్రకాష్ మాతృమూర్తి గందే చంద్రకళ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రకాల ఆర్మోన్ పరీక్షలతో పాటు రోగ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక రాయితీని 10 శాతం నుంచి 20 శాతం వరకు డిస్కౌంట్ ఉంటుందని వారు తెలిపారు. ఇకనుంచి హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదని ఇక్కడే అన్ని సౌకర్యాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. తమ డయాగ్నస్టిక్ సెంటర్లో ముఖ్యమైన రోగనిర్ధారణ పరీక్షలు బోన్ మోర్, అల్ట్రాసౌండ్, ఈసీజీ, ఎక్స్రే హార్మోన్స్ తదితర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రారంభోత్సవంలో మాజీ కూడా ఛైర్మన్ డాక్టర్ పోలా నటరాజ్, డాక్టర్ గందె అక్షయ్, డాక్టర్ గందే ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో




**విశ్వంభర, మహబూబాబాద్:** మహనీయులు వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా వడ్డే ఓబన్న నిర్వహించిన పాత్ర, ఆయన జీవిత చరిత్రను జిల్లా వెనుకబడి తరగతుల అధికారి చదివి వినిపించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు. తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. మహనీయులు చేసిన గొప్ప పనులను స్మరిం చుకోవడం వల్ల వారు అందించిన స్ఫూర్తి, విలువలు తెలుస్తాయని అన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రి టిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. స్వార్థ ప్రయోజనాలతో బతికే సమాజంలో ఆనాటి కాలంలోనే ఆయన నిస్వార్థంగా మంచి విలువలను పాటిస్తూ దేశం కోసం పోరాటం చేశారని అన్నారు. ఓబన్న నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం చేస్తూ గడిపారని ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి నరసింహస్వామి, జెడ్పీటీసీ ఈ ఓ పురుషోత్తం, మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాసరావు, వడ్డెర సంఘం జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పలువురు బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అసౌకర్యాలకు నెలవుగా సామాజిక ఆస్పత్రి

**విశ్వంభర, మహాదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రి అసౌకర్యాల నెలవుగా మారింది. ఆసుపత్రిలో ఒక వైపు మూగజీవాలు స్వైర విహారం చేస్తుండగా, మరో వైపు డాక్టర్ల కొరత వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాటారం సబ్ డివిజన్ కు పెద్ద దిక్కుగా ఉన్న ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సరిగా విధులు నిర్వహించడం లేదని అనేక ఆరోపణలు ఉన్నాయి. సబ్ డివిజన్ తో పాటు పక్కనే ఉన్న మహారాష్ట్ర చత్తీస్గఢ్ ల నుండి రోగులు సైతం ఈ ఆసుపత్రికి తరచుగా వస్తుంటారు. ఆస్పత్రికి కాంపౌండ్ వాల్ లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు కుక్కలు పందులు ఆసుపత్రిలో దర్శనమిస్తుండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఎమ్మార్పీఎస్ నాయకులు సైతం ఎన్నోసార్లు అందజేసిన ఆసుపత్రిని పట్టించుకునే నాధుడే కరువయ్యారు. రెండు రాష్ట్రాల గ్రామాలు, 5 మండలాలకు పెద్ద దిక్కుగా ఉన్న ఆస్పత్రికి వైద్యుల కొరత తో పాటు, ఉన్న వైద్యులు సైతం సరిగా విధినిర్వహణలో లేకపోవడం శాపంగా మారింది. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ చంద్రశేఖర్ పలుమార్లు కాంపౌండ్ వాల్ కోసం కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లగా కలెక్టర్ సానుకూలంగా స్పందించాడాని వివరించారు. ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, అనస్తేషియా, చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ లేరని వారిని భర్తీ చేస్తే సేవలు అందిస్తామని తెలిపారు. సాధ్యమైనంతవరకు నార్మల్ డెలివరీలు చేస్తున్నామని ఒకవేళ ఆపరేషన్ అవసరమైతే భూపాల్ పెల్లికి పంపిస్తున్నామని అన్నారు. పెద్దదిక్కుగా మారిన ఆస్పత్రికి వెంటనే వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



## నేడు జర్నలిస్టులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు



**విశ్వంభర, కూకట్‌పల్లి:** జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు ఓ ప్రకటనలో తెలిపారు. బందారు అస్పత్రి ఆధ్వర్యంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుశ్రుత్ పర్యవేక్షణలో వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ప్రస్తుత రోజుల్లో చాలామంది జర్నలిస్టు వృత్తిపరమైన ఒత్తిడిలకు లోనై గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత గుండె సంబంధిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉచితంగా ఈసీజీ, 2డి ఈకో, ఆర్ బీ సీ లతోపాటు అవసరమైన ఇతర వైద్య పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. వివేకానంద నగర్ లోని బందారు ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. జర్నలిస్టులు దీనిని సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలను చేయించుకోవాలని కోరారు.

## ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



**విశ్వంభర, హైదరాబాద్:** ముషీరాబాద్ నియోజకవర్గం బాగ్ లింగంపల్లి మదర్ డైరీ పార్క్ లో చిల్డ్రన్స్ పార్క్ ను ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్, రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ రవి చారి ప్రారంభించారు. శాసనసభ్యులు ముఠా గోపాల్ మాట్లాడుతూ ఆరోగ్యం పై ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలన్నారు. రోజు ఒక గంట వ్యాయామానికి కేటాయించాలని, పిల్లలకు చదువు తో పాటు ఆరోగ్యం పై అవగాహన కలిపించాలని తెలిపారు. రోజు పిల్లలను ఆడించాలని, వారిని ఆడుకునే విధంగా ప్రోత్సహించాలన్నాడు. పార్క్ శుభ్రత అందరి భాద్యత అని పార్క్ అసోసియేషన్ వారికి సూచన చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శంకర్ ముదిరాజ్, బబ్లు, పార్క్ ప్రెసిడెంట్ రత్నాకర్ రెడ్డి, సుందరయ్య పార్క్ ప్రెసిడెంట్ నిరంజన్, రమేష్ రెడ్డి, నాగభూషణం, రాజశేఖర్, రాజు, శైలజ, కూరగాయల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కక్కిరేణి బ్రిడ్జికి ప్రారంభోత్సవం ఎప్పుడు?



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, కక్కిరేణి గ్రామంలో గత 8 సంవత్సరాల క్రితం ఆసిఫ్ నెహర్ రాచ కాలువ పైన పురాతన కట్టడంతో ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో, దీనిపై నూతన బ్రిడ్జి నిర్మిస్తామని 2017లో కోటి 90 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేశారు. సంవత్సర కాలంలో బ్రిడ్జిని పూర్తి చేశారు. ప్రారంభించడానికి అడ్డుగా సమాధులు ఉన్నాయని గత ఐదు సంవత్సరాలుగా వాయిదా వేసుకుంటూ కాలయాపన చేస్తున్నారని, బ్రిడ్జికి సంబంధించిన ఏఈ లేదా ఏడి అధికారులు స్పందించి, సమాధుల సంబందితులను పిలిపించి, పరిష్కారం చేసి వెంటనే ఈ బ్రిడ్జిని ప్రారంభించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారని కక్కిరేణికి చెందిన సామాజిక కార్యకర్త వేముల సైదులు తెలిపారు.

## సెలవుల సమయంలో పిల్లలపై ఓ కన్నేసి ఉంచండి

**– ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



**విశ్వంభర, మహబూబాబాద్:** పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని అయన అన్నారు. పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దని, ఈత నేర్పించాల్సిన అవసరమైతే తామే స్వయంగా వారికి తోడుగా వెళ్లలని అన్నారు. మైనర్ లను బైక్ నడపమని చెప్పొద్దు, పిల్లలకు బైక్ తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలి. పిల్లలకు ఆసక్తి గల ఆంశాలపై (డ్యాన్సు, సంగీతం) అవసరమైన శిక్షణ ఇప్పించాలి అని ఎస్పీ కోరారు.

## రోడ్ సేఫ్టీపై పోలీస్ అవగాహన



**విశ్వంభర, నెల్లికుదురు:** జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు పురస్కరించుకుని మండల కేంద్రం నెల్లికుదురులో ఎస్ఐ చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు శనివారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్ఐ సూచనలిస్తూ భద్రత ప్రతి వ్యక్తి బాధ్యత అన్నారు. హెల్మెట్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దన్నారు. మద్యం తాగి డ్రైవ్ చేయొద్దని, సెల్ఫోన్ వాడొద్దని, సీట్ బెల్ట్ ధరించాలని, వేగంగా నడపొద్దని, రోడ్ల పైన వాహనాలను నిలుపొద్దని చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్ఐ గుంటుక యాకయ్య, మహిళా కానిస్టేబుల్స్ ఎం.శిరీష, కె.రమ పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపు కోసం వికలాంగులు దేశ వ్యాప్త ఉద్యమం



**విశ్వంభర, రామన్నపేట:** కేంద్ర ప్రభుత్వ వికలాంగుల కనీస పెన్షన్ 300 నుండి 5000 లకు పెంచాలని, ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఇచ్చి, 200 రోజులు పని దినాలు కల్పించాలని, దేశవ్యాప్త ఉద్యమం చేస్తున్నామని, ఫిబ్రవరి 10న వేలాది మంది వికలాంగులతో ఛలో ఢిల్లీ-వికలాంగుల మహాధర్నా నిర్వహిస్తున్నామని ఎన్.పి.ఆర్.డి యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ తెలిపారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని ఎన్.పి.ఆర్.డి కార్యాలయంలో మండల అధ్యక్షులు బలుగూరి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ చలో-ఢిల్లీ వికలాంగుల మహా ధర్నా కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ 5,000 లకు పెంచాలని, అంత్యోదయ రేషన్ కార్డ్స్, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్స్ ఇచ్చి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో 2011 నుండి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం 300 రూపాయలు మాత్రమే చెల్లిస్తుందని, నిత్యావసర సరకుల ధరలు 300 రేట్లు పెరిగినాయని, కానీ పెన్షన్స్ మాత్రం పెంచకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, ధరల పెరుగుదల సూచికి పెన్షన్స్ అనుసంధానం చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పతకాన్ని వికలాంగులందరికి వర్తింపచేయాలని, రాజస్థాన్ రాష్ట్రం మాదిరిగా పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలని, 2015 డిసెంబర్ 3న ఆర్భాటంగా ప్రధాన మంత్రి ప్రారంభించిన సుగమ్య భరత్ అభియాన్ పథకం అమలు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిధుల కేటాయింపులో కేంద ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, ఫలితంగా 2024 సంవత్సరం పూర్తివుతున్నా లక్ష్యాన్ని చేరుకోలేక పోయామని, కేంద్ర ప్రభుత్వం అసమర్ధత వలన 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం, 2017మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్, 2007 ఐక్య రాజ్య సమితి హక్కుల ఒప్పంద పత్రం, నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్ వంటి కీలక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని, 2016 ఆర్.పీ.డి చట్టానికి సవరణ చేయడానికి విడుదల చేసిన గెజిట్ ను రద్దు చేయాలని, 2016 ఆర్.పీ.డి చీఫ్ కమిషనర్, నేషనల్ ట్రస్ట్ కు 10 ఏండ్ల నుండి ఛైర్మన్లను నియమించడం లేదని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అందని ద్రాక్షగా మారుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటికరణ వలన వికలాంగులు రిజర్వేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుంది. వివాహంతో సంబంధం లేకుండా వికలాంగులకు అంత్యోదయ, అన్న యోజన కార్డులు జారీ చేయాలని, అన్ని రకాల రైల్లలో వికలాంగుల ప్రయాణ రాయితీ సౌకర్యాన్ని పునరుద్దరించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులు రాయితీలను పొందేందుకు యూ.డి.ఐ.డి కార్డునే గుర్తింపుగా పరిగణించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.పి.ఆర్.డి జిల్లా ఉపాధ్యక్షులు బలుగూరి ఆంజనేయులు, ఎన్.పి.ఆర్.డి మండల కార్యదర్శి గిరికల లింగస్వామి, మండల ఉపాధ్యక్షులు నాగు నరసింహ, పున్న శ్రీధర్, నోముల రవివర్మ, కస్తూరి చంద్రశేఖర్, నోముల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టుకున్న పోలీసులు



**విశ్వంభర, తంగళ్ళపల్లి:** తంగళ్ళపల్లి మండల అంకిరెడ్డిపల్లి గ్రామంలో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిని తంగళ్ళపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఖచ్చితమైన సమాచారం మేరకు తంగళ్ళపల్లి ఎస్ఐ రామ్మోహన్ పీసీ నరేందర్ తో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అంకిరెడ్డిపల్లి శివారులోకి వెళ్లగా అక్కడ ఒక ఆటో అనుమానస్పదంగా కనిపించగా పోలీసు ఆధ్వర్యంలో చెక్ చేయగా అప్పి ఆటో నెంబర్ %ూౄా 23 బ% 6446 వాహనంలో పీడీఎస్ రైసు ఉండడం గుర్తించామని తెలిపారు. వారిని ఆరా తీయగా డ్రైవర్ పేరు వారణాసి నరేష్ తండ్రి కనకయ్య వయసు 26 కులం బెడ బుడగ జంగాలవారని ఊరు బదనకల్ అని పలు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ రేషన్ బియ్యాన్ని సేకరించి దుబ్బాక చెందిన విభూది రాజేష్ కి అమ్ముతానని తెలియజేశారు. అదే సమయంలో మరో వాహనంలో తరిస్తుండగా పోలీసులు పట్టుకోగా ఆటో నెంబర్. టాటా యోధ వాహనంలో 8 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని, అలాగే ఆటోలో అక్రమంగా పీడీఎస్ రైసును తరలిస్తూ దందా నిర్వహిస్తున్న విభూదిని రమేష్ ని ఆరా తీయగా పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేస్తానని ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. వెంటనే పలు విషయాలపై విచారించి అతనినీ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని కొన్నా, అమ్మినా చట్టపరమైన కఠించిన చర్యలు తీసుకుంటూ అట్టి బియ్యాన్ని సీజ్ చేసి కేసును నమోదు చేసి ప్రభుత్వ ఆదేశాల మేరకు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని జైలుకు తరలించడం జరుగుతుందన్నారు. అలాగే ఎవరైనా గ్రామాల్లో ఇలాంటి అక్రమ దందాలకు పాల్పడితే తగిన సమాచారం ఇవ్వాల్సిందిగా గ్రామ ప్రజలను తంగళ్ళపల్లి మండల ఎస్ఐ రామ్మోహన్ తెలియజేశారు. ఇకముందు అయినా అక్రమార్కులు తమ చేసే పనులు, పద్ధతులను మార్చుకోవాలని తెలియజేశారు. లేని ఎడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్న పోలీస్ అధికారులను, సిబ్బందిని ఎస్ఐ అభినందించారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు



**విశ్వంభర, తంగళ్ళపల్లి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శ్రీ సరస్వతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశికి ప్రవేశించడం మూలంగా పండుగ జరుపుకోవడం జరుగుతుందని దక్షిణాది నుంచి ఉత్తరాయణం సూర్యుడు ప్రవేశించడం మూలంగా చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని భోగి మంటలు కాల్చడం జరుగుతుందని పాత ఆలోచనలకు స్వస్తి చెప్పి కొత్త ఆలోచనలకు నూతన ఆలోచనలు స్వీకరించాలని చెప్పే పండుగ అని ఇంటి ముందు ముగ్గులు వేయడం జరుగుతుందని ముగ్గుల యొక్క ప్రత్యేకత బయట ఇంటి ముందు పిండి ముగ్గులు వేయడంతో మధ్యలో ఆవుపేడతో చేసినటువంటి రేగి పండ్లను నవధాన్యాలను ఇంటి ముందు కడప పైన ఉంచడం జరుగుతుందని, ఇంటి లోపలికి క్రిమి కీటకాలురాకుండా సంరక్షణ చేయడం జరుగుతుందని, హరిహరదాసులు, గంగిరెద్దుల వాళ్లు రైతు దగ్గరికి వచ్చి దానం చేయండని అడగడం జరుగుతుందని తెలిపారు. రైతులు పండించిన దాన్యమంతా ఇంటి లోపల ఉంటుంది. సంక్రాంతి రోజున పిండి ధాన్యాలతో చేసినటువంటి గారెలు సకినాలు కారపూసలాంటివి చేయడం జరుగుతుందని, శరీర ఉష్ణోగ్రతను తట్టుకునే విధంగా ఈ వంటలు చేసుకోవడం జరుగుతుందని, అదే రోజు మాంసాహార కుటుంబ సభ్యులతో భుజించడం జరుగుతుందని, మూడవరోజు కనుమ ఆరోజు పశువులకు నూనెతో స్నానం చేయించి వాటిని కడిగి వాటి కొమ్ములకు నూనెతో రాసి వాటి కడుపులోకి నూనెను తాగించడం జరుగుతుందని కనుమ రోజున పశువులను మంచిగా చూసుకుంటూ కనుమ ప్రత్యేకతను చాటుకుంటారని, అలాగే ఈరోజు శుభోదయం పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అందులో ఏం డోంట్ బీ అడి కేత్త్. అనే అంశానికి మొదటి బహుమతి ఇవ్వడం జరిగిందని, రెండో బహుమతి జార్జ్ లేక్ గ్రూప్ కి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపల్ మాధవి లతా రెడ్డి, ఇన్చార్జి పద్మశ్రీ, సరిత, కవిత, కీర్తన, వాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ ప్రతి ఇంట్లో వెలుగులు నింపాలి

**– కార్పొరేటర్ రాధ ధీరజ్ రెడ్డి**



**విశ్వంభర, ఎల్బీనగర్:** సంక్రాంతి పండుగ ప్రతి ఇంట్లో సంతోషాన్ని, వెలుగులు నింపాలని ఆర్కే పురం కార్పొరేటర్ రాధ ధీరజ్ రెడ్డి అన్నారు. శనివారం రామకృష్ణాపురం రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ రామకృష్ణపురం మహిళా మండలి ఆధ్వర్యంలో ముగ్గుల (రంగవల్లి) ఫోటీలకు ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ రాధ ధీరజ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి లు ముఖ్యఅతిథిలుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ పండుగలను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు. సంక్రాంతి పండుగ అంటేనే భోగి మంటలు, ముగ్గుల పోటీలు, బొమ్మల కొలువు అని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి విజేత వైశాలికి రూ. 10,000 ల విలువైన వెండి, రెండవ బహుమతి విజేత కావ్య కు రూ. 5,000 విలువైన వెండి, మూడవ బహుమతి విజేత సాయి సునీత 3,000 విలువైన పట్టు చీర ను అందచేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాయికుమార్, సెక్రటరీ శ్యాంసుందర్ రావు, కోశాధికారి గట్టు హరీష్, జాయింట్ సెక్రటరీ హేమాద్రి శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, మహిళా మండలి సభ్యులు విద్య రెడ్డి, కల్పన, లలిత, జ్యోతి, శిల్ప అజయ్, ప్రియాంక, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో మాదిగలకు అవకాశం ఇవ్వాలి



**విశ్వంభర, హైదరాబాద్:** బర్కత్పురా సామాజిక భవన్ తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యఅతిథిగా క్రాంతికర్ పోకల కిరణ్ మాదిగ పాల్గొన్నారు. మాట్లాడుతూ రాబోయే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు దోపిడిదారులకు విద్యాసంస్థలను స్థాపించి పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని చెరుకు రసంలా ఫీజుల రూపంలో తాగే వ్యక్తులను కాకుండా నిజాయితీగా అట్టడుగు స్థాయి నుంచి అనేక కష్టాలు అవమానాలు అలచివేతల నుంచి ఎదిగి, ఒక ఉన్నత స్థాయికి వచ్చినటువంటి ఉన్నత విలువలు కలిగినటువంటి గొప్ప మానవతావాదులను ఎంపిక చేయవలసిందిగా అన్ని పార్టీలకు విజ్ఞప్తి, డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇదే క్రమంలో ప్రధానంగా అత్యంత వెనుకబడిన సామాజిక వర్గమైన మాదిగ ఉపకులాలకు ఈ యొక్క ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహా మండలి జాతీయ సమన్వయకర్త గొల్లపల్లి దయానంద, మోచి సంఘర సంఘం రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ ప్రేమ్ రాజు, మాదిగ సంఘాల మహాకూటమి గౌరవ సలహాదారులు నంది కొండలరావు మాదిగ, మహిళా నాయకురాలు పుష్పాంజలి మాదిగ, జగదీష్ మాదిగ, సుమన్ ముదిరాజ్, కూటమి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కొండూరు రాజు మాదిగ, హైదరాబాద్ ఇన్చార్జి పుంజర్ల సుధాకర్ మాదిగ, హైదరాబాద్ అధ్యక్షులు తాడెం బాలస్వామి మాదిగ, సికింద్రాబాద్ అధ్యక్షులు బాలరాజ్ మాదిగ, సికింద్రాబాద్ ఇన్చార్జి జనార్దన్ బాబు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన సిరిగిరిపురం బీజేపీ నాయకులు



**విశ్వంభర, మహేశ్వరం/తుక్కుగూడ:** మహానగరం మహేశ్వరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కే ఎల్ ఆర్ ఆధ్వర్యంలో తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామం నుంచి బీజేపీ నాయకులు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ లో చేరారు. వీరందరికీ మూడురంగుల కండువాలు కప్పి పార్టీలోకి కేఎల్ఆర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా కే ఎల్ ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ లో చేరిన సీనియర్ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. నాలుగో పట్టణంగా అభివృద్ధి చెందుతున్న మహేశ్వరం నియోజకవర్గంలో అన్ని పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేలా ప్రపంచ స్థాయి అగ్రశేణి విద్యాసంస్థలను తెస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఫోర్త్ సిటీ సహా నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తున్నారని కే ఎల్ ఆర్ చెప్పారు. ఇల్లు, రేషన్ కార్డులను అర్హులకు అందేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని లక్ష్మారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహాగౌడ్, జి.శ్రీను, కొమరయ్య సహా కొత్తగా పార్టీలో చేరిన చిట్టె మల్లేష్, వెంకటేష్, బాలరాజు, శ్రీను, రాఘవేందర్, గణేష్, మహేందర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు జీపీ కారోబార్లు పాలాభిషేకం



**విశ్వంభర, నెల్లికుదురు:** ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే నెల నెల 5వ, తేదీ లోపు గ్రామపంచాయితీ కారోబార్లకు, సిబ్బందికి అకౌంట్‌లో వేతనాలు వేస్తామని సీఎం ప్రకటించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే మురళీ నాయక్ సంయుక్త చిత్రపటానికి కారోబార్లు పాలాభిషేకం చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దూబర్ల సాయిలు యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో ఆఫీస్ వద్ద శనివారం యూనియన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాములు, గుగులోతు సునీల్ ల తో పాటు పలువురు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న తమకు ఆ కాస్త వేతనమైనా నెల నెల చెల్లిస్తామనడం సంతోషదాయకమని సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కారోబార్లు శ్రీనివాసు, వాలేరు నరేందర్ నరేష్, యాకూబ్ పాషా, యాకాలు, రవి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర చేపట్టిన శ్రీరామ భక్తులు



**విశ్వంభర, జూలూరుపాడు:** ధనుర్ మాసాన్ని వ్ర్ర ర స్క రి ం చ్ర కొ ని జూలూరుపాడు, వెంగనపాలెం గ్రామాలకు చెందిన భక్తులు శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి సన్నిధికి పాదయాత్రగా తరలి వెళ్లారు. మండల కేంద్రంలోని సుమారు 250 మంది భక్తులు ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల పరిధిలోని నాచారం గ్రామంలో శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు జూలూరుపాడు నుంచి పాదయాత్రగా తరలి వెళ్లారు. స్థానిక రామాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ పాదయాత్ర చేపట్టారు. ఆయోధ్యలో శ్రీ రామ మందిరం నిర్మాణం సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా ఈ పాదయాత్ర ప్రారంభించామని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఈ పాదయాత్ర నిర్వహిస్తామని గ్రామం సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు భక్తులు పేర్కొన్నారు.

## పండుగలు సాంప్రధాయానికి ప్రతీకలు

**– సెక్రటరీ సుదర్శన్ రెడ్డి**




**విశ్వంభర, ఎల్బీనగర్:** పండుగలు సాంప్రధాయానికి ప్రతీకలు అని శివాని మహిళా కళాశాల సెక్రెటరీ, కరెస్పాండెంట్ వేదిరే సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తపేటలోని కళాశాల లో సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి వేసిన భోగి మంటలు, ముగ్గుల పోటీలు, బొమ్మల కొలువు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి పండుగను విద్యార్థినులకు తెలియజేసే విధంగా నిర్వహిస్తుంటామని తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి ఇంట్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన చైర్ పర్సన్ హేమలత



**విశ్వంభర, మహేశ్వరం:** తుక్కుగూడ మున్సిపాలిటీలోని 9వ వార్డులో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్ ప్రారంభించారు. మున్సిపాలిటీని అన్నిరంగాలలో అభివృద్ధికి కృషి చేస్తామని చైర్ పర్సన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శివకుమార్ గౌడ్, జపాల భావన సుధాకర్, గిరిగే దేవేందర్, నాగిళ్ళ శేఖర్, బీజేపీ నాయకులు, కాలని పెద్దలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిది పేదలకు ఎంతో ఉపయోగం

**– మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



**విశ్వంభర, మీర్‌పేట్:** ముఖ్యమంత్రి సహాయ నిది పేదలకు ఎంతో ఉపయోగం అని మాజీమంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ నంది హిల్స్ కి చెందిన పుష్పలతకు రూ. 12,000 లు, విష్ణు మూర్తి కి రూ. 33,000 లు, లక్ష్మమ్మకు రూ. 28,500 లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయ నిది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కామేష్ రెడ్డి, 9 వ డివిజన్ ఇన్చార్జి రామిడి నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, తన్నీరు రంగారావు, రమేష్, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘాలకు పవర్ స్ప్రేయర్లు పంపిణీ



**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఏర్పాటుచేసిన భారత్ వికాస్ పరిషత్ కార్యక్రమంలో భాగంగా అధామ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో రైతులకు 11 గ్రామాల రైతు సంఘాలకు ఉచితంగా పవర్ స్ప్రేయర్లు పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన చేసి, జనగణమన గీతాన్ని పాడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు దాసుగారి సతీష్ గౌడ్ , విశిష్ట అతిథిగా డాక్టర్ రవీందర్ హాజరయ్యారు. మానుకోట జిల్లా అధ్యక్షులు బీవీపీ డాక్టర్ నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ రైతులను సంఘటిత పరచడం మరియు సోదర భావం పెంపొందించడం కోసం , కొంతమంది రైతులను సమూహంగా ఏర్పరిచి వారికి పవర్ స్ప్రే ల ని పంపిణీ చేశామన్నారు. అలాగే భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి వివిధ సేవా కార్యక్రమాలు విద్యార్థులలో దేశ భక్తిని, నైతిక విలువలు పెంపొందించేందుకు జాతీయ బృందగీతల పోటీలు, భారత్ కో జానో క్విజ్ పోటీల నిర్వహణ, అనీమియా ముక్తభారత్, సాయిల్ టెస్టింగ్ పరికరాల సప్లై ,వికలాంగ సహాయక యోజన మరియు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల గురించి భారత్ వికాస్ పరిషత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి సేవల గురించి వివరించారు. బీవీపీ సేవలను ప్రతి ఒక్కరు తప్పకుండా సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు . భారత్ వికాస్ పరిషత్ సౌత్ ఇండియా రీజినల్ సెక్రటరీ వివి నాగేందర్ మాట్లాడుతూ సమగ్ర గ్రామీణ వికాస్ ప్రాజెక్టుల గురించి వివరించారు.విశిష్ట అతిథి డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా అధైర్య పడకుండా ఎటువంటి కష్టనష్టాలు నైనా ఎదుర్కొని మానసిక సంసిద్ధత తో ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉండాలని ధైర్యం చెప్పి మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ ప్రధాన కార్యదర్శి ఓబిలి శెట్టి రామకృష్ణ, కోశాధికారి జై ప్రకాష్ లోయ, కార్యక్రమ కన్వీనర్ ఆవుల శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు ప్రభాకర్ రెడ్డి, గణేష్ , కృష్ణ, మానుకోట శాఖ సభ్యులు ముదిగొండ విశ్వనాథం, పున్నమి చంద్ మల్పాని, జానకిరామ్, మాలే కాలినాద్, గోపాల్ గిలడ, శ్రీరంగం మురళి, లెనిన్ బాబు, శ్రీధర్, ద్వారకా దాస్ జవర్, గోవింద్ మంటోలియా, మిరియాల వెంకట్రావు, కెవిఆర్ నరసింహారెడ్డి, ముకుంద్ లు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



**విశ్వంభర, సిద్దిపేట:** అన్ని గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సిద్దిపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. నారాయణరావుపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని లక్ష్మీదేవిపల్లి, కోదండరావ్ పల్లిలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం సంక్షేమ%శీ%, అభివృద్ధి రెండింటిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతుందన్నారు. అందులో భాగంగానే మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నారాయణరావుపేట మండలానికి దాదాపు 73లక్షల రూపాయల పనులను శాంక్షన్ చేయించారని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తామన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రాథమిక సమస్యలైన సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వసతి, వీధి దీపాలు, విద్యుత్ సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మంద పాండు, ముద్దం లక్ష్మి, మండల అధ్యక్షుడు బర్మా రామచంద్రం, డీసీసీ ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాగన్న గారి కరుణాకర్, ఫిషరీస్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గౌటి బాబేష్, రమేష్ గౌడ్, బిట్ల శ్రీనివాస్, బింగి యాదగిరి, సదాశివరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యమ ధర్మ రాజ శతకం ఆవిష్కరణ



**విశ్వంభర, హైదరాబాద్:** శతక పద్యాలు సూక్తులు హిత వచనాలు దేవతల ను స్తుతిస్తూ వుంటాయని కానీ ప్రాణాలు తీసుకొని పోయే యముడు గురించి శతకం రాయటం విశిష్టమని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వర రావు అన్నారు. శంకర నారాయణ ప్రాణాలు హరించే యముని పై కూడా చతురత తో పద్యాలు రాసి పాఠకులను అలరించారని అభినందించారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని లలిత కళా వేదిక పై ప్రముఖ పత్రికా రచయిత డాక్టర్ శంకర నారాయణ రచించిన యమ ధర్మ రాజ శతకం ఆవిష్కరణ సభ గాన సభ నిర్వహణ లో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ కాశీ విశ్వేశ్వర రావు సంపుటిని ఆవిష్కరించి మాట్లాడారు. శతకం లోని ప్రతి పద్యం భాషా సౌందర్యం తో వుందని అన్నారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించి మాట్లాడుతూ అక్రమం గా ధనం ఆర్జించే వారి పట్ల యముడు నిఘా వుంటుందని అయన దృష్టి నుంచి తప్పించుకోలేరని శంకర నారాయణ తన శతక పద్యాలు లో సున్నిత హాస్యం తో చెప్పేరు అని ప్రశంసించారు శంకర నారాయణ తన శతకం ను సీతం కలశాల ( చిత్తూరు) ప్రొఫెసర్ సాంబశివ రావు కు శంకర నారాయణ అంకిత మిచ్చారు.

## మాదిగల సమావేశానికి తరలి రావాలి


ఎమ్మార్పీఎస్ పిలుపు



**విశ్వంభర, నెల్లికుదురు:** మానుకోటలో ఈనెల 17న, నిర్వహించే సన్నాహక సమావేశానికి భారీగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పల్లి అనిల్, జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రం నెల్లికుదురులో శనివారం హెచ్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి వారు హాజరయ్యారు. మందకృష్ణ నేతృత్వంలో ఫిబ్రవరి 7న, హైదరాబాదులో 1000 గొంతుకలు లక్ష డప్పులు సభ విజయవంతనికై సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గుండెపాక ఉప్పలయ్య, బిర్రు యాకన్న, చంటి, శ్రీనివాస్, వెంకన్న ,చైతన్య, యాకన్న, ఆగయ్య కిరణ్,ఉప్పలయ్య దర్గయ్య, మాదిగ, దేవేందర్, శ్రీకాంత్, శ్రీహరి, శ్రీను, కొమరయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో సత్తా చాటాలి

కవిత విద్యాసాగర్



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని టోర్నమెంట్ స్పాన్సర్ శివరాత్రి కవిత విద్యాసాగర్ అన్నారు. నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మునుగోడు నియోజకవర్గం స్థాయి వాలీబాల్ లీగ్ ను టోర్నమెంట్ ఆయన శనివారం ప్రారంభించారు. ఈనెల 11 నుండి 13 వరకు ఎస్ ఎన్ వీ ఎల్ సీజన్ 2 మునుగోడు నియోజకవర్గం స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు నర్రి నరసింహా, పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపిటీసీలు గడ్డం పెంటయ్య, దోటి జంగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు లారీ బిక్షం, తెలంగాణ బిక్షం, నాయకులు జక్కిడి ధనవంత్ రెడ్డి, జక్కర్తి పాపయ్య, పాండురంగ నాయక్, కొంద శ్రీను, గంగాదేవి సత్తయ్య సిద్ధగోని శీను, జినకల కిరణ్, రాజు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

కబడ్డీ పోటీలను ప్రారంభించిన వెంకన్న, సమ్మయ్య గౌడ్



**విశ్వంభర, మహబూబాబాద్:** బేరువాడ గ్రామంలో శనివారం ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథులుగా పీఏసీఎస్ ఛైర్మన్ బండారు వెంకన్న, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ లు హాజరై కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ ఛైర్మన్ బండారి వెంకన్న మాట్లాడుతూ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం తో పాటు ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడతాయని, యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా మంచి మార్గం వైపు నడవడానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ యువతలో ఉన్న క్రీడా విజ్ఞానాన్ని తెలుసుకొని వారిలో ఉండే క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి,యువతకు క్రీడా స్ఫూర్తిని అందచేయడం కొరకు, వారిలో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక ధృఢత్వాన్ని పెంపొందించుటకు ఉపయోగపడే విధంగా ఉమ్మడి వరంగల్ ఖమ్మం జిల్లా స్థాయి కబడ్డీ షటిల్ డాన్స్ పోటీలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని ఏకలవ్య యూత్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేరువాడ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జూకంటి బాల కొమరయ్య,ఎర్రం శెట్టి అశోక్,ముదిగిరి చిన్న సాంబయ్య, రామకృష్ణ పబ్బతి ప్రశాంత్ గౌడ్,కొండేటి కళాధర్,ఏకలవ్య యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కండమూరి బ్రహ్మయ్య



**విశ్వంభర, బషీర్ బాగ్:** తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా కండమూరి బ్రహ్మయ్య ను నియమిస్తూ నియామక పత్రాన్ని మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ కుల వృత్తులలో ఇతర కుల మతాల జోక్యం సబబు కాదని, కులవృత్తుల కాపాడేందుకు సామాజిక ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ బీసీ మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం జిల్లా అధ్యక్షుడు కుమ్మరి రామచంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ హాజరయ్యారు. బీసీల సాధికారత కు అభివృద్ధికోసం బీసీ సామాజిక వర్గాల కుల వృత్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఎంతైనా ఉందన్నారు. బీసీల కులవృత్తుల్లో ఇతర కుల మతాల జోక్యం సబబు కాదని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక ఉద్యమం తప్పదు. తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ కు కండమూరి బ్రహ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు గజగౌని కురుమయ్య గౌడ్ , సిద్ది రామప్ప హరిప్రకాష్ గౌడ్, మేదర ఆంజనేయులు, రాములు మెట్టుకాడి, శ్యాం, సుబ్రహ్మణ్యం, యాదగిరి, లక్ష్మయ్య రజక, విష్ణు, పిల్లి శ్రీహరి, దత్తు, రమేష్, గౌలి ఆనంద్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరణ



**విశ్వంభర, హైదరాబాద్:** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో నూతన సంవత్సర 2025 కాలమానిని ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్ర లు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ యువజన, విద్యార్థి సమస్యల పరిష్కార అజెండానే ఏ ఐ వై ఎఫ్ ప్రధాన కర్తవ్యం అని వారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువజన అభివృద్ధి కోసం, ఉపాధి అవకాశాలు కల్పన కోసం నిర్దిష్టమైన విధానాలు అవలంబించాలని వారు కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం ద్వారానే దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని వారు ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, మహేందర్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో యువత అభివృద్ధి చెందాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య



**విశ్వంభర, మానుకోట/ మరిపెడ:** స్వయం ఉపాధితో యువతి యువకులు అభివృద్ధి కావాలని సీపీఎం మహబూబాద్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య యువతకు పిలుపునిచ్చారు. జనవరి 11 శనివారం మరిపెడ మండల కేంద్రంలో శ్రీలక్ష్మి సాయి తేజ ఎంటర్ప్రైజెస్ షాపును బోడ పట్ల రాజశేఖర్ స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేసుకోగా ఆ షాపును శేఖర్ తల్లి బోడ పట్ల లక్ష్మమ్మ ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య మాట్లాడుతూ యువతీ యువకులు మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు లోను కాకుండా కుటుంబం సమాజ సేవ దేశభక్తి అభ్యుదయ భావాలు కలిగి మంచి లక్షణాలతో ముందు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్,మండల కమిటీ సభ్యులు కందాల రమేష్,రైతు సంఘం మండల నాయకులు అల్లి శ్రీనివాస్ రెడ్డి,గుండెపుడి శాఖ కార్యదర్శి షేక్ షరీఫ్,తిర్నాయపాలెం సీపీఎం మండల నాయకులు కొలిశెట్టి స్వామి,వెంకటేశ్వర్లు,నాగరాజు,సుధాకర్,గణేష్,వెంకటేష్,మరిపెడ సీపీఎం టౌన్ కార్యదర్శి దొంతు సోమన్న,కేవీపీఎస్ మండల నాయకులు బాణాల ఎల్లయ్య, బంధుమిత్రులు, వెంకన్న, బాబు, మల్లయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి చేనేత కార్మికుల పాలాభిషేకం



**విశ్వంభర, ఆమనగల్లు:** తెలంగాణ చేనేత కార్మికులకు నూతన చేనేత అభయ హస్తం వంటి పథకాల పై జీవో తీసుకొచ్చినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి చేనేత ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా గాజుల శ్రీనివాస్, మార్కెట్ మాజీ వైస్ ఛైర్మన్ గుర్రం కేశవులు అధ్యక్షతన ఆమనగల్లు పట్టణంలోని చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి చేనేత కార్మికులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు చాలా దినస్థితిలో ఉన్నటువంటి సమయములో ఇలాంటి పథకాలను పెట్టడం చాలా ఆనందమైన విషయం కావున చేనేత అభహస్తం పథకం లో నేతన్న పొదుపు, తెలంగాణ నేతన్న భద్రత, నేతన్న భీమా, నేతన్న భరోసా ఇలాంటి పథకాలను చేనేత కార్మికులకు ఇవ్వడం మా చేనేత కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యూ సీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, అధ్యక్షులు జగన్, మానయ్య, వైస్ ఎంపీపీ అనిత విజయ్, మంగ్లీ రాములు, అవ్వారి శివలింగం, శ్రీనివాసరెడ్డి, భావండ్ల శంకర్, చెర్కు రవి, పాలాది పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై మరోసారి తన అభిమానం చాటుకున్న ఫిషరీస్ ఛైర్మన్




విశ్వంభర, హైదరాబాద్: మెట్టు సాయి కుమార్ రేవంత్ ఫోటోతో కూడిన పతంగులు తయారు చేయించి పిల్లలకు పంచారు.గతంలో సీఎం జన్మదినం సందర్భంగా పూరీలో రేవంత్ సైకత శిల్పం తయారు చేయించిన మెట్టు.తాజాగా రేవంత్ ఫోటోతో గాలిపటాలు తయారు చేయించిన మెట్టు సాయి కుమార్. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న రేవంత్ నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలని మెట్టు సాయి కుమార్ కోరుకున్నారు.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. భద్రత చర్యలు పాటించాలి

**విశ్వంభర, సూర్యాపేట:** సంక్రాంతి పండుగ సెలవులు ఉన్నందున పండుగలకు సొంత ఊళ్లకు, దూర ప్రాంతాలకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ మేరకు పోలీసులు సూచనలు చేశారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. కెమెరాలు మొబైల్ ఫోన్ కు అనుసందానం చేసుకోవాలి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి చెప్పాలి. విలువైన వస్తువులను ఇంటిలో పెట్టరాదు. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లో బంగారం, నగదు, విలువైన వసతులు ఉంటే లాకర్ లో పెట్టుకోవాలి. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సీసీటీవీ లు ఆన్లైన్ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వైలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ అందుబాటులో ఉంచుకోవాలి. అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 లేదా సూర్యాపేట జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712686026 కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.

## అలరించిన చిన్నారుల నృత్యాలు



**విశ్వంభర, హైదరాబాద్:** బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నగరం లోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర మ్యూజిక్ అకాడమీ 15 వ వార్షికోత్సవం కన్నుల పండుగ గా జరిగింది. అకాడమీ బీఎన్ రెడ్డి నగర్, మాదాపూర్, హయత్ నగర్, ఎంజాల్ నాలుగు శిక్షణా కేంద్రాల నుండి వచ్చిన నృత్య కళా కారులు కూచిపూడి, భరతనాట్యం, కథక్ తదితర నృత్యాలతో ఆహుతులను అలరించారు. గణపతి, జగడపు చనువుల జాతర వంటి పాటలపై చిన్నారులు నృత్యం చేశారు. నృత్యం చేసిన చిన్నారులకు సర్టిఫికెట్స్ , జ్ఞాపికలను అకాడమీ ఛైర్మెన్ నాగార్జున అంద జేశారు. కార్యక్రమానికి వ్యాఖ్యాత్రిగా ఝాన్సీ రాణి, నందిక శరణ్య నిర్వహించారు.

సీఎం రేవంత్ రెడ్డిపై మరోసారి తన అభిమానం చాటుకున్న ఫిషరీస్ ఛైర్మన్
విశ్వంభర, హైదరాబాద్: మెట్టు సాయి కుమార్ రేవంత్ ఫోటోతో కూడిన పతంగులు తయారు చేయించి పిల్లలకు పంచారు.గతంలో సీఎం జన్మదినం సందర్భంగా పూరీలో రేవంత్ సైకత శిల్పం తయారు చేయించిన మెట్టు.తాజాగా రేవంత్ ఫోటోతో గాలిపటాలు తయారు చేయించిన మెట్టు సాయి కుమార్. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న రేవంత్ నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలని మెట్టు సాయి కుమార్ కోరుకున్నారు.

# ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

## దేవాలయ ఆవరణలో ఆకట్టుకున్న మహిళల ముగ్గుల పోటీలు



**విశ్వంభర, షాద్ నగర్:** మన సంస్కృతి సాంప్రదాయాలకు ముగ్గులు ప్రతీక అని, సంక్రాంతి పండుగకు ముగ్గులకు ప్రత్యేకమైన విశిష్టత ఉంటుందని షాద్ నగర్ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆలయ ప్రధానార్చకు రఘుపతిరావు, భజన భక్త బృందం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. దేవాలయాలలో మహిళ వేసిన ముగ్గులు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ముగ్గుల పోటీలు ప్రథమ విజేతగా పట్టణానికి చెందిన సుప్ప శిరీష, రెండో బహుమతి నక్కల భవాని, మూడవ బహుమతి జ్యోతి గెలుపొందారు. వీరితో పాటు పోటీలో పాల్గొన్న మిగతా పదిమందికి కన్సోలేషన్ బహుమతులు కౌన్సిలర్ లతాశ్రీ శ్రీశైలం గౌడ్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పోటీల వలన మహిళల్లో సృజనాత్మకత శక్తి బయటకు వస్తుందని అన్నారు. ఈ ముగ్గుల వలన ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని అన్నారు. అనంతరం అన్నదానానికి వీర్లపల్లి గ్రామానికి చెందిన యాదయ్య గౌడ్ 25 కేజీల బియ్యం 500 రూపాయలు నగదు అందజేశారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం శ్రీనివాస కాలనీకి చెందిన వడ్ల పరమేశ్వరి శేఖర్ దంపతులు అన్నదానానికి 2,500 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, గూదే వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, రఘునందన్ రెడ్డి, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రెడాయ్ వరంగల్ ప్రాపర్టీ షో

**- 3వ ఎడిషన్‌లో పాల్గొన్న కుడా ఛైర్మన్ ఇనగాల**



**విశ్వంభర, హనుమకొండ:** హనుమకొండ పీజేఆర్ గార్డెన్స్ లో క్రెడాయ్ వరంగల్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాపర్టీ షో 3వ ఎడిషన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బండా ప్రకాష్, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధా రాణి తో కలిసి వరంగల్ కూడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రెడాయ్ రాష్ట్ర, వరంగల్ అధ్యక్షులు ప్రేమ సాగర్ రెడ్డి, ఈ. తిరుపతి రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం బ్రోచర్ రిలీజ్ చేశారు. కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. క్రెడాయ్ వరంగల్ ట్రై-సిటీలో అపార్ట్‌మెంట్లు, విల్లాలు, ప్లాట్లు మరియు కమర్షియల్ స్పేస్‌లతో సహా ఉత్తమమైన రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లను ఒకే పైకప్పు క్రింద ప్రదర్శించడానికి క్రెడాయ్ వరంగల్ ప్రాపర్టీ షో 2025ని నిర్వహించిందని, రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఫ్యూచరిస్టిక్ హబ్‌గా, అభివృద్ధికి కేంద్రంగా వెలుగొందుతున్న చారిత్రక నగరం వరంగల్ అని.. ఈ నగరం ఇటీవల యునెస్కో గ్లోబల్ నెట్‌వర్క్ ఆఫ్ లెర్నింగ్ సిటీగా గుర్తించబడిందని ఈ సందర్భంగా తెలియ చేశారు. వేగవంతమైన అభివృద్ధి మరియు పరివర్తన కోసం 13 స్మార్ట్ సిటీలలో వరంగల్ కూడా ఒకటని.. ఇలాంటి కార్యక్రమాలు త్వరితగతిన అభివృద్ధికి దోహదపడతాయని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో క్రెడాయ్ వైస్ ప్రెసిడెంట్స్ ఎన్. అమరెందర్ రెడ్డి, ఎస్.అమరలింగేశ్వరరావు, ఎం.రవీందర్ రెడ్డి, వరంగల్ సెక్రెటరీ జె. మనోహార్, జాయింట్ సెక్రటరీలు రాజేందర్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, ఈసీ మెంబర్ ఏ.నాగరాజు ఇతరులు పాల్గొన్నారు.

## మల్లు భట్టి విక్రమార్కతో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి భేటీ



**విశ్వంభర, హైదరాబాద్:** పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను హైదరాబాద్ లోని ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి కి ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు శాలువా కప్పిన అనంతరం పాలకుర్తి నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు.

## ఘనంగా మెగా జూనియర్ కళాశాల వార్షికోత్సవం



**విశ్వంభర, హైదరాబాద్:** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని మెగా విద్యాసంస్థల ఛైర్మెన్ నాగ మెహన్ రెడ్డి అన్నాడు. రామంతాపూర్ లోని మెగా జూనియర్ బాలికల కళాశాల వార్షికోత్సవం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా నాగమోహన్ రెడ్డి, మాలతి రెడ్డి లు హాజరై విద్యార్థుల్ని అభినందించారు. వార్షికోత్సవం సందర్బంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమం లో విద్యార్థినుల నృత్యాలు, సంగీతం, నాటకాలతో పాటు వివిద ప్రదర్శనల ద్వారా విద్యార్థులు అసాదారణ ప్రతిభను ప్రదర్శించి అహుతులను అబ్బుర పరిచారు.

## లక్ష్మీనరసింహస్వామికి రెండు వెండి వింజమరాలు సమర్పణ



**విశ్వంభర, హుజూర్ నగర్:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి దేవస్థానంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ వాస్తవ్యులు మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి జువెలరీస్ షాపు వారు శ్రీ స్వామివారికి 2 వెండి వింజమరాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ మట్టపల్లి రావు విజయ్ కుమార్, ప్రధాన అర్చకులు పద్మనాభాచార్యులు, ముఖ్య అర్చకులు పనిభూషణ మంగాచార్యులు, జోగ ఆచార్యుల ఆధ్వర్యంలో శివరామకృష్ణ , నాగలక్ష్మి , రాంగోపాల్, నికిత, సాత్విక లు సమర్పించారు.

## విహార యాత్రలో విషాదం





**విశ్వంభర, సిద్దిపేట:** సిద్దిపేటలోని కొండపోచమ్మ సాగర్ లో గల్లంతయ్యారు. ఐదుగురిలో ఇద్దరు జహీరాబాద్ యోజకవర్గం బోలక్ పూర్ డివిజన్ ఇందిరానగర్ కు చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ ఒకే కుటుంబానికి చెందిన వారు. వీరిద్దరూ అన్నదమ్ములు కావడం తో కుటుంబబీకులు దుఃఖం లో మునిగారు. అన్నదమ్ములు కాపడం స్థానికులను సన్నిహితులను అందరిని మరింత కలచి వేసింది. ఫ్రీలాన్స్ పోటో గ్రాఫర్ నర్సింగ్ రావు, జయ దంపతులకు ముగ్గురు సంతానం కుమార్తె వివాహం జరగ్గా కుమారులు ధనుష్ (19) లోహిత్ (18) ఉన్నారు. ధనుష్ తండ్రికి ఫోటో గ్రఫీ లో సహాయ పడుతాడు.. లోహిత్ ఇంజనీరింగ్ చదువుతున్నాడు. ముషీరాబాద్ మార్టినెట్ స్కూల్ కు చెందిన పాత మిత్రులంతా ప్రస్తుతం సెలవుల లో విహార యాత్ర కు వెళ్లారు. అక్కడ జరిగిన సంఘటన లో వీరిద్దరూ ఉన్నారు.

## సూర్యాపేటకు చేరిన గోసంరక్షణ పాదయాత్ర

ఘన స్వాగతం పలికిన భక్తులు



**విశ్వంభర, సూర్యాపేట:** గో రక్షణ, భూ రక్షణ మనందరి రక్షణ కోసం ఒక గోమాత తో సెప్టెంబర్ 27 న కాశ్మీర్ లాల్ చౌక్ నుండి బాలకృష్ణ గురు స్వామి కాలినడకన బయలు దేరి 9 రాష్ట్రాలు దాటి జనవరి 11 న సూర్యాపేట పట్టణానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణం లోని హిందూ బంధువులు అందరు వారికీ కొత్త బస్సు స్టాండ్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా బాలకృష్ణ గురు స్వామి మాట్లాడుతూ గోవులను సంరక్షణ చేసే బాధ్యత ప్రతి ఒక్క హిందువుపైన ఉందన్నారు. నేడు భూమి పూర్తిగా నిస్సారమైపోయిందని గోమూత్రం గోమయ్యము మాత్రమే ఈ భూమిని సారవంతం చేయగలుగుతుందని, అంతరించిపోతున్న భూ సారము ను కాపాడితే ఈ భూమి సస్యశ్యామలంగా ఉంటుందని బాలకృష్ణ గురుస్వామి అన్నారు. గో రక్షణ, భూ రక్షణ మన దేశ రక్షణ చేయాలనుకునే ప్రతి భారతీయుడు గోమాత తో నాలుగు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు, అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్ లు, బీజేపీ జిల్లా నాయకులు, చల్లమళ్ళ నర్సింహా, పాండు రంగా చారి, తన్నీరు వాసు, సీనియర్ గురుస్వాములు వంకాయలపాటి శంకర్, విరబ్రహ్మ చారి, దూలం నగేష్ ఆధ్యాత్మిక వేదిక నాయకులు నాగవెల్లి ప్రభాకర్, కరుణాకర్ రెడ్డి, ఈగ దయాకర్, పబ్బతి వేణు మాధవ్,సోమయ్య, మొరిశెట్టి సత్యనారాయణ, శ్రీనివాస్, పాదయాత్ర భక్తులు సిద్దు, రాజవర్దన్ రెడ్డి, ఆర్యా సతీష్, రాజు తన్నీర్ శారద, సాయి ప్రీతి, మణి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వ, డీవైఎఫ్ఐ, సీపీఎం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో రామన్నపేట ఐద్వ, డీవైఎఫ్ఐ, సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్బంగా జనవరి 13 న నిర్వహిస్తున్న సంక్రాంతి ముగ్గుల పోటీలలో మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వహణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కందుల హనుమంతు, మునికుంట్ల లెనిన్ లు కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్బంగా యువతలో నైపుణ్యాన్ని, స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించుటకు క్రీడలు దొహధపడతాయని తెలియజేసారు. ఈ నేపథ్యంలోనే రామన్నపేట మండలస్థాయి ముగ్గుల పోటీ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటిల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ. 5016 లు, రెండవ బహుమతి రూ. 3,016 లు, మూడవ బహుమతి రూ. 2,016 లు అందజేయనున్నారు. అలాగే పాల్గొన్న ప్రతీ మహిళకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వబడుతాయని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పల్లె సత్యం, బోళ్ల వెంకన్న, గంజి అశోక్, అప్పం సంతోష్, పాల్వంచ ప్రతాప్, కుందూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి లాల్ బహదూర్ శాస్త్రి సేవలు చిరస్మరణీయం

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**విశ్వంభర, షాద్ నగర్:** మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని గంజ్ లో లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి, స్థానిక నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. జై జవాన్, జై కిసాన్ అంటూ దేశ దృక్కోణాన్ని మార్చిన దార్శనికుడు, ఎన్నో విప్లవాత్మక సంస్కరణలకు ఆధ్యుడు, దేశం కోసం నిత్యం పరితపించిన దేశభక్తుడు, స్వతంత్ర పోరాటంలో పాలుపంచుకున్న సమరయోధుడు మాజీ ప్రధానమంత్రి, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి అని తెలిపారు. నిజాయితీకి నిలువెత్తు రూపం, నిబద్ధత కలిగిన రాజకీయ నేత లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నామని, స్వాతంత్ర సమరయోధుడిగా, ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమమంలో పీసీసీ సభ్యులు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, నేతలు అగ్గనూర్ బస్వ%శీ%, చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, కృష్ణా రెడ్డి, స్వరర్ పాషా, రాములు గౌడ్, నవీన్, సత్తయ్య, ముబారక్ అలీ ఖాన్, కె కె కృష్ణ, అక్రమ్, అనిల్, మాదవులు పాల్గొన్నారు.

## జయ ఒలింపియాడ్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబురాలు




**విశ్వంభర, సూర్యాపేట:** జయ ఒలంపియాడ్ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించినట్లు జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వహించిన ముగ్గుల పోటీలో పాఠశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని ప్రాంగణాన్ని రంగు రంగుల ముగ్గులతో అలంకరించారని, పోటీలో దాదాపు 500 మంది విద్యార్థినులు పాల్గొన్నారని పోటీ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు చదువులు ఆటపాటలే కాకుండా సంస్కృతి సాంప్రదాయాలు పండుగల విశిష్టతల గురించి తెలుసుకొనుటకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని చెప్పారు. విద్యార్థులు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే విధంగా హరిదాసులు, గంగిరెద్దులు, పతంగులను ముగ్గులలో రంగు రంగులతో వేసిన, పాఠశాల ప్రాంగణం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫుడ్ ఫెస్టివల్-భోగి మంటలు



**విశ్వంభర, ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ముకుర్తి మండలం చిన్న ముప్పారం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. పేరెంట్స్ తయారు చేసిన రకరకాల వంటలను బాల, బాలికలు ప్రదర్శించారు. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు రుచి చూచారు. సంక్రాంతి పురస్కరించుకొని రంగులతో అందమైన ముగ్గులను బాలికలు వేశారు. స్టూడెంట్స్ తో పాటు టీచర్స్ భోగి మంటల ఉత్సవం జరిపారు. వీటి ఆవశ్యకతను పిల్లలకు చెప్పారు. కరస్పాండెంట్ కాలేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీచర్స్ రంజిత్, మహేందర్, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, యాకాంబ్రం, నరేష్, అక్బర్, అస్గర్, హరి ప్రసాద్, సుమలత, రమ, జ్యోతి, సరిత, సుస్మిత, భార్గవి, స్వప్న పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత



**విశ్వంభర, దేవరుప్పుల:** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం మన్ పహాడ్ గ్రామ చెక్ డ్యాం పరిసర ప్రాంతంలో అక్రమంగా ఇసుక రవాణా తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్న స్థానిక ఎస్ఐ ఊర సృజన్ కుమార్ అతి డాక్టర్ దాదాసాహెబ్ కాలనీకి చెందిన ఎండి ఖాసిం ట్రాక్టర్ గా గుర్తించి అతనిపై కేసు నమోదు చేశారు. దేవరుప్పుల మండలంలో ఎవరైనా అక్రమ రవాణా ఇసుక రవాణా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**వివేకానంద యువ కేంద్ర అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్**



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో వివేకానంద యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివేకానంద జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని రాపర్తి వెంకటేష్ గౌడ్ కోరారు. యువతా మేలుకో దేశాన్ని ఏలుకో అనే నినాదంతో సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో వివేకానంద యువ కేంద్ర 35 సంవత్సరాల క్రితం పురుడుపోసుకుంది. వివేకానందుడి ఆశయ సాధనలో భాగంగా సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన ఆనాటి యువ కేంద్ర సభ్యులు యువతరాన్ని ఏకం చేయడం కోసం వివిధ క్రీడా పోటీలను విజయ వంతంగా నిర్వహించారు. స్ఫూర సనాతన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విశ్వ మానవాళికి వినిపించిన యోధుడు, దీరుడు ఐన స్వామి వివేకానంద జయంతిని ఆదివారం జనవరి 12 న ఉదయం 10:30 గంటలకు వివేకానంద యువకేంద్ర ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహం వద్ద ఘంగా నిర్వహిస్తున్నామని యువ కేంద్ర సభ్యులు, సంస్థాన్ యువకులు, యువజన సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఢిల్లీ మద్యం పాలసీ.. ప్రభుత్వానికి రూ.2,026 కోట్ల నష్టం: కాగ్




**ఢిల్లీ:** ఢిల్లీమద్యం పాలసీ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ పాలసీ కారణంగా ప్రభుత్వానికి రూ.2,026 కోట్ల నష్టం వాటిల్లింది. ఈమేరకు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) దీనిపై రూపొందించిన నివేదిక లీకైనట్లు జాతీయ మీడియా కథనాలు ప్రచురించింది. ఢిల్లీ మద్యం పాలసీ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో ఆమ్‌ఆద్మీ పార్టీ విఫలమైనట్లు కాగ్ పేర్కొంది. దీనిపై నిపుణుల కమిటీ సిఫార్సులను నాటి డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా నేతృత్వంలోని మంత్రుల బృందం విస్మరించిందని తెలిపింది. అంతేకాకుండా, ఈ పాలసీపై కీలక నిర్ణయాలు తీసుకునే క్రమంలో మంత్రిమండలి, లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదంకూడా తీసుకోలేదని వెల్లడించింది.లైసెన్సుల జారీ, నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు పేర్కొంది. ఈ వ్యవహారంలో పలు ఫిర్యాదులు ఉన్నప్పటికీ అన్ని సంస్థలను వేలం వేసేందుకు అనుమతించినట్లు తెలిపింది. వేలం వేసిన సంస్థల ఆర్థికస్థితిగతులపై ఎలాంటి పరిశీలనలు జరపలేదని.. నష్టాల్లో ఉన్న కంపెనీలకూ అవకాశం కల్పించినట్లు వెల్లడించింది. వారికి లైసెన్సులను కూడా పునరుద్ధరించినట్లు నివేదిక పేర్కొంది.కాగా.. ఢిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు సిసోదియా అక్రమాలకు పాల్పడ్డారనేది సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా సిసోదియా, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఇతర ఆప్ నేతలను అధికారులు అరెస్టు చేశారు. కొంత కాలం క్రితం నేతలు బెయిల్‌పై విడుదలయ్యారు. ఇదిలా ఉండగా.. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవర్ 5న పోలింగ్ జరుగుతుండగా.. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలోనే కాగ్ నివేదికలో పేర్కొన్న అంశాలు చర్చనీయాంశంగా మారాయి.

# రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు: ఫడ్నవీస్



**ముంబయి:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా విజయానికి ఆరెస్సెస్ కారణమని ఎన్‌సీపీ(ఎస్‌పీ) శరద్‌పవార్ చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. లోక్‌సభ ఎన్నికల్లో మహావికాస్ అఘాడీ చేసిన తప్పుడు ప్రచారాన్ని ఆరెస్సెస్ విచార్ పరివార్ సమర్థవంతంగా తిప్పికొట్టిందని వ్యాఖ్యలు చేశారు. అలాగే రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చన్నారు. "మహారాష్ట్ర ఎన్నికల్లో అరాచక శక్తులకు వ్యతిరేకంగా జాతీయ శక్తులన్నీ ఏకతాటిపై పనిచేయాల్సి ఉందని మేం ఆర్‌ఎస్‌ఎస్ విచార్ పరివార్‌ను అభ్యర్థించాం. అది అందించిన సహకారంతో మేం నకిలీ కథనాలను అంతం చేయగలిగాం. దాంతో లోక్‌సభకు భిన్నంగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను సాధించుకున్నాం. తప్పుడు కథనాలతో అధికారంలోకి వస్తామని మహావికాస్ అఘాడీ మితిమీరిన ఆత్మవిశ్వాసంతో వ్యవహరించింది. లోక్‌సభ ఎన్నికల సమయంలో మేం కూడా అతివిశ్వాసంతో ఉన్నాం. రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ, ఇంకా పలు అంశాలపై ప్రతిపక్షాలు చేసిన ప్రచారం ప్రభావం చూపదని భావించాం. కానీ దురదృష్టవశాత్తూ ఆ ప్రభావం మాపై పడింది" అని అన్నారు.శరద్ పవార్ పొగడ్త గురించి మాట్లాడుతూ.. "పవార్ సాహెబ్ చాలా స్మార్ట్. కొన్నిసార్లు మన పోటీదారుల్ని ప్రశంసించే పరిస్థితి ఉంటుంది. అందుకే ఆయన అలా చేశారేమో" అని ఫడణవీస్ అన్నారు. "2019 నుంచి 2024 మధ్య రాష్ట్రంలో జరిగిన పరిణామాల తర్వాత నేను ఒక విషయం గ్రహించాను. ఇక్కడ ఎన్నటికీ జరగదు అనే మాట పనిచేయదు. ఎప్పుడైనా ఏదైనా జరగొచ్చు. అక్కడవాళ్లు ఇక్కడకు, ఇక్కడ వాళ్లు అక్కడకు వెళ్లొచ్చు" అని రాజకీయాల్లో తరచూ చోటుచేసుకునే పరిమాణాలు వెల్లడించారు.

# హష్ మనీ కేసులో శిక్ష.. డెమోక్రట్ల 'నీచమైన ఆట': ట్రంప్



**వాషింగ్టన్:** హష్ మనీ వ్యవహారంలో అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు న్యూయార్క్ జడ్జి బేషరతు విడుదలని అమలు చేస్తూ తీర్పుఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ తీర్పుపై ట్రంప్ స్పందించారు. ఇది డెమోక్రట్ల 'నీచమైన ఆట' అని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు.'నాకు బేషరతు విడుదల ని ఇచ్చారు. ఇలాంటి కేసు ముందెన్నడూ లేదని లీగల్ స్కాలర్లు, నిపుణులు చెబుతున్నారు. ఈ స్కామ్ మొత్తం కొట్టివేయడానికి అర్హమైనది. ఈ బూటకపు కేసుపై మేము అప్పీల్ చేస్తాం. అంతేకాక, ఒకప్పటి మన గొప్ప న్యాయవస్థపై అమెరికన్లు పెట్టుకున్న నమ్మకాన్ని పునరుద్ధరిస్తాం' అని ట్రంప్ రాసుకొచ్చారు. హష్ మనీకేసు లో ట్రంప్ ఇప్పటికే దోషిగా తేలారు. అయితే.. గత నవంబరులోనే న్యూయార్క్ కోర్టు ఆయనకు శిక్ష ఖరారు చేయాల్సిఉంది. అదే సమయంలో అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయ్యారు. దాంతో తాను క్రిమినల్ విచారణ ఎదుర్కోకుండా రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ట్రంప్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు తొలుత శిక్షను నిరవధికంగా వాయిదా వేయగా.. అనంతరం రక్షణ కల్పించే అవకాశాలు లేవని తేల్చింది. ఈ క్రమంలోనే శుక్రవారం న్యూయార్క్ జడ్జి తీర్పు వెలువరించారు. దోషిగానే నిర్ధరిస్తూ ఎలాంటి శిక్ష, జరిమానా లేకుండా బేషరతు విడుదలని అమలు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో దోషిగా నిర్ధరణ అయిన తొలి అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ నిలవనున్నారు. జనవరి 20న ఆయన నూతన అధ్యక్షుడిగా బాధ్యతలను స్వీకరించనున్న విషయం తెలిసిందే.

## ఏంటీ హష్ మనీ కేసు?

శృంగార తార స్టార్మీ డానియల్స్‌తో ట్రంప్ గతంలో ఏకాంతంగా గడిపారనే ఆరోపణలు ఉన్నాయి. 2016 అధ్యక్ష ఎన్నికల సమయంలో దీనిపై ఆమె నోరు విప్పకుండా ఉండేందుకు ట్రంప్ తన న్యాయవాది ద్వారా ఆమెకు 1.30 లక్షల డాలర్ల హష్‌మనీని ఇప్పించారన్నది ఆరోపణ. ప్రచార కార్యక్రమాల కోసం అందిన విరాళాల నుంచి ఆ మొత్తాన్ని ఖర్చు చేశారని, అందుకోసం రికార్డులన్నింటినీ తారుమారు చేశారన్నది ప్రధాన అభియోగం. ఇలా మొత్తం 34 అంశాల్లో ఆయనపై నేరారోపణలు నమోదయ్యాయి. ఆరు వారాల విచారణ అనంతరం ట్రంప్‌పై మోపిన అభియోగాలన్నీ నిజమేనని 12 మంది జడ్జీలతో కూడిన ధర్మాసనం ఏకాభిప్రాయంతో ఆ మధ్య తీర్పు వెలువరించింది. ట్రంప్‌తో ఏకాంతంగా గడిపిన మాట వాస్తవమేనని స్టార్మీ డానియల్స్ స్వయంగా కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. ఆమెతో సహా మొత్తం 22 మంది సాక్షులను విచారించిన న్యాయస్థానం..శిక్షను వెలువరించింది.

# అయోధ్య రామమందిరం తొలి వార్షికోత్సవం.. మోడీ పోస్ట్



**ఢిల్లీ:** అయోధ్యలో నిర్మించిన రామమందిరం తొలి వార్షికోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలియజేశారు. దశాబ్దాల త్యాగం, తపస్సు, పోరాటం తర్వాత బాల రాముడి ఆలయం నిర్మించుకున్నామని పేర్కొన్నారు. మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ఈ ఆలయం ఘన వారసత్వంగా నిలిచిందని పేర్కొంటూ మోడీ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. రామమందిరం తొలి వార్షికోత్సవం సందర్భంగా అయోధ్యలో నిర్వహించే వేడుకల కోసం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాయి. ప్రధాన వేడుక శనివారం ప్రారంభమవుతుందని.. మొదట బాల రాముడికి పంచామృతం, సరయూ నది నుంచి తెచ్చిన పవిత్ర జలంతో అభిషేకం చేసి.. తదుపరి కార్యక్రమాలు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ వేడుకలు జనవరి 13 వరకు వేడుకలు కొనసాగుతాయని.. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వీటిని ప్రారంభించనున్నారని అధికారులు పేర్కొన్నారు. బాల రాముడి కోసం దిల్లీకి చెందిన డిజైనర్ల బృందం బంగారం, వెండి నూలు పోగులతో ప్రత్యేక పీతాంబరాలు రూపొందించినట్లు తెలిసింది. ఈ వస్త్రాలు శుక్రవారం ఆలయానికి చేరుకున్నాయి.

## వార్షికోత్సవం ఈ రోజే ఎందుకు?

హిందూ పండుగలు, ఆచార వ్యవహారాలు సంప్రదాయ హిందూ క్యాలెండర్ ఆధారంగానే జరుగుతాయని ఆలయ ట్రస్ట్ స్పష్టం చేసింది. కూర్మ ద్వాదశి అని కూడా పిలిచే పుష్య మాసంలోని.. శుక్ల పక్ష ద్వాదశి నాడు(22 జనవరి 2024) అయోధ్య బాలరాముడి విగ్రహం ప్రాణప్రతిష్ఠ జరిగింది. విష్ణుమూర్తి దశావతారాల్లో రెండోదైన కూర్మావతారాన్ని ధరించిన రోజు అది. క్షీర సాగర మథనం సమయంలో కూర్మావతారంలో మందర పర్వతాన్ని మోసిన సందర్భం. రాముడు కూడా విష్ణు అవతారమే కాబట్టి ఆ రోజును ఆయనకూ శుభదినంగా పరిగణించారు. 2025 హిందూ క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాది కూర్మద్వాదశి జనవరి 11న వచ్చింది. కాబట్టి నేడు వార్షికోత్సవాన్ని జరుపుతున్నట్లు ట్రస్ట్ వెల్లడించింది.

# అథ్లెట్‌పై 60 మంది లైంగిక వేధింపులు..!




తిరువనంతపురం: కేరళలో అమానవీయ ఘటన వెలుగుచూసింది. ఓ 18 ఏళ్ల అథ్లెట్‌పై దాదాపు 60 మందికి పైగా వ్యక్తులు లైంగిక వేధింపుల కు పాల్పడ్డారు. ఐదేళ్లుగా ఈ దారుణాలను అనుభవిస్తూ వచ్చిన ఆ యువతి.. చివరకు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు తన ఆవేదనను పంచుకోవడంతో ఈ అమానుషం బయటికొచ్చింది. దీంతో పథనంథిట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 13 ఏళ్ల ప్రాయంలోనే తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. ఆ సమయంలో తన పొరుగింట్లో ఉన్న ఓ వ్యక్తి తనను కొండల ప్రాంతానికి తీసుకెళ్లాడని, అక్కడ స్నేహితులతో కలిసి అత్యాచారానికి ఒడిగట్టాడని వాపోయింది. ఆ తర్వాత పలువురు కోచ్‌లు, తోటి ఆటగాళ్లు కూడా తనపై పలుమార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని తెలిపింది. భయంతోనే ఇన్నాళ్లూ ఈ విషయం బయటపెట్టలేదని పేర్కొంది.దీంతో పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. 62 మంది అనుమానితులను గుర్తించారు. వీరిలో 40 మందిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు. ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలిని ప్రస్తుతం షెల్టర్ హోంకు తరలించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని, బాధితురాలికి అన్నివిధాలా అండగా ఉంటామని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వెల్లడించింది.

# మోడీకి తత్వం బోధపడింది.. అందుకే నష్ట నివారణ చర్యలు: జైరాం రమేశ్



**ఢిల్లీ:** జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోడీ అతిథిగా పాల్గొన్న విషయం తెలిసిందే. ఈక్రమంలో 'నేనూ మనిషినే.. భగవంతుడిని కాదు కదా..!' అంటూ మోడీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ స్పందించారు. ఆ వ్యాఖ్యలు నష్ట నివారణ చర్యలుగా ఉన్నాయన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'ఎనిమిది నెలల క్రితం తాను దేవుడు పంపిన ప్రతినిధిని అని మోడీ ప్రకటించుకున్నారు. అందుకే ఇప్పుడు నష్ట నివారణ చర్యలు చేపట్టారు' అంటూ గతంలో మోడీ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు.నిఖిల్ కామత్ నిర్వహిస్తున్న పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ వీడియో శుక్రవారం విడుదలైంది. అందులో రాజకీయాల్లోకి రావాలనుకునే యువతకు మీరిచ్చే సూచన ఏంటని నిఖిల్ ప్రశ్నించారు. దీనికి మోడీ బదులిస్తూ.. 'రాజనీతి కలిగిన వ్యక్తులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉంది. ప్రజాసేవే లక్ష్యంగా రావాలి... స్వప్రయోజనాలు నెరవేర్చుకోవడం కోసం కాదు' అని స్పష్టంచేశారు. ఈసందర్భంగా తన పాత ప్రసంగాలను ప్రస్తావించారు. 'గుజరాత్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన తర్వాత మోదీ మాట్లాడుతూ... కష్టపడి పనిచేయడానికి వెనకాడను. నా స్వార్థం కోసం పనిచేయను. దురుద్దేశాలతో ఏ తప్పూ చేయను. ఇదే నా జీవిత మంత్రం. పొరపాట్లు జరగటం అనివార్యం. నేనూ కొన్ని తప్పులు చేసి ఉండవచ్చు. నేనూ మనిషినే.. భగవంతుడిని కాదు కదా!' అని తాను చెప్పినట్లు గుర్తు చేసుకున్నారు.

# అస్సాంలో 10 నెలల చిన్నారికి హెచ్‌ఎంపీవీ పాజిటివ్.. ఈ సీజన్‌లో ఇదే తొలి కేసు



**దిస్పూర్:** అస్సాంలో తొలి హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ కేసు నమోదైంది. 10 నెలల చిన్నారికి హెచ్‌ఎమ్‌పీవీ సోకినట్లు గుర్తించారు. ఈ సీజన్‌లో ఇదే తొలి కేసు అని అధికారులు శనివారం తెలిపారు.బాధిత చిన్నారి దిబ్రూఘర్‌లోని అస్సాం మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. నాలుగు రోజుల క్రితం చలి సంబంధిత లక్షణాలతో చిన్నారి ఆసుపత్రిలో చేరినట్లు సూపరింటెండెంట్ ధృబజ్యోతి భుయాన్ తెలిపారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని పేర్కొన్నారు. ఇది సాధారణ వైరస్ అని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాగా, 2014 నుంచి దిబ్రూగఢ్ జిల్లాలో 110 హెచ్‌ఎమ్‌పీవీ కేసులు గుర్తించినట్లు ఐసీఎమ్‌ఆర్ రీజినల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ బిశ్వజిత్ తెలిపారు.

# ఢిల్లీ ఎన్నికలు.. కేజ్రీవాల్ 'అద్దాల మేడ' పాటతో బీజేపీ ఎద్దేవా



ఢిల్లీ: దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్న నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అధికార, విపక్ష పార్టీలైన ఆప్ , బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ సమయంలో 'సీఎం బంగ్లా' వివాదం రాజకీయ దుమారం రేపుతోంది. ఢిల్లీ ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతుంటే కేజ్రీవాల్ తన కోసం 'శీష్ మహల్' (అద్దాల మేడ) నిర్మించుకున్నారని కొద్ది రోజులుగా భాజపా ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి భాజపా ఓ వీడియోలో కేజ్రీవాల్‌ను వ్యంగ్యంగా చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో బంగ్లాలోని లగ్జరీ సౌకర్యాల కోసం అత్యధికంగా నిధులు ఖర్చు చేశారని ఆరోపించింది. 'ప్రజలకు ఆపద సృష్టించేవారికి అద్దాల మహల్ అడ్డా' అంటూ భాజపా రూపొందించిన పాట కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దిల్లీలో మార్పును, అభివృద్ధిని తీసుకువస్తానని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ సీఎం అయ్యాక తన స్వభావాన్ని మార్చుకున్నారని దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ విమర్శించారు. కేజ్రీవాల్ చేసే అభివృద్ధి కోసం దిల్లీ ప్రజలు వేచి చూస్తుంటే ఆయన మాత్రం కోట్లు గుమ్మరించి అద్దాల మేడ కట్టుకున్నారని ఎద్దేవా చేశారు. దేశాన్ని మొఘలులు పాలించే సమయంలో వారు ఇటువంటి అద్దాల భవనాల్లో నివసించేవారని..ఇప్పుడు అదేస్థాయిలో కేజ్రీవాల్ శీషట్ మహల్ నిర్మించారని అన్నారు. 70 శాసనసభ స్థానాలు ఉన్న ఢిల్లీకి ఒకేవిడతలో ఫిబ్రవరి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ వెల్లడించారు. ఈక్రమంలో సోషల్ మీడియాలోఆప్, భాజపా నేతల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలతో మాటల యుద్ధం కొనసాగుతోంది. అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఓటర్లను ఆకర్షించేలా ఓ పార్టీ వీడియోలు పెడుతుంటే.. దానిని విమర్శిస్తూ ప్రత్యర్థి పార్టీ మరో వీడియోను పోస్టు చేస్తోంది.

# అనుమానాస్పదస్థితిలో ఆప్ ఎమ్మెల్యే మృతి



**న్యూఢిల్లీ :** పంజాబ్‌లోని లుధియానా వెస్ట్ నియోజకవర్గం ఎమ్మెల్యే గురుప్రీత్ గోగి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఎమ్మెల్యే గురుప్రీత్ గోగి నివాసంలో విషాదఛాయలు అలుముకు న్నాయి. ఎమ్మెల్యే మృతిపట్ల ఆప్ నాయకత్వం సంతాపం ప్రకటించింది.శుక్రవారం రాత్రి 11.30 గంటల సమయంలో ఎమ్మెల్యే గురుప్రీత్ అనుమానాస్పదస్థితిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన తలలో రెండు బుల్లెట్ గాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు తనకు తానే ఆయన కాల్చుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తలలోనే రెండు బుల్లెట్ గాయాలు ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఆస్పత్రికి తరలించే లోపే ఎమ్మెల్యే ప్రాణాలు విడిచినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. గురుప్రీత్ గోగి 2022లో ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. లుధియానా వెస్ట్ నియోజకవర్గంలో పంజాబ్ మాజీ మంత్రి, సిట్టింగ్ ఎమ్మెల్యే భరత్ భూషణ్‌ను గురుప్రీత్ ఓడించారు. ఆయనపై 7,500 ఓట్ల మెజార్టీతో గోగి గెలుపొందారు. ఇక శుక్రవారం పంజాబ్ స్పీకర్ కుల్తార్ సంధ్వాన్‌తో కలిసి లోహ్రీ ఫంక్షన్‌కు ఎమ్మెల్యే గోగి అటెండ్ అయ్యారు.

# బైడెన్ ప్రభుత్వం ఎంతో ఒత్తిడి తెచ్చింది.. మెటా సీఈఓ జుకర్‌బర్గ్ ఆరోపణలు



బామాతో చెప్పిన విషయం అదే: ట్రంప్

**వాషింగ్టన్:** జోబైడెన్ నేతృత్వంలోని ప్రభుత్వంపై మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ తీవ్ర ఆరోపణలు చేశారు. కొవిడ్ సమయంలో వ్యాక్సిన్ దుష్ప్రభావాల గురించి పోస్టులు తీసేయాలని ఒత్తిడి చేసిందన్నారు. 'ద జో రోగన్ ఎక్స్‌పీరియన్స్' పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన ఈమేరకు స్పందించారు. "బైడెన్ ప్రభుత్వం కొవిడ్ టీకాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నప్పుడు ఈ పరిస్థితి ఎక్కువగా కనిపించింది. వ్యక్తిగతంగా నేను టీకాలకు అనుకూలంగా ఉంటాను. వాటివల్ల ప్రతికూలత కంటే సానుకూల ఫలితాలే ఉంటాయి. అయితే కొవిడ్ టీకాలను తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్న వేళ.. వాటి గురించి వినిపించిన వాదనలను సెన్సార్ చేయడానికి ప్రయత్నించారని నాకు అనిపించింది. వ్యాక్సిన్‌లతో సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని చెప్పే పోస్టులన్నీ తీసేయాలని, తన సామాజిక మాధ్యమంలో అభ్యంతరకరంగా పరిగణించిన కంటెంట్‌ను సెన్సార్ చేయాలని వైట్‌హౌస్ సిబ్బంది నుంచి ఒత్తిడి వచ్చింది. అందంతా హాస్యాస్పదంగా ఉండటమే కాక, అలా చేయకూడదని నాకు అనిపించేది" అని జుకర్‌బర్గ్ తెలిపారు. టైటానిక్ నటుడు లియోనార్డో డికాప్రియోపై వచ్చిన మీమ్ కూడా వారు తీసేయమన్న పోస్టుల్లో ఒకటని పేర్కొన్నారు. వ్యాక్సిన్ దుష్ప్రభావాలతో కొన్ని సంవత్సరాల తర్వాత ప్రజలు పరిహారం పొందుతారేమో అన్నట్టుగా ఉన్న ఆ మీమ్ వైరల్ అయింది.


ఇదిలాఉంటే.. నకిలీ, హానికర సమాచార వ్యాప్తి కట్టడి కోసం అనుసరిస్తోన్న సెన్సార్‌షిప్ విధానాల్లో మెటా మార్పులు చేసినట్లు ఇటీవల జుకర్ బర్గ్ ప్రకటించారు. "సెన్సార్‌షిప్ అధిక స్థాయిలో ఉన్న పరిస్థితికి చేరుకున్నాం. ప్రస్తుతం మేం మా తప్పులను తగ్గించుకోవడంపై దృష్టిపెడ తాం. మా విధానాలను సరళీకరించి, మా ప్లాట్‌ఫాంలలో స్వేచ్ఛ, భావవ్యక్తీకరణను పునరుద్ధరించేదిశగా చర్యలుతీసుకుంటాం" అని జుకర్ బర్గ్ ఓ వీడియో విడుదలచేశారు. జుకర్‌బర్గ్ ప్రకటన వెలువడగానే ట్రంప్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సానుకూలంగా స్పందించిన సంగతి తెలిసిందే.

# చత్తీస్‌ఘడ్‌లో ఐఈడీ పేలుడు.. సీఆర్పీఎఫ్ జవానుకు గాయాలు



**బీజాపూర్:** చత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఐఈడీ పేలుడు సంభవించింది. ఆ ఘటనలో సీఆర్పీఎఫ్ జవాను గాయపడ్డాడు. మహాదేవ్ ఘాట్ ఏరియాలో ఈ ఘటన జరిగింది. జనవరి 11వ తేదీన 196వ బెటాలియన్‌కు చెందిన సీఆర్పీఎఫ్ జవాన్లు కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఐఈడీ పేలుడు జరిగింది.

# గ్రీన్ ఎనర్జీలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు: చంద్రబాబు



**విశ్వంభర, అమరావతి:** గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. మీడియాతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో ఆయన మాట్లాడారు. అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కానుందని తెలిపారు. ఈ హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయని పేర్కొన్నారు. హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. అల్యూమినియం, ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని వివరించారు."గ్రీన్‌కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టేకోవర్ చేయనుంది. ఇక్కడ గ్రీన్ అమోనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారు. ఈ ప్లాంటపై రూ.25 వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నారు. రిలయన్స్ కంపెనీ బయో కంప్రెస్డ్ గ్యాస్ తయారీకి 500 కేంద్రాలు పెడుతోంది. ఒక్కో కేంద్రానికి రూ.130 కోట్లు పెట్టుబడి పెడుతున్నారు. బయోగ్యాస్‌కు ఉపయోగపడే గడ్డి ద్వారా ఇది తయారవుతుంది. గడ్డి పెంచడానికి ఎకరాకు రూ.30 వేలు కౌలు రైతులకు రిలయన్స్ చెల్లించనుంది. బెంగళూరు సంస్థ స్వాపింగ్ బ్యాటరీల మోడల్‌ను కుప్పానికి తెచ్చింది. సూర్యఘర్ అమలులో ఉన్న ఇళ్ల యజమానులకు స్వాపింగ్ బ్యాటరీల ఛార్జింగ్‌కు డబ్బు చెల్లిస్తారు. దీంతో వారికి అదనపు ఆదాయం చేకూరనుంది. సౌర విద్యుత్ ఉత్పత్తిపై కొత్త ఆలోచనలు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం సౌర ఫలకాలు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నాం" అని చంద్రబాబు తెలిపారు.

**అందుకే నేను ప్రతి సంక్రాంతికి మా ఊరికి వెళ్తున్నాను**

తెలుగు ప్రజలందరికీ ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజ లందరిలో సంక్రాంతి కొత్త వెలుగులు, ఆనందం నింపాలని ఆకాంక్షించారు. పండగ సమయంలో ఊరెళ్లి అందరితో సంతోషంగాగడపాలని.. అందుకే తాను ప్రతి సంక్రాంతికి ఊరికి వెళ్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు."పండగ సమయంలో ప్రతి ఒక్కరూ తమ ఊరు వెళ్లి నలుగురితో కలవటం అలవాటు చేసుకోవాలి. అందుకే నేను ప్రతి సంక్రాంతికి మా ఊరికి వెళ్తాను. ఊరు వెళ్లే సంప్రదాయానికి భువనేశ్వరే కారణం. పాతి కేళ్ల క్రితం ఆమె పట్టుబట్టి మొదలుపెట్టిన ఈ సంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటిస్తున్నాం. మానవ సంబంధాలు తగ్గి పోతున్న ఈ రోజుల్లో ఒకచోట అంతా కలవటం, మాట్లాడుకోవ డం ఎంతో అవసరం. మనం ఆనందంగా పండగ చేసుకునేట ప్పుడు ఊరిలో పేదవారు కూడా ఆనందంగా ఉండేలా చూడా ల్సిన బాధ్యత మనపై ఉంది. వారికి చేయూతనిచ్చి నిలబెట్టాల్సిన బాధ్యత మిగిలినవారిపై ఉంది. ఈ విధానం ప్రోత్సహించడానికే పీ4 కాన్సెప్ట్ పేపర్‌ను ఆదివారం విడుదల చేస్తున్నాం. దీనిపై అన్ని స్థాయిల్లో చర్చ జరిగాక అమల్లోకి తెస్తాం" అని చంద్రబాబు తెలిపారు.

## ప్రయాణికుల రద్దీ.. ఏపీఎస్ఆర్టీసీకి సీఎం చంద్రబాబు కీలక సూచనలు



విశ్వంభర, అమరావతి: సంక్రాంతి పండుగ రద్దీ నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల బస్సులు తీసుకొని ప్రయాణికులను ప్రధాన పట్టణాల నుంచి పల్లెలకు పంపేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు, రవాణా శాఖ అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఫిట్‌నెస్ ఉన్న బస్సులను ఎంపిక చేసి వాటి ద్వారా ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు పంపే ఏర్పాట్లు చేయాలని సూచించారు. రద్దీ తీవ్రంగా ఉన్న మార్గాల్లో ఈ తరహా ఏర్పాట్లతో ప్రజలకు కొంత మేర ఇబ్బందుల్లేకుండా ఉంటుందని అభిప్రాయపడ్డారు.సంక్రాంతి పండుగకు తెలంగాణ సహా ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి ఏపీకి పెద్ద ఎత్తున ప్రజలు వస్తున్నారు. ప్రయాణికుల రద్దీతో ఏపీలోని ప్రధాన నగరాలైన విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం సహా పలు నగరాల్లో బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. నగరాలు, పట్టణాల నుంచి సొంత గ్రామాలకు వెళ్లేందుకు వస్తున్న లక్షలాదిమంది ప్రయాణికులకు ఆర్టీసీ బస్సులు సరిపోవడం లేదు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు అధికారులకు సూచనలు చేశారు.


## శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళ్తున్నారా..? మీకు ఈ విషయం తెలుసా..?



శ్రీశైలం: ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో ఈనెల 13నవార్షిక ఆరుద్ర ఉత్సవం నిర్వహిం చనున్నారు. ప్రతి నెలలో ఆరుద్ర ఉత్సవం నిర్వహిస్తుండగా.. ధనుర్మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున వార్షిక ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ సందర్భంగా 12న రాత్రి 10 గంటల నుంచి మల్లికార్జున స్వామివారికి మహాన్యాస పారాయణం, లింగోద్భవకాల ఏకాదశరుద్రాభిషేకం, అన్నాభిషేకం, 13న తెల్లవారు జామున స్వామివారికి ప్రాతఃకాల పూజల అనంతరం నందివాహన సేవ, గ్రామోత్సవం నిర్వహించనున్నారు. 12న రాత్రి 10 గంటలకు ఉత్సవంనిర్విఘ్నంగా జరగాలని మొదట గణపతి పూజ జరుపుతారు. అనంతరం లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ.. దేశం సుభిక్షంగా, సుఖశాంతులతో విలసిల్లాలని వేదపండితులు సంకల్పం పటిసారు. ఆ తర్వాత మహాన్యాసాన్ని జరిపి స్వామివారికి లింగోద్భవకాల రుద్రాభిషేకం చేస్తారు. పంచామృతాలు, ఫలోదకాలతో పాటు ఆలయ ప్రాంగణంలోనిమల్లికాగుండ పుణ్యజలంతో శాస్త్రో క్తంగా అభిషేకం నిర్వహిస్తారు.ఆలయ అర్చకులు,వేదపండితులు రుద్రమంత్రాలను పఠిస్తూ అభిషేక క్రతువులు జరుపుతారు. ఆ తర్వాత స్వామివారికి అన్నాభిషేకం, పుష్ప, బిల్వదళాలతో విశేష పూజలు నిర్వహిస్తారు. 13న వేకువ జామున ఉదయం 3 గంటలకు మంగళవాయిద్యాలు, అనంతరం 3.30 గంటలకు సుప్రభాత సేవ జరుగుతుంది. ప్రాతఃకాలపూజలు తర్వాత భ్రమరాంబ సమేత మల్లికారుజన స్వామివారల ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖ మండపంలోఉత్తరముఖంగా వేంచేపు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆ తర్వాత ముఖ మండప ఉత్తర ద్వారాన్ని తెరిచి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తారు. అనంతరం ఆలయ ఉత్తరభాగంలోనే నందివాహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు జరిపి.. క్షేత్ర ప్రధాన వీధుల్లో గ్రామోత్సవం నిర్వహిస్తారు. గ్రామోత్సవం తర్వాత ఉదయం 6 గంటల తర్వాత నుంచి భక్తులను దర్శనాలు, ఆర్జిత సేవలకు అనుమతించనున్నట్లు ఆలయ అధికారులు వివరించారు.

## గ్రీన్‌కో సోలార్ పార్క్‌తో భారీగా ఉపాధి అవకాశాలు: డిప్యూటీ సీఎం పవన్





**విశ్వంభర, కర్నూలు:** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శనివారం కర్నూలు జిల్లాలో పర్యటించారు. పిన్నాపురం వద్ద ఏర్పాటైన అతిపెద్ద గ్రీన్‌కో సోలార్ పార్క్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్‌ను ఏరియల్ వ్యూ ద్వారా అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం రోడ్డు మార్గంలో ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు."కేంద్రం అనుమతితో 365 హెక్టార్ల అటవీ భూమిని సంస్థ కొనుగోలు చేసింది. అందుకు నెల్లూరులో రూ. 36 కోట్ల విలువైన భూమిని సంస్థ ప్రభుత్వానికి ఇచ్చింది. ఫారెస్టు, రెవెన్యూ మధ్య 45 హెక్టార్ల భూమి వివాదంలో ఉంది. 11.49 ఎకరాలు రైతుల నుంచి గ్రీన్‌కో కంపెనీ తీసుకుంది. గ్రీన్‌కో కంపెనీకి అంతర్జాతీయంగా మంచి పేరుంది. దేశంలో రూ.లక్షన్నర కోట్ల పెట్టుబడి పెడుతోంది. మన రాష్ట్రంలో రూ.35వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మొత్తం 2,800 ఎకరాల్లో నిర్మిస్తోన్న ప్రాజెక్టు ఇది. ఇలాంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదు. ఈ భూమిపై రెవెన్యూ, అటవీశాఖ మధ్య చిన్న వివాదం వచ్చింది. వివాదం పరిష్కరించాలని కేంద్రానికి విన్నవించాం.ఇంత భారీ ప్రాజెక్టును నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉంది. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు పర్యాటక కేంద్రం కానుంది. కేంద్రం కూడా తగినంత సహకారం అందించాలి. గ్రీన్ కో కంపెనీ పిన్నాపురంలో ఇప్పటికే రూ.12వేల కోట్ల పెట్టుబడి పెట్టింది. మరో రూ.10వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు వల్ల జిల్లాకు, రాష్ట్రానికే కాదు.. దేశానికే మంచి పేరు వస్తుంది. సీఎస్ఆర్ కింద పలు కార్యక్రమాలు చేయాలని కోరుతున్నా. పాఠశాలలు, సేంద్రియ సాగు, గోవుల సంతతి పెంచేలా చూడాలి. 50వేల మందికి ఉపాధి కల్పిస్తున్న గ్రీన్ కో కంపెనీకి ధన్యవాదాలు" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

## సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో 3 రోజుల పాటు కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్



**విశ్వంభర, హైదరాబాద్:** సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జనవరి 13 నుంచి 15 వరకు కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్టు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్వీట్ ఫెస్టివల్ పోస్టర్‌ను మంత్రి విడుదల చేశారు."వివిధ రాష్ట్రాలకు చెందినవారు స్వీట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారు. ఇండోనేషియా, శ్రీలంక, కాఠ్‌మాండూ, స్కాట్‌లాండ్, మలేసియా, ఇటలీ, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ సహా మొత్తం 50 దేశాలకు చెందిన దాదాపు 150 మంది ఫ్లయర్స్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారు. ఈ మూడు రోజులు ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.. ఎవరైనా పాల్గొనవచ్చు. సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఫెస్టివల్ ఉంటుంది. సంస్కృతిలో భాగమే ఈ పండుగలు. గ్రామాల్లో కూడా సంస్కృతి, సంప్రదాయాలు పెంపొందించేలా పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలు చేసుకోవాలి. తెలంగాణలోని ప్రాచీన కట్టడాలు, దేవాలయాలను పర్యటించాలి. తెలంగాణ టూరిజం అందుకు తోడ్పాటు అందిస్తుంది" అని మంత్రి జూపల్లి తెలిపారు.

## సంక్రాంతి ఎఫెక్ట్: హైదరాబాద్- విశాఖపట్నం.. టికెట్ ధర రూ.17,500!



**విశ్వంభర, విశాఖపట్నం:** సంక్రాంతి పండగకు ప్రజలంతా పెద్ద ఎత్తున సొంతూళ్లకు వెళ్తుండటంతో బస్సులు, రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. మూడు, నాలుగు నెలల క్రితమే ట్రైన్‌కు రిజర్వేషన్ చేసినా వెయిటింగ్ లిస్టులు చాంతాడంత ఉన్నాయి. ప్రత్యేక బస్సులు, రైళ్లు వేసినా నిమిషాల వ్యవధిలోనే నిండిపోతున్నాయి. ఈ క్రమంలోనే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. దీంతో విమాన టికెట్లకు భారీగా డిమాండ్ పెరిగింది.హైదరాబాద్, బెంగళూరు నుంచి విశాఖ వచ్చే వారికి విమానటికెట్ ధరలు షాక్ కొట్టిస్తున్నాయి. శని, ఆదివారాల్లో హైదరాబాద్ నుంచి కనీసఛార్జీ రూ.17,500కి పైమాటే. బెంగళూరు నుంచి విశాఖ రావాలంటే కనీసం రూ.12 వేలు పెట్టాల్సిందే. సాధారణ రోజుల్లో హైదరాబాద్, బెంగళూరు నుంచి కనీస ధర రూ.3,400 నుంచి రూ.4 వేలు ఉండగా.. ప్రస్తుతం మూడు నాలుగు రెట్లు పెరిగిపోయింది. అయినప్పటికీ, సొంతూళ్లకు వెళ్లాలనే ప్రయాసతో వేలకు వేలు పెట్టుకొని ప్రయాణాలు సాగిస్తున్నారు.

## మంత్రి ఆనంపై టీటీడీ మాజీ ఛైర్మన్ ఫైర్.. నిరూపించకపోతే రాజీనామా చేయాలని డిమాండ్



**విశ్వంభర, అమరావతి :** ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డిపై టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ నాయకుడు భూమన కరుణాకర్ రెడ్డి ఫైర్ అయ్యారు. తిరుపతి ఘటనలో గాయపడ్డ వారిని పరామర్శించేందుకు వెళ్లిన వైసీపీ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడాలని డబ్బులు పంచారని, ఆసుపత్రిలో పరికరాలను ధ్వంసం చేసిన దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదయ్యాయని మంత్రి ఆరోపించారు.ఈ ఆరోపణలను భూమన ఖండించారు. దేవుడి మీద భక్తి ఉంటే సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను విడుదల చేయాలని, లేనిపక్షంలో మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకోవడానికి టీటీడీ తిరుపతిలో టోకెన్ల జారీ కేంద్రాలను ప్రారంభించింది.ఈ సందర్భంగా పద్మావతి పార్కులో నెలకొల్పిన కేంద్రం వద్ద జరిగిన తొక్కిసలాటలో 6గురు చనిపోగా మరో 48 మంది గాయపడ్డారు. గాయపడ్డవారిని రుయా, స్విమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు.ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం, రాష్ట్ర మంత్రులు పరామర్శించారు. వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌కూ పరామర్శించిన సమయంలో క్షతగాత్రులు వ్యతిరేకంగా మాట్లాడాలని కవర్లలో డబ్బులు పంచారని మంత్రి ఆనం ఆరోపించారు.

## తిరుపతి తొక్కిసలాట ఘటనలో చంద్రబాబును మొదటి ముద్దాయిగా చేర్చాలి : రోజా



**విశ్వంభర, అమరావతి :** తిరుపతి తొక్కిసలాట ఘటనలో ప్రభుత్వ వైఫల్యం చెందిందని , ఈ కేసులో సీఎం చంద్రబాబును మొదటి ముద్దాయిగా కేసు నమోదు చేయాలని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా డిమాండ్ చేశారు.శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఘటన జరిగి మూడు రోజులు కావస్తున్నా ఇంతవరకు ఒక్క కేసు నమోదు కాలేదని ఆరోపించారు. టీటీడీ ఛైర్మన్, ఈవో, ఏఈవో, ఎస్పీతో పాటు బాధ్యులైన వారందరిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో నిందితులపై చర్యలు తీసుకోకపోగా అధికారులను కాపాడాలనే చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందడంతో హిందూవుల మనోభావాలు సీఎం, డిప్యూటీ సీఎంకు ఇంకా తెలియరావడం లేదని అన్నారు. సంధ్యా థియేటర్ ఘటనలో ఒకరు చనిపోతే అల్లు అర్జున్‌కు మానవత్వం లేదని పవన్ కల్యాణ్ అన్నారని, గేమ్ ఛేంజర్ ఈవెంట్‌కు వెళ్లి ఇద్దరు చనిపోతే ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. తిరుమలలో ఇలాంటి ఘోరమైన దుర్ఘటనలు ఎప్పుడు జరుగలేదని అన్నారు. చంద్రబాబు ఏ ముహూర్తాన ముఖ్యమంత్రి అయ్యారో టీటీడీ పరువు, ప్రతిష్ట దిగజారే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. తనకు సంబంధించిన మనుషులను టీటీడీలో పెటుకున్నారని, వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. సెక్యూరిటీ ఆఫీసర్‌గా పనిచేసిన సుబ్బారాయుడిని తిరుపతి ఎస్పీగా పెట్టుకున్నారని విమర్శించారు. అంతకు ముందు ఆమె తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు.

## టీటీడీ పాలక మండలి రాజీనామా చేయాలి : మాజీ ఎంపీ భరత్ డిమాండ్



**విశ్వంభర, అమరావతి :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా టోకెన్ల జారీ కేంద్రం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు టీటీడీ పాలకమండలి బాధ్యత వహించి పదవులకు రాజీనామా చేయాలని వైసీపీ నాయకుడు, మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు.శనివారం రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యంతోనే ఆరుగురు ప్రాణాలు కోల్పోయ్యారని , భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేదని ఆరోపించారు. టీటీడీ ఛైర్మన్, ఈవోల మధ్య సమన్వయ లోపం ఉందని స్పష్టంగా తెలుస్తుందని విమర్శించారు. చంద్రబాబు ప్రచార పిచ్చి వల్ల రాజమండ్రి పుష్కరాల్లో 29 మంది ప్రాణాలు కోల్పోయ్యారని పేర్కొన్నారు. వైఎస్ జగ్ హయాంలో ఏనాడు, ఎక్కడా కూడా ఇటువంటి సంఘటనలు జరుగలేదని స్పష్టం చేశారు. క్షమాపణ చెబితే ప్రాణాలు తిరిగి వస్తాయా అని టీటీడీ ఛైర్మన్ వ్యాఖ్యానించడం దారుణమని అన్నారు. తిరుపతి ఒక బ్లాక్ డేగా మిగిలిపోతుందని అన్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ ఈ ఘటనను సుమోటోగా తీసుకుని పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు. ఈ మొత్తం ఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు.

## గంజాయి తరలిస్తున్న నిందితులు అరెస్ట్



**నిడదవోలు: నిడదవోలు** పట్టణంలో టిడ్కో ఇళ్ల సమీపంలో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న 11 మందిని అరెస్టు చేసినట్లు నిడదవోలు సీఐ గంగాధర్ తిలక్ శనివారం సాయంత్రం విలేకరులకు తెలిపారు. గత కొంతకాలంగా వీరు ఒడిశా సరిహద్దులోని ఏజెన్సీ ప్రాంతాలను గంజాయి తెచ్చి ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు రవాణా తీస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనిపై అందిన సమాచారం మేరకు నిడదవోలు ఎస్సై శోభన్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించి 11 మందిని అరెస్టు చేసి వారి నుంచి 22 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. దీని విలువ సుమారు రూ.1.10 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. వారిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

## కైలాసగిరిపై ఆకస్మిక తనిఖీలు

**విశ్వంభర, విశాఖ :**

విశాఖ పర్యటన మణిహారంగా పిలిచే కైలాసగిరి కొండ పర్యాటక ప్రాంతంలో వి.ఎం. ఆర్. డి. ఎ. ఛైర్మన్ ఎం. వి. ప్రణవ్ గోపాల్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శనివారం ఉదయం ఆయన కైలాసగిరి వచ్చి సందర్శకులు, పర్యాటకులతో మాట్లాడి అక్కడ కల్పించాల్సిన వసతులు తెలుసుకున్నారు. తాగునీటి అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం నిర్వహణపై సిబ్బందిపై మండిపడ్డారు. నిర్దేశించిన ధరల కంటే ఎక్కువగా వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కైలాసగిరి వచ్చిన ఆశ్రమం చిన్నారులతో ముచ్చటించారు. కొంత మంది చిన్నారులతో మాట్లాడి, వారినీ తన సొంత ఖర్చుతో సర్కులర్ రైల్ లో తీసుకువెళ్ళారు. ఆయనతో పాటుజాయింట్ కమిషనర్ కె. రమేష్ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కోడిపందెం శిబిరంపై దాడి.. పోలీసుల అదుపులో మాజీ ఎమ్మెల్యే



**విశ్వంభర, అమరావతి :** విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం రామవరంలో నిర్వహిస్తున్న కోడిపందెం శిబిరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య సహా పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 8 కోళ్లు, 20 కోడి కత్తులు, రూ. 2 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.కోడిపందెం నిర్వహణకు సంబంధించి పలువురి పాత్రపై విచారణ కొనసాగుతోందని పోలీసులు వివరించారు. సంక్రాంతి పండుగ సమయాల్లో కోడి పందెలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఎక్కడైనా కోడిపందెలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ప్రజలనే హరిగోశ పెట్టె చరిత్ర కాంగ్రెస్ పార్టీకే చెందుతుంది



**విశ్వంభర, మహదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని ఎలికేశ్వరం గ్రామంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులలో భాగంగా కెనాల్ పనులను అడ్డుకున్న రైతులకు మద్దతుగా సంఘీభావం తెలిపిన మాజీ స్పీకర్ మధుసూదనా చారి మంతిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్ సర్కార్ పరిహారం ఇవ్వకుండా అన్యాయం చేస్తాండ్లంటే దౌర్జన్యం చేస్తరా.. నియంతృత్వ వైఖరి కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి అధికారం ఉన్న లేకపోయినా ప్రజల కోసమే పోరాటం చేస్తం ఏడాదిలో ప్రజల విశ్వాసం కోల్పోయిన రేవంత్ సర్కార్ సమస్య తీవ్రతను గ్రహించి వెంటనే పరిష్కరించాలే మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసుధనాచారి ఎవరైతే అధికారం ఇస్తరో వాళ్ల బాగోగులకు బిన్నంగా ఆర్తనాదాలు కల్పించి అరిగోస పెట్టే చరిత్ర కాంగ్రెస్ పార్టీకే ఉందని మాజీ శాసన సభాధిపతి, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసుధనా చారి అన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా చేపట్టిన కెనాల్ పనులతో తమకు అన్యాయం జరుగుతుందని ఆందోళన చేస్తున్న మహాదేవ్‌పూర్ మండలం ఎల్కేశ్వరం ,సూరారం గ్రామాల్లో చిన్న కాళేశ్వరం భూనిరాస్వితులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌తో కలిసి ఆయన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు 1956 నుంచి 2014 వరకు ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలు అనేక కష్టనష్టాలను అనుభవించారన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంత ప్రజలను అనేక అన్యాయాలకు గురి చేసిందన్నారు. అయితే వీటన్నింటికి పరిష్కారం ఒక్క తెలంగాణరాష్ట్ర ఏర్పడటమే అని గుర్తించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ సాధన జీవితాశయంగా చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ ఉద్యమ శక్తికి తలొగ్గిన అప్పటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణాను ఇచ్చిందన్నారు. అయితే దేశం, రాష్ట్రంలో అత్యధిక శాతం వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని, వ్యవసాయమే జీవనాధారంగా చేసుకుని బతికుతున్న తరుణంలో ఆనాటి కాంగ్రెస్ పాలనలో ఏ రోజు రైతు సుఖంగా ఉన్న సందర్భాలు లేవన్నారు. సాగునీరు, కరెంటు, విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర కోసం గోసపడ్డారని, ఒక సందర్భంలో వ్యవసాయం దండుగ అనే పరిస్థితులు తీసుకువచ్చారన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ రైతుల ప్రయోజనాల కోసం అనేక మంచి నిర్ణయాలు తీసుకున్నారని, ఆ నిర్ణయాలు ప్రతి రైతు గుండెపై చేయి వేసుకుని ఆనందంగా ఉన్నారన్నారు. కానీ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఏడాది కాలంలోనే రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో రైతుభరోసా, రైతు రుణమాఫీ పేరు చెప్పిమోసం చేశారని, ఈనాడు మహాదేవ్‌పూర్ ప్రాంత రైతులు ఏం పాపం చేశారని అన్యాయం చేస్తున్నారనిఆయన ప్రశ్నించారు. తమకు నష్టపరిహారం అందలేదని,అన్యాయం జరుగుతుందని మొరపెట్టుకుంటే పోలీసులతో ఇంత దౌర్జన్యంచేయిస్తరా అని ఆయన అసహనం వ్యక్తం చేశారు. తాము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల కోసమే పోరాటం చేస్తున్నామని, కేసీఆర్ నాయకత్వంలో ప్రజా ప్రయోజనాలే ముఖ్యమన్నారు. చిన్న కాళేశ్వరం భూ నిర్వాసితుల ఆందోళనల తీవ్రతను ప్రభుత్వం గుర్తించాలని, ఈ ప్రాంత రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత మంత్రిగా శ్రీధర్‌బాబుకు ఉందన్నారు. ఏడాదిలోనే ఇంత దిగజారి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వాన్ని చరిత్రలో చూడలేదని, కాంగ్రెస్ ప్రభుత్వానిది నిర్మూలణాత్మమైన వైఖరి అని, అన్నింటికి పరిష్కారం పోలీసులే అని బావిస్తోందని, ప్రజలను అణిచివేయాలని చూస్తే తగినబుద్ధి చెప్తారని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## కాకతీయ పాఠశాల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**విశ్వంభర, ఎల్బీనగర్:** ఎల్బీనగర్ రింగ్ రోడ్డు కాకతీయ కాలనీ లోనీ కాకతీయ పాఠశాల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ ఉమా రెడ్డి తెలిపారు. శనివారం ఉమా రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో పండగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేలా సంక్రాంతి పండుగ విశిష్టత ను విద్యార్థులకు వివరిస్తామని తెలిపారు. విద్యార్థులు గోధా దేవి, హరి దాసు, సోధమ్మ, వివిధ వేషధారణలో ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీలు, బోగి మంటలు, బొమ్మల కొలువు, బోగి పండ్లు కార్యక్రమాలు నిర్వహించాం అని తెలిపారు. పిల్లలకు ముగ్గుల పోటీల లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుచరిత రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## గుల్ మొహర్ ఆవిష్కరణ



**విశ్వంభర, హైదరాబాద్:** ప్రముఖ హిందీ కవి గుల్జార్ కవిత్వాన్ని తెలుగులో స్వేచ్ఛానువాదం వెన్నెల సత్యం చేయడం అభినందనీయం అని తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి అన్నారు. వెన్నెల సత్యం స్వేచ్ఛానువాదం చేసిన గుల్ మొహర్ పుస్తకావిష్కరణ సభ హైదరాబాద్ బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి, విమర్శకులు ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ గుల్జార్ ప్రేమ కవిత్వాన్ని స్వచ్ఛంగా వెన్నెల సత్యం అనువాదం చేశారని తెలిపారు. మూల రచయిత భావం చెడకుండా అనువాదం చేయడం కత్తిమీద సాము లాంటిదని, అలాంటి పని వెన్నెల సత్యం చేయడం అభినందనీయం అని అన్నారు. అలాంటి శ్రమజీవులు సృజకారులుగా మారితే మంచి సాహిత్యం సమాజానికి అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సభలో ప్రముఖ సినీ గీత రచయిత మౌనశ్రీ మల్లిక్, ప్రముఖ కవి, ఐఆర్ఎస్ అధికారి జెల్ది విద్యాధర రావు, రచయితలు రాపోలు సీతారామరాజు, డా. జయప్రకాష్, మోహన్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైనటువంటి కర్నాటి విక్రమ్ రెడ్డి కి నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, మున్సిపాలిటీ బీజేపీ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విక్రం రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారి కష్టసుఖాల్లో బాగామవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు సక్రనాయక్, బోద్య, పత్య నాయక్, రమేష్, శీవరాం, కళ్యాణ్, పాల్గొన్నారు.

# క్రీడలతోపాటు చదువు పైన దృష్టి పెట్టాలి

**– ఎమ్మెల్యే కసిరెడ్డి**



**విశ్వంభర, తలకొండపల్లి:** తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా సీపీఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి కల్వకుర్తి ఎమ్మెల్యే క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. అనంతరం దాతల సహకారంతో సమకూర్చిన టీ షర్టు, బ్యాట్లు, బాల్స్ తదితర మెటీరియల్ క్రీడాకారులకు ఎమ్మెల్యే అందజేశారు. అంతకుముందు దాతల సహకారంతో ప్రాథమిక పాఠశాలలో సుమారు 1.50 వేల రూపాయలతో చిన్నపిల్లల వ్యాయామం కోసం ఏర్పాటు చేసిన మెటీరియల్ ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఉన్నత పాఠశాలలోని శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల గదులను స్థానిక ప్రధానోపాధ్యాయుడు రామనాథంతో కలిసి పరిశీలించారు. నూతన స్కూల్ బిల్డింగ్ నిర్మాణం కోసం నిధులు కేటాయించే విధంగా చూస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం మరియు స్నేహభావం పెరుగుతుందని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడలతోపాటు చదువుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూర్ ప్రభాకర్ రెడ్డి, డిసిసి మోహన్ రెడ్డి, ఏఎంసీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు అంజయ్య గుప్తా, అజీమ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో పండుగ పూట విషాదం



**విశ్వంభర, సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు మృతి చెందడం బాధాకరమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులు అకాల మరణం చెందడం తన మనస్సును కలిచి వేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు సూచించారు. పండుగ వేళ బిడ్డల్ని కోల్పోయి బాధలో ఉన్న కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ఘటన జరిగింది ఇలా..**

హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌కు చెందిన ఏడుగురు యువకులు శనివారం ఉదయం కొండపోచమ్మ సాగర్ చూసేందుకు వచ్చారు. అక్కడ చాలాసేపు సరదాగా గడుపుతూ వీడియోలు తీసుకున్నారు. ఈ క్రమంలో సెల్ఫీ దిగేందుకు ప్రయత్నిస్తుండగా వారంతా డ్యామ్‌లో పడి గల్లంతయ్యారు. ఇది గమనించిన స్థానికులు వారిని రక్షించే ప్రయత్నాలు చేశారు. కానీ అప్పటికే ఐదుగురు యువకులు మరణించారు. మిగిలిన ఇద్దరిని సురక్షితంగా కాపాడారు.

## స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే నాగరాజు



**విశ్వంభర, వరంగల్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65పరిధి ఎల్లాపూర్ గ్రామ సమీపం లోని మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ 3వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించిన వేడుకల్లో న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ నడుమ పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే నాగరాజు కి యాజమాన్యం స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే చైర్మన్, అధ్యక్షులు డైరెక్టర్స్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాల, హాస్టల్ తనిఖీ చేస్తూ బడుగు బలహీన వర్గాల పిల్లల అన్ని వసతులు కల్పిస్తూ వారికి అండగా ఉంటూ ప్రైవేట్ స్కూల్స్ తో పోటీపడుతూ గవర్నమెంట్ స్కూల్స్ కూడా ఇప్పుడు ముందుకు వస్తున్నాయి చాలా సంతోషం. ఈరోజుల్లో హాస్టల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కావున తల్లిదండ్రులను తప్పనిసరిగా వారికి కేటాయించవలసిన సమయం కేటాయించి వారితో మీరు తప్పనిసరిగా స్కూల్లో జరిగే కార్యక్రమాలు వారు చదివే చదువు వారు నేర్చుకునే విధానం చేసే విధానం నడవడిక అన్నిట్లో కూడా మీరు భాగస్వాములు కావాలని నేను వేదిక మీద మీ అందరిని కోరుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్ జోస్ నేదుముద్దన్, స్కూల్ అధ్యక్షులు గండ్ర సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తా

విశ్వంభర, దమ్మపేట: ఈరోజు పూసుకుంట కటుకూరు గ్రామాల్లో జరిగిన శంకుస్థాపన కార్యక్రమాలలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణని ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి పొగడ్తలతో ముంచేత్తారు. కారణం ఎన్నో దశాబ్దాల కాలం నుంచి ఎందరో మంత్రులు ఎన్నో ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు వచ్చినప్పటికీ ఈ పూసుకుంటా కటుకూరు గ్రామాలను గాలికి వదిలేసారు. కానీ ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నన్ను వెంబడించి ప్రతి పనిని దగ్గరుండి నా చేత చేయించుతున్నారని ఇటువంటి ఎమ్మెల్యే మీకు ఉండటం మీ అదృష్టమని మీ ఎమ్మెల్యే ఒక కార్యసాధకుడని నాకున్న నలుగురు ఎమ్మెల్యేలలో నన్ను అనునిత్యం వెంబడిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని నాకంటే కూడా తనే ఎక్కువ కష్టపడుతున్నారని ప్రజలకు గుర్తు చేశారు. అలాగే జారీ ఆదినారాయణ మాట్లాడుతూ ఈ గ్రామంలో నేను పల్లెనిద్ర చేశానని ఆ సమయంలో ఈ గ్రామ ప్రజలకు నేను చేయగలిగినటువంటి సహాయం చేస్తానని గెలిచిన గెలవకపోయినా మీ మధ్యలో ఉంటానని నేను ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నో దశాబ్దాలుగా ఎవరూ పట్టించుకోని ఈ గ్రామాలను అభివృద్ధి చేసే అదృష్టం మీరు నాకు కలిగించారని ప్రజలకు తెలియజేశారు. ఈ గ్రామానికి కావలసిన అన్ని మౌలికపరమైన వసతులను కల్పిస్తానని హామీ ఇచ్చారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

**విశ్వంభర, హైదరాబాద్:** టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గూడూరి శ్రీనివాస్ పిలుపు మేరకు శనివారం గాంధీభవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు చేనేత జౌళి శాఖ మంత్రి చేనేత కార్మికులకు వరాల జల్లు కురిపించిన సందర్భంగా తెలంగాణ నేతన్న పొదుపు పథకం, తెలంగాణ నేతన్న భరోసా పథకం, తెలంగాణ నేతన్న భద్రతా పథకం, ప్రకటించి 163 కోట్ల రూపాయలు జీ ఓ నెంబర్ 3 ద్వార నిధులు విడుదల చేసిన సందర్భంగా మస్నా రవి కుమార్ నేత టీపీసీసీ చేనేత విభాగం రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ ఆధ్వర్యం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి జగదీశ్వర్, రామకృష్ణా పురం డివిజన్ డివిజన్ ప్రెసిడెంట్ పున్న గణేష్, తలాటి రమేష్ ,భోగ జగదీశ్ నేత, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ బాలె, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు నేత, జెల్ల జగన్నాథం సంఘం రమేష్,అమృతం కళ్యాణ్,శివ కుమార్,ఏజిపి హిమాంష్ వర్మ, హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కోట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**సీపీఐ ఎంఎల్ మాస్ లైన్**




**విశ్వంభర, కర్నూల్:** ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేకమైనటువంటి హామీల ఇచ్చి ఇప్పుడు ఏవో సాకులు చూపించి అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని తక్షణమే అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఆంధ్ర ప్రదేశ్ ఇన్చార్జ్ సూర్యం డిమాండ్ చేశారు. అనంతరం ఉమ్మడి కర్నూలు పార్టీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అనేకమైన ఉచిత హామీలు ఇచ్చి ఇప్పుడు ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదని ప్రజలను మోసం చేస్తున్నాడు నిరుద్యోగ భృతి, అమ్మఒడి,రైతులకు పెట్టుబటి సహాయం,మహిళలకు నెలకు 1500 రూపాయలు,ఉచిత బస్ ప్రయాణం ఏటా డీఎస్సీ తదితరులు హామీలు వాటిని ప్రభుత్వం విస్మరించిందని హామీలు అమలు అయ్యేవరకు ఉద్యమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల సభ్యులు తిరుపాల్, ఆర్లప్ప, ఆశీర్వాదం , రాజేష్ పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభించిన కసిరెడ్డి నారాయణరెడ్డి



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండలం పెద్దిరెడ్డి చెరువు తండా, కొండ్రిగానీ బోడుతండా గ్రామ పంచాయతీలో మాజీ సర్పంచ్ సెవ్యా బాబోజీ సహకారంతో రాజు నాయక్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ కేబిటి గ్రౌండ్ లో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. టీం సభ్యులతో పరిచయం చేసుకొని అనంతరం టాస్ వేసి కేబిటి క్రికెట్ టోర్నీ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్య నాయక్, ఏ.ఎం.సి వైస్ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి, ఏ.ఎం.సి డైరెక్టర్ అజీమ్, చేగురి వెంకటేష్, గురిగాళ్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మట్ట వెంకటయ్య గౌడ్ రూ.2 లక్షల విరాళం



**విశ్వంభర, వెల్దండ:** మండల కేంద్రంలో రజకుల అరాధ్య దైవం శ్రీ మడేలయ స్వామి నూతన ఆలయ నిర్మాణానికి వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మట్ట వెంకటయ్య గౌడ్ రూ. 2 లక్షల విరాళం ప్రకటించారు. శనివారం శ్రీ మడేలయ్య స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులకు రెండు లక్షలు విరాళం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మట్ట వెంకటయ్య గౌడ్ కు శ్రీ మడేలయ్య స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి, పుల్లయ్య, హమీద్, రజకుల సంఘం అధ్యక్షుడు రెవల్లి రవి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, కమిటీ సభ్యులు ఉన్నారు.

## రామ్‌రెడ్డిపల్లిలో క్షేత్ర ప్రదర్శన



**విశ్వంభర, తెలకపల్లి:** తెలకపల్లి మండల పరిధిలోని రామ్‌రెడ్డిపల్లి గ్రామంలో శనివారం రైతులు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ మేరుఃకు మిర్చి సాగును పరిశీలించారు. రైతు అతినారపు లక్ష్మణ్ పంట పొలంలో రెండు ఎకరాలు సాగుచేసిన నన్ హేమ్స్ కంపెనీ కి చెందిన ఆర్మర్ రకం మిర్చి పంటను మంచి దిగుబడి వస్తుందన్నారు. కంపెనీ ప్రతినిధి ముజీబ్ భాష, ఫీల్డ్ అధికారి శ్రీశైలం ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన దాదాపు 60 మంది రైతులతో నిర్వహించారు. రైతు సాగుచేసిన మిర్చిలో మొదటిసారిగా ఎకరాకు 8 క్వింటాళ్ల చొప్పున దిగుబడి వచ్చిందన్నారు. ఇంకా మూడు సార్లు పంట దిగుబడి రానున్నట్లు రైతు పేర్కొన్నారు, గతంలో ఇతర రకాల మిర్చి పంట సాగు చేశానని, ఈ విధంగా ఎప్పుడు దిగుబడి రాలేదని రైతు అభిప్రాయపడ్డారు. అనంతరం కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్మర్ రకం మిర్చి విత్తనం కొత్తగా రూపొందించినట్లు చెప్పారు. ఎకరాకు కనీసం 30 క్వింటాళ్ల చొప్పున పంట దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ రకం మిర్చి సాగును చేపట్టి రైతులు అధిక దిగులు సాధించి అభివృద్ధి చెందవచ్చని సూచించారు. మిర్చి దిగుబడులు మంచి ఫైనింగ్, కారం కలిగి మార్కెట్లో ధర సైతం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. క్షేత్ర ప్రదర్శనలో రైతులు వేముల వెంకటయ్య, బొందయ్య, శ్రీనివాసులు, ధర్మయ్య, రామకృష్ణ, చింత వెంకటయ్య, నారయ్య తదితర రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ దగ్ధం

**విశ్వంభర, మాడుగుల:** మాడుగుల మండలం ఇర్విన్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్ ను దగ్ధం చేసిన సంఘటన చోటు చేసుకుంది. సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఇర్విన్ గ్రామానికి చెందిన బూడిద గోవిందు, తండ్రి రాములు వ్యవసాయ పనులు ముగించుకొని అతని యొక్క మోటార్ సైకిల్ (ఫ్యాషన్ ప్రో) ను శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు అతని ఇంటికి ముందు రోజు లాగే ఉంచాడు. తెల్లవారుజామున సుమారు మూడు గంటలకు మూత్రానికి లేచి బయటికి రాగా అతని మోటార్ సైకిల్ మంటలో కాలిపోతుంది. వెంటనే అతను భార్య అలివేలు ఇద్దరు కలిసి మోటార్ సైకిల్ పై నీళ్లు పోసి మంటలు అర్పామని, ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్ తగలబెట్టినారని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాడుగుల సీఐ జగదీష్ తెలిపారు.

# తెలంగాణ ప్రజలకు దిల్ రాజు క్షమాపణ



తెలంగాణ ప్రజలకు నిర్మాత దిల్ రాజు క్షమాపణలు చెప్పారు. 'సంక్రాంతికి వస్తున్నాం' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారిన నేపథ్యంలో తాజాగా క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ సంస్కృతిని హేళన చేయడం తన ఉద్దేశం కాదని, ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని కోరారు. ''నిజామాబాద్ పట్టణంలో 'సంక్రాంతికి వస్తున్నాం' ఈవెంట్ చేశాం. మన దగ్గర సినిమా ఈవెంట్స్ పెద్దగా జరగవు. అప్పట్లో 'ఫిదా' సక్సెస్ మీట్ పెట్టాను. నిజామాబాద్ వాసిగా ఈ ప్రాంతంతో నాకున్న అనుబంధం అలాంటిది. మన సంస్కృతిలో ఉండే దావత్ గురించి, మటన్, తెల్ల కల్లు గురించి మాట్లాడాను. ఆ మాటల్లో తెలంగాణ వాళ్లను అవమానించానని, అవహేళన చేశానని కొంతమంది మిత్రులు కామెంట్లు చేసి, సోషల్‌మీడియాలో పెట్టారని తెలిసింది. 'తెలంగాణ దావత్ నేను మిస్సవుతున్నాను. సంక్రాంతికి వస్తున్న ఈ రెండు సినిమాలు విడుదలయ్యాక దావత్ చేసుకోవాలని ఉంది' అని చెప్పటం నా ఉద్దేశం. అదే విషయాన్ని ఈవెంట్ చివరిలోనూ చెప్పా. మన సంస్కృతిని నేను అభిమానిస్తా. అది అర్థం చేసుకోకుండా సోషల్‌మీడియాలో రాద్ధాంతం చేస్తున్నారని తెలిసింది. నిజంగా మీరందరూ ఆ మాట వల్ల మనస్తాపం చెందితే క్షమించండి. నిజంగా నా ఉద్దేశం అది కాదు''

''నిజామాబాద్ జిల్లా బాన్సువాడలో 'ఫిదా' తీశా. ప్రపంచ వ్యాప్తంగా ఆ సినిమాకు ఎంతో ఆదరణ వచ్చింది. కుటుంబ బంధానికి ఎంత విలువ ఇస్తామో అని చెప్పేందుకు తీసిన సినిమా.. అందులోని భానుమతి పాత్ర ద్వారా చెప్పాం. ఆ మూవీ పెద్ద హిట్. అలాగే, 'బలగం' తీసినప్పుడు తెలంగాణ సమాజం మమ్మల్ని అభినందించింది. 'ఇది మా సినిమా' అని ఇక్కడి ప్రజలు గుండెలకు హత్తుకున్నారు. అన్ని రాజకీయ పార్టీలు మాపై ప్రశంసలు కురిపించాయి. తెలంగాణ వాసిగా ఈ రాష్ట్ర సంస్కృతిని హేళన చేస్తానని ఎలా అనుకున్నారో తెలియదు. నా మాటలు తప్పుగా అర్థం చేసుకుని ఉంటే క్షమించండి. మనోభావాలు దెబ్బతిన్నాయని అనుకుంటున్న వారికి నా క్షమాపణలు''

**టెన్షన్ ఫ్రీ లైఫ్.. వెంకటేశ్ చెప్పిన నాలుగు జీవిత సూత్రాలు**

''సినిమా రంగంలో కిందిస్థాయి నుంచి ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా ఎదిగాను. ఇటు సినిమా ఇండస్ట్రీ, అటు ప్రభుత్వానికీ మధ్యలో ఉంటూ పరిశ్రమకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నా. తెలంగాణలో తెలుగు సినిమా అభివృద్ధి చెందడంతో పాటు, యువతకు ఉపయోగపడేలా పనిచేస్తా. ఇటీవల ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కూడా సూచనలు చేశారు. ఆ ప్రభుత్వంతో కూడా కలిసి పరిశ్రమ అభివృద్ధికి, తెలుగు సినిమాకు సహకారమందిస్తా. ఎఫ్‌డీసీకి రాజకీయాలతో సంబంధం లేదు. ఇలాంటి అనవసర విషయాల్లోకి నన్ను లాగొద్దని తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నా'' అని దిల్‌రాజు పేర్కొన్నారు.

## దానున్నుంచి కోలుకోవడంలోనూ

# ఫన్ ఉంది

## సమంత పోస్ట్ వైరల్

తనకు సంబంధించిన వ్యక్తిగత విషయాలను సమంత సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా ఆమె తన ఆరోగ్యంపై పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. ఇటీవల తాను చికెన్ గున్యా బారిన పడినట్లు సమంత తెలిపారు. దాని నుంచి కోలుకుంటున్నట్లు చెప్పారు. సమంత తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఇందులోభాగంగానే ఎప్పుడూ జిమ్ చేస్తుంటారు. తాజాగా ఓవైపు చికెన్ గున్యా నుంచి కోలుకుంటూనే మరోవైపు జిమ్‌లో వ్యాయామం చేస్తున్నారు. ఈ విషయాన్నే ఆమె ఇన్‌స్టా స్టోరీలో పోస్ట్ చేశారు. 'చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్లనొప్పుల నుంచి కోలుకోవడంలోనూ చాలా ఫన్ ఉంది' అంటూ బాధతో కూడిన ఎమోజీలను పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. దీంతో ఆమె త్వరగా కోలుకోవాలంటూ అభిమానులు కామెంట్స్ పెడుతున్నారు. ఇక సమంత నటించిన 'సిటడెల్: హనీ బన్నీ' ప్రస్తుతం 'అమెజాన్ ప్రైమ్ వీడియో' వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ప్రియాంకా చోప్రా నటించిన హాలీవుడ్ సిరీస్ 'సిటడెల్'కు ఇది ఇండియన్ వెర్షన్. ఈ సిరీస్‌ను సమంత ఎంతో కష్టపడి పూర్తి చేశారు. దీని తర్వాత కొంతకాలం విరామం తీసుకున్న సమంత మళ్లీ షూటింగ్స్‌లో బిజీ అవుతున్నారు. 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ఇటీవల ప్రకటించారు. అలాగే రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రానున్న 'రక్త్ బ్రహ్మాండ్' వెబ్ సిరీస్‌లోను చేయనున్నారు. ఇందులో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నట్లు తెలుస్తోంది.



## దయ చేసి సాయం చేయండి..

### పావలా శ్యామల

హాస్యనటి, సహాయనటిగా ఎన్నో తెలుగు చిత్రాల్లో నటించి ప్రేక్షకులకు చేరువయ్యారు పావలా శ్యామల. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనారోగ్య పరిస్థితులతో సినీ ఇండస్ట్రీకి దూరమైన ఆమె కష్టంగా జీవనం సాగిస్తున్నారు. తన దయనీయ పరిస్థితిని తెలియజేస్తూ సాయం చేయమని కోరుతున్న వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కాగా, తన ఆర్థిక ఇబ్బందులు గురించి తాజా వీడియోలో శ్యామల మాట్లాడుతూ.. ''ఎన్నో ఏళ్లుగా ఆర్టిస్ట్‌గా కష్టపడి బతికాను. గత మూడేళ్లుగా పడుతున్న కష్టాలు అందరికీ తెలుసు. చాలా ఇంటర్వ్యూల్లో నా కష్టాన్ని చెప్పుకొన్నా, ఎవరూ స్పందించలేదు. ఎలాగో ఇంతవరకూ లాక్కొచ్చాను. మాట్లాడలేకపోతున్నాను. ఒక ఆర్టిస్ట్ విషం తాగి చచ్చిపోతే మీకు మనశ్శాంతిగా ఉంటుందా? చెప్పండి. చాలా మంది హీరోలతో కలిసి నటించాను. ప్రస్తుతం ఆత్మహత్య చేసుకునే పరిస్థితులో ఉన్నా. ఎవరికీ స్పందించే గుణం లేదా? ఎవరి మనసూ కరగదా? ఇండస్ట్రీలోని పెద్దలకు ఈ విషయం తెలియజేయాలని కోరుకుంటున్నా'' అని శ్యామల వాపోయారు.గతంలో శ్యామల ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పుడు చిరంజీవి, పవన్‌కల్యాణ్, సాయిధరమ్ తేజ్, కాదంబరి కిరణ్, కరాటే కల్యాణి తదితరులు తమ వంతు సాయం చేశారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో సాయం చేసి ఆదుకోవాలని పావలా శ్యామల కోరుతున్నారు.

## టెన్షన్ ఫ్రీ లైఫ్.. వెంకటేశ్ చెప్పిన

# నాలుగు జీవిత సూత్రాలు



ప్రస్తుతం జనాలు ఎక్కువగా ఆందోళనకు గురికావడానికి కారణం వచ్చిన ఫలితాన్ని అంగీకరించలేకపోవడమేనని అగ్ర కథానాయకుడు వెంకటేశ్ అన్నారు. ఆయన కీలక పాత్రలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' . ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలు. దిల్‌రాజు నిర్మాత. సంక్రాంతి కానుకగా జనవరి 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈక్రమంలో 'ది రానా దగ్గుబాటి షో'కు చిత్రబృందం విచ్చేసి సందడి చేసింది. ఈసందర్భంగా తాను ఆచరిస్తున్న నాలుగు జీవిత సూత్రాలను వెంకటేశ్ పంచుకున్నారు. ''నావరకూ నేనెప్పుడూ జీవితంలో నాలుగు విషయాలు పాటిస్తా. కష్టపడటం.. నివేదించటం.. బయటకు వచ్చేయడం.. అంగీకరించడం.. మనం ఏ పని చేసినా కచ్చితంగా కష్టపడాలి. పని అయిన తర్వాత దాని ఫలితాన్ని ఈ ప్రపంచానికి వదిలేయాలి. ఈ రెండూ ఎంత ముఖ్యమో మరో రెండు కూడా అంతే ముఖ్యం. అవే బయటపడటం, ఫలితాన్ని అంగీకరించడం. నిత్యం ధ్యాన సాధన, నా గురువులు ఇచ్చిన సలహాలు స్వీకరించడం వల్ల ఇది నాకు సాధ్యమైంది. ఉదాహరణకు నేను 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ చేశా. కష్టపడి నా పని నేను పూర్తి చేశా. దానినుంచి బయటకు వచ్చేశా. ఫలితం ఏది వచ్చినా దాన్ని తీసుకుంటా. ప్రస్తుతం జనాలు ఆందోళనపడటానికి కారణం వారి జీవితంలో జరిగే వాటిని అంగీకరించలేకపోవడమే''

''సంక్రాంతికి వస్తున్నాం' పతాక సన్నివేశాలు కొత్తగా ఉంటాయి. ప్రేక్షకులకు అదిరిపోయే అనుభూతిని ఇస్తాయి. నా కెరీర్‌లో సుమారు ఏడెనిమిది సినిమాలు సంక్రాంతికి వచ్చి ఉంటాయేమో. ప్రతి తెలుగు కుటుంబం నా చిత్రాలను ప్రోత్సహించింది. అనిల్ రావిపూడితో తక్కువ సమయంలో మూడు సినిమాలు చేయటం ఆనందంగా ఉంది. ఏడాది విడిచి ఏడాది అనిల్‌తో సినిమా చేస్తా. ఇంట్లో వాళ్లతోనూ ఇదే చెబుతా. స్వచ్ఛమైన వినోదాన్ని అనిల్ అందిస్తారు'' అని వెంకటేశ్ అన్నారు.

**అందుకే 'సంక్రాంతికి వస్తున్నాం' అని పెట్టాం!**

ఈసందర్భంగా దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. ''వెంకటేశ్ గారు ఇద్దరు లేడీస్ మధ్య నలిగిపోతూ కష్టాలు పడితే, ఆ సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. 'ఇంట్లో ఇల్లాలు.. వంటింట్లో ప్రియురాలు' వంటి సినిమాలు ఎంత హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మేము సినిమా టైటిల్ ప్రకటించగానే సంక్రాంతి రిలీజ్ కోసమే ఈ టైటిల్ పెట్టామని అంతా అనుకున్నారు. కానీ, టైటిల్‌కు, కథకూ సంబంధం ఉంది. కథలోనే సంక్రాంతికి ప్రయాణం ఉంటుంది. పండగకు నాలుగు రోజుల ముందు జరిగే కథే ఇది. చివరకు కథ సంక్రాంతికి చేరుకుంటుంది. రాసుకున్న స్క్రిప్ట్ డిమాండ్ చేయడం వల్లే టైటిల్ పెట్టాం. వెంకటేశ్ గారితో తక్కువ సమయంలో మూడు సినిమాలు చేశా. ఇదిలాగే కొనసాగితే, భవిష్యత్‌లో ఆయనతో 10, 12 సినిమాలు చేస్తానేమో'' అని చెప్పుకొచ్చారు.

## 'మార్కో' సక్సెస్.. అందుకు ఆనందంగా ఉంది: ఉన్ని ముకుందన్



'మార్కో' తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు మలయాళ నటుడు ఉన్ని ముకుందన్. గత నెలలో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది. హిందీ మార్కెట్‌లోనూ ఇది విశేష ఆదరణ సొంతం చేసుకుంది. అదే సమయంలో అక్కడ రిలీజైన 'బేబీ జాన్'తో పోటీపడి విజయాన్ని అందుకుంది. దీనిపై తాజాగా ఉన్ని ముకుందన్ స్పందించారు. ఇలాంటి విజయాన్ని అందుకున్నందుకు ఆనందంగా ఉందని చెప్పారు. 'మార్కో'తో హింసను ప్రోత్సహించాలని తాము అనుకోలేదని అన్నారు. ''మా సినిమాకు విశేష ఆదరణ లభిస్తోంది. మలయాళ చిత్రపరిశ్రమకు సంబంధించి రికార్డులు సృష్టిస్తోంది. ఇలాంటి చిత్రంలో భాగమైనందుకు నాకెంతో సంతోషంగా ఉంది. మేము అనుకున్న దానిలో కేవలం 30 శాతాన్ని మాత్రమే స్క్రీన్‌పైకి తీసుకురాగలిగాం. మేము హింసను ప్రోత్సహించాలనుకోవడం లేదు. అనుకున్న కథను ప్రేక్షకులకు అర్థమయ్యే రీతిలో తీర్చిదిద్దాం. మానవ పరిణామంలోనే హింస ఎల్లప్పుడూ భాగమే. నేటి రోజుల్లో ప్రపంచ సినిమాలో హింస, యాక్షన్ భాగమైంది. ప్రేక్షకులు కూడా ఎంతో పరిణతి చెందారు. యాక్షన్ తరహా చిత్రాలను వీక్షించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు'' అని ఉన్ని ముకుందన్ తెలిపారు.ప్రతీకారం ప్రధానంగా.. హింసకి పరాకాష్ట అనిపించే సన్నివేశాలతో సాగే కథతో 'మార్కో' తెరకెక్కింది. హనీఫ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా ఇది రూపుదిద్దుకుంది. రూ.30 కోట్ల బడ్జెట్‌తో ఇది సిద్ధమైంది. గత నెలలో ఇది మలయాళంలో విడుదలైంది. జనవరి 1న తెలుగులో రిలీజైంది.

## ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు కేఎల్ రాహుల్ ఎంపికపై

# బీసీసీఐ యూ టర్న్!



**ముంబయి:** ఆస్ట్రేలియా పర్యటన తర్వాత భారత్ టీ20, వన్డే సిరీస్‌లను ఆడేందుకు సిద్ధమవుతోంది. జనవరి 22 నుంచి ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లు జరగనున్నాయి. అనంతరం ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఉంది. ఐసీసీ టోర్నీకి సన్నద్ధంగా ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌ను వినియోగించుకోవాలని టీమ్‌ఇండియా భావిస్తోంది. అయితే, ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి ఇవ్వాలని సీనియర్ ఆటగాడు కేఎల్ రాహుల్ విజ్ఞప్తిని బీసీసీఐ సున్నితంగా తిరస్కరించినట్లు వార్తలు వస్తున్నాయి. తొలుత అందుకు అంగీకరించినా.. ఛాంపియన్స్ ట్రోఫీకి అంతగా సమయం లేకపోవడంతో అందర్నీ సమాయత్తం చేసేందుకు ఏ అవకాశాన్ని వదులుకోకూడదని బోర్డు భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ''మిడిలార్డర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌కు మొదట రెస్ట్ ఇవ్వాలని సెలక్షన్ కమిటీ భావించింది. కేఎల్ కూడా విశ్రాంతి కావాలని కోరాడు. కానీ, ఇప్పుడు బీసీసీఐ మాత్రం పునరాలోచనలో పడింది. వన్డే సిరీస్‌లో ఆడాలని కేఎల్‌ను అడిగింది. ఛాంపియన్స్ ట్రోఫీకి మ్యాచ్ ప్రాక్టీస్ అయినట్లు ఉంటుందని వివరించింది. మరి దానికి కేఎల్ అంగీకరిస్తాడో, లేదో చూడాలి'' అని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి.

**షమీ రావడం ఖాయమేనా?**

జాతీయ జట్టులోకి ఎప్పుడెప్పుడు వద్దామా? అని ఎదురుచూస్తోన్న క్రికెటర్ మహ్మద్ షమీ. శస్త్రచికిత్స అనంతరం మోకాలిలో వాపు రావడంతో ఆసీస్ పర్యటనలకు ఎంపిక కాలేదు. దానినుంచి కోలుకున్న షమీ.. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడేందుకు ఉత్సాహంగా ఉన్నాడు. అంతకుముందు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో ఆడి ఫిట్‌నెస్‌ను మళ్లీ నిరూపించుకోవాలనే ఉద్దేశంతో ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. జాతీయ క్రికెట్ అకాడమీలోని స్పోర్ట్స్ సైన్స్ వింగ్ నుంచి అనుమతి వస్తేనే షమీని బీసీసీఐ సెలక్షన్ కమిటీ పరిగణనలోకి తీసుకుంటుంది.

**వీరిద్దరిలో ఎవరికి అవకాశం?**

వికెట్ కీపింగ్ విషయంలో సెలక్టర్లకు తలనొప్పి తప్పేలా లేదు. రిషభ్ పంత్‌కు విశ్రాంతి ఇస్తారని అనుకుంటున్నా. ఛాంపియన్స్ ట్రోఫీ ముందు అలాంటి సాహసం చేయకపోవచ్చు. ఒకవేళ పంత్‌ను విశ్రాంతి పేరుతో పక్కనపెడితే.. వికెట్ కీపర్‌గా సంజూశాంసన్ ముందు వరుసలో ఉన్నాడు. అలాకాకుండా పంత్ ఉన్నా.. సంజూను బ్యాకప్‌గా తీసుకోవడం ఖాయమేనని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.

## విరాట్‌కు సలహాలిస్తే..

# పొరపాటు ఏంటో అడుగుతాడు

**భారత మాజీ కోచ్ భరత్ అరుణ్**



**ముంబయి:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడ్డాడు. సెంచరీ చేసినప్పటికీ నిలకడలేని ఆటతీరు ప్రదర్శించాడు. ఆఫ్‌సైడ్ వెళ్లే బంతులను వెంటాడి పెవిలియన్‌కు చేరాడు. క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ నుంచి రవిశాస్త్రితో సహా మాజీలు చాలాసార్లు విరాట్‌కు సూచనలు ఇచ్చారు. సచిన్‌లా ఆఫ్‌సైడ్ బంతులను వదిలేయాలని చెప్పినా.. కోహ్లి మాత్రం పాటించలేదు. దీంతో సూచనలను తీసుకొనేందుకు విరాట్ సిద్ధంగా ఉండడని సోషల్ మీడియాలో కామెంట్లు రావడం మొదలైంది. వీటిపై భారత మాజీ కోచ్ భరత్ అరుణ్ స్పందించాడు. కోహ్లికి సూచనలు ఇస్తే తప్పకుండా ఆచరిస్తాడని.. ఎక్కడ పొరపాటు జరిగిందో చెప్పమని కోరుతాడని వెల్లడించాడు. పట్టించుకోకపోవడమనేది ఉండదని వ్యాఖ్యానించాడు. ''బ్యాటింగ్‌లో మార్పులు చేసుకోవాలని ఎవరైనా చెబితే తప్పకుండా కోహ్లి అడుగుతాడు. అప్పుడు మనం చెప్పిన కారణాలు సరిగ్గా అనిపిస్తే వాటిని పాటిస్తాడు. ఇలా చేయబట్టే అతడు ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా ఎదిగాడు. ఎప్పుడైనా ఈ పొరపాటు చేశావని చెబితే.. అందులో తప్పేంటి? పరుగులను ఎలా కోల్పోయాను? అని అడుగుతాడు. కోచ్‌ల నుంచి ప్రతి సూచనను తీసుకుంటాడు. అందుకు తగినట్లుగా మార్పులు చేసుకోవడానికి ప్రయత్నిస్తాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో తీవ్ర స్థాయిలో ఒత్తిడి ఉంటుంది. మైదానంలోకి దిగాక పరిస్థితులు విభిన్నంగా అనిపిస్తాయి'' అని భరత్ అరుణ్ తెలిపాడు.

**ఆదివారం బీసీసీఐ సమీక్ష..**

ఇంగ్లండ్‌తో సిరీస్‌లు, ఛాంపియన్స్ ట్రోఫీ ముంగిట బీసీసీఐ కీలక సమావేశం జరగనుంది. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో టీమ్‌ఇండియా ఓటమిపైనా ఆదివారం చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పనితీరుతోపాటు.. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఫామ్‌పైనా బీసీసీఐ సమీక్షించనుంది. భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఏం చేయాలనే దానిపై సమాలోచనలు చేయనుంది. అయితే గంభీర్, విరాట్, రోహిత్‌పై ఎలాంటి చర్యలు ఉండవని ఇప్పటికే క్రికెట్ వర్గాలు వెల్లడించిన సంగతి తెలిసిందే.

## వైడ్ బంతుల నిబంధనల్లో ఐసీసీ మార్పులు?

**లండన్:** ఇప్పటివరకు బ్యాటర్లకు మాత్రమే కాస్త ప్రయోజనంగా ఉన్న వైడ్ నిబంధనల్లో మార్పులకు ఐసీసీ శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. బౌలర్లకూ బెనిఫిట్ దక్కేలా మార్పులు చేయాలని అంతర్జాతీయ బోర్డు భావిస్తోందని మాజీ క్రికెటర్, ఐసీసీ క్రికెట్ కమిటీ సభ్యుడు షాన్ పొలాక్ వెల్లడించాడు. ప్రస్తుతం ఉన్న రూల్స్ వల్ల బౌలర్లకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వ్యాఖ్యానించాడు. వన్డేలు, టీ20ల్లో బౌలర్ల ఏకాగ్రతను దెబ్బకొట్టేలా బ్యాటర్లు క్రీజ్‌లో మూమెంట్స్ ఇస్తుంటారు. అలాంటప్పుడు బౌలర్ బంతిని స్టంప్స్‌కు కాస్త దూరంగా వేస్తాడు. ఇకనుంచి అలాంటి వాటిపైనా అంపైర్లు దృష్టి పెట్టనున్నట్లు పొలాక్ తెలిపాడు.

''ఐసీసీక్రికెట్ కమిటీ సభ్యుడిగా నేను ఇదే అంశంపై పని చేస్తున్నా. బ్యాటర్లతోపాటు బౌలర్లకూ ప్రయోజనం కలిగేలా మారుస్తాం. ఇప్పుడున్నవి చాలా కఠినంగా ఉన్నాయి. ఒకవేళ బ్యాటర్ చివరి నిమిషంలో క్రీజ్‌లో నుంచి బయటకు వెళ్తే బౌలర్ సరైన ప్రదేశంలో బంతిని విసరలేడు. బౌలింగ్ చేసేటప్పుడు రన్నప్ నుంచే అతడు ఎక్కడ బంతిని వేయాలని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవేళ బ్యాటర్ కదిలినప్పుడు.. బంతి దూరంగా వెళ్లిందనుకుందాం. అప్పుడు ఆ బ్యాటర్ ఎక్కడైతే ఉన్నాడో.. అక్కడి నుంచి బంతి దూరాన్ని పరిశీలనలోకి తీసుకోవాలి. అప్పుడే వైడ్‌పై ఓ నిర్ణయానికి రావాలి. నేను చూడాలనుకుంటున్న మార్పు ఇదే. ఇది ప్రస్తుతం చర్చల్లో ఉంది. బౌలర్లకు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని ఈమేరకు ఆలోచన చేశాం'' అని పొలాక్ వెల్లడించాడు.

**డబ్ల్యూటీసీ ఫైనల్ గురించి..**

తొలిసారి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు దక్షిణాఫ్రికా వెళ్లింది. జూన్‌లో లార్డ్స్ వేదికగా ఆస్ట్రేలియాతో తలపడనుంది. బలమైన ఆసీస్‌ను ఎదుర్కోవడం సఫారీ జట్టుకు కఠిన సవాలే. ఈక్రమంలో తమ జట్టు అవకాశాలపై పొలాక్ స్పందించాడు. ''దక్షిణాఫ్రికాను డబ్ల్యూటీసీ ఫైనల్ ఫేవరెట్‌గా భావించడం లేదు. మా జట్టుకు కఠిన సవాల్ తప్పదు. టెస్టుల్లో ఆసీస్ ఆటను చూసి ఈ మాట చెబుతున్నా. కానీ, క్రికెట్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు. ఆ మ్యాచ్‌లో టాస్ నెగ్గి తొలుత బౌలింగ్ చేస్తే కలిసొచ్చే అవకాశం ఉంది. ప్రత్యర్థిని ఒత్తిడికి గురి చేస్తే ఫలితం సానుకూలంగా రావొచ్చు'' అని వ్యాఖ్యానించాడు.




Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com